శుక్రవారం 8 సెప్టెంబర్ 2023

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

అరాచక పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకే పోరాటం చేద్దాం. నాబలం, నా సైన్యం ప్రజలే. పోరాటం నా కోసం కాదని, రాష్ట్రాన్ని కాపాడుకోవడం కోసమే.. చేయి చేయి కలుపుదాం... రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

**యువగళం పాదయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2836.9** కి.మీ.

7-9-2023 నడిచిన దూరం: **18.5** కి.మీ.

## సైకో జగన్‌కు ధన బలం ఉండొచ్చు

# అంతకు మిన్నగా ప్రజాబలం నా సొంతం

- రాష్ట్రాన్ని కాపాడుకునేందుకే నా పోరాటం
- యువగళం ప్రజా ఉద్యమంగా మారింది
- సంపద సృష్టించి పంచే బాధ్యత నాది
- నేను ఐటీ ఉద్యోగాలిస్తే.. ఈ సైకో ఇచ్చింది వాలంటీర్ ఉద్యోగాలు

4

- గుత్తిలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ సభలో చంద్రబాబు ఉద్ఘాటన

**కూతుళ్లను చూసేందుకు రూ. 40 కోట్ల ఖర్చుతో వెళ్లిన నిరుపేద ఈ సీఎం అని చురకలు**



# రిజర్వాయర్లు, చెరువులపై హక్కు మత్స్యకారులకే!

## అధికారంలోకి వచ్చాక 217 జీఓ రద్దుచేస్తాం

- మత్స్యకారులకు రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటుచేస్తాం
- రెండేళ్లలో నర్సాపురం సమీపాన ఫిషింగ్ హార్బర్ నిర్మాణం
- భీమవరంలో మాపై దాడులు చేసి మావాళ్లపైనే కేసులు
- అగ్నికుల క్షత్రియులతో ముఖాముఖిలో నారా లోకేష్

6





## జీ-20 సమ్మిట్‌కు ఢిల్లీ సిద్ధం

15



## ఈ శతాబ్దం.. ఆసియా శకం: మోదీ

11

**లోపలి పేజీల్లో..**

రైతు బతకాలంటే జగన్ పోవాలి: చంద్రబాబు 2

లోకేష్‌కు బ్రహ్మరథం 5

వైసీపీ అరాచకాలపై టీడీపీ పోరాటం ఆగదు: పంచుమర్తి 11

ఓట్ల నమోదు, తొలగింపులపై సరైన వివరాలు లేకుండా దరఖాస్తులు 11

దేశంలోనే పొడవైన గాజు వంతెన 16

# రైతు బతకాలంటే జగన్ పోవాలి

- జగన్‌రెడ్డి సాగుని చంపేసి రైతుని ముంచేశాడు
- రైతులు సంతోషంగా ఉంటేనే సమాజం బాగుపడుతుంది
- పొలాల ముఖం చూడని ముఖ్యమంత్రికి రైతుల కష్టాలు ఎలా తెలుస్తాయి?
- పోలవరాన్ని గోదాట్లో ముంచేసి రాష్ట్రానికి తీరని ద్రోహం
- వ్యవసాయ సంక్షోభంపై ప్రజావేదిక కార్యక్రమంలో చంద్రబాబు విమర్శలు
- సీమని హార్టికల్చర్ హబ్‌గా మారుస్తానని హామీ



అనంతపురం: రాష్ట్రంలో జగన్‌రెడ్డి మూర్ఖపునిర్ణయాలతో సాగునీటి రంగాన్ని,వ్యవసాయాన్ని సర్వనాశనం చేశాడని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు విమర్శించారు. ఈ విధ్వంసపాలనలో రాష్ట్రంలో ఏప్రాంతంలోనూ, ఏ ఒక్కరైతు ఆనందంగా లేడన్నారు. రైతు బతకాలంటే జగన్ పోవాలన్నారు. జగన్‌రెడ్డి సాగుని చంపేసి రైతుని ముంచేశాడు.. రైతులు సంతోషంగా ఉంటే సమాజం బాగుపడుతుందన్నారు. అనంతపురం జిల్లా అనంతపురం జిల్లా కల్యాణ దుర్గంలో గురువారం నిర్వహించిన 'వ్యవసాయ సంక్షోభంపై ప్రజావేదిక'కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. రైతులు, వ్యవసాయరంగ నిపుణులతో జరిపిన ముఖాముఖి సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ... రాష్ట్రంలో అన్నింటి కంటే ప్రధాన సమస్య వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లేనన్నారు.మనదేశం వ్యవసాయాధారిత దేశం. దేశానికి అన్నం పెట్టే రైతు సంక్షోభంలో ఉంటే ఏం జరుగుతుందో అందరికీ తెలుసు. కరువు కాటకాలతో, విపత్తులతో ఇబ్బందులు ఎదుర్కొన్న జిల్లా అనంతపురం జిల్లా. తెలుగుదేశానికి, అనంతపురానికి అవినాభావ సంబంధం ఉంది. ఎన్టీఆర్ హంద్రీనీవా ప్రాజెక్టుతో ఈ జిల్లాను రక్షించారు. 2014-19లో టీడీపీ ప్రభుత్వం మొత్తం రాయలసీమలో సాగునీటి రంగానికి రూ.12వేల కోట్లు ఖర్చుపెడితే, అనంతపురం జిల్లాకు రూ.4,200కోట్లు ఖర్చుపెట్టింది. రాష్ట్రంలో ఎక్కడాలేని మం చి భూములు ఇక్కడున్నాయి. వేరుశనగ పంట ఈ సంవత్సరం దెబ్బతిన్నది. టీడీపీ ప్రభుత్వంలో వేరు శనగ పైరు రక్షణ కోసం డ్రిప్ ఇరిగేషన్ విధానం తీసుకొచ్చాం. పంటలు దెబ్బతింటే ఇన్‌పుట్ సబ్సిడీ, పంటలబీమాతో రైతుల్ని ఆదుకున్నాం. 90శాతం సబ్సిడీతో మైక్రో ఇరిగేషన్ పరికరాలు అందించాం. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా చూడాలన్న ఉద్దేశం తో టీడీపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేసింది. వ్యవసాయాన్ని మరింత బలోపేతంచేసి రైతుని రాజుగా చూడాలన్న సదుద్దేశంతో ఈకార్యక్రమం ఏర్పాటుచేశామని చంద్రబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయరంగ నిపుణులు పలు అంశాలపై వారి అభిప్రాయాలు వెల్ల డించారు. వారు లేవనెత్తిన పలు ప్రశ్నలకు చంద్రబాబు బదులిచ్చారు.

## రాష్ట్రంలో ఏ ఒక్కరైతు ఆనందంగా లేడు

జగన్‌రెడ్డి సాగును పూర్తిగా చంపేసి, రైతుని ముంచేశాడని చంద్రబాబు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఏ ఒక్క రైతు ఆనందంగా లేడు.అనంతపురంలో వేరుశనగ రైతు, కర్నూల్లో పత్తిరైతు, పల్నాడులో మిర్చిరైతు, గోదావరి జిల్లాల్లో ధాన్యం రైతు, ఉత్తరాంధ్రలో జీడి రైతులు ఎవరూ సంతోషంగా లేరు. ఆక్వాకల్చర్,హార్టికల్చర్ అన్నీ దెబ్బతిన్నాయి. అసమర్థ ప్రభుత్వ నిర్ణయాలతో దేశంలో రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం మూడో స్థానంలో ఉంది. కౌలురైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉంది. దేశంలో రైతులపై ఉన్న తలసరి అప్పు రూ.75వేలు అయితే, రాష్ట్రంలో ఒక్కో రైతుపై ఉన్న తలసరి అప్పు రూ.2,43,000లు. ఆదాయం లేనప్పుడు అప్పులు పెరుగుతాయి. గిట్టుబాటు ధర లేనప్పుడు, నష్ట పోయిన పంటలకు పరిహారం అందనప్పుడు రైతులు తీవ్రఇబ్బందులు పడతారని చంద్రబాబు అన్నారు.

## జగన్ మూర్ఖత్వంతో రైతాంగం మునిగిపోతున్నారు

ఉమ్మడి అనంతపురం జిల్లాలో 5.77లక్షల ఎకరా ల్లో సాగు జరగాల్సి ఉంటే, 3 లక్షల ఎకరాల్లో కూడా పంటలు వేయలేదు. వేసిన పంటకూడా ఎండి పోయింది. సకాలంలో వర్షం పడితే 60రోజుల్లో వేరుశనగ పైరుకి పూతవస్తుంది. ఈసంవత్సరం ఆ పరిస్థితి లేదు. ఉమ్మడి జిల్లాలోని రైతుల సమస్యలపై ముఖ్యమంత్రి ఏనాడు సమీక్ష చేయలేదు. చేసినా అతనికి అవగాహన ఉండదు. తెలియకపోతే తెలుసుకునే ప్రయత్నం చేయ డు. అతని మూర్ఖత్వంతో రాష్ట్ర రైతాంగం మునిగి పోయే పరిస్థితి వచ్చిందని చంద్రబాబు అన్నారు.

## రైతు దగా కేంద్రాలుగా రైతుభరోసా కేంద్రాలు

టీడీపీ ప్రభుత్వంలో వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ పెట్టాం. ఐదేళ్లలో రూ.41,194 కోట్లు వ్యవసాయానికి కేటాయించాం. మొత్తం బడ్జెట్లో 5.81 శాతం నిధులు వ్యవసాయానికే కేటాయించి, ఐదేళ్లలో 11 శాతం వృద్ధి రేటు సాధించాం. ఈ ప్రభుత్వం వచ్చాక వ్యవసాయాని కి నిధులు బాగా తగ్గించింది. ముఖ్యమంత్రి పొలాల్లోకి వెళ్లి, రైతులతో మాట్లాడితేవారి సమస్యలు తెలుస్తాయి. రైతు భరోసా కేంద్రాలు రైతు దగా కేంద్రాలుగా మారాయి. వ్యవస్థల పేర్లుమారిస్తే సరిపోదు..వాటితో సక్రమంగా పని చేయించాలని చంద్రబాబు విమర్శించారు.

## కొండ నాలుకకు మందేస్తే...

మనిషికి ఆరోగ్యపరీక్షలు ఎంత ముఖ్యమో, భూమికి భూసార పరీక్షలు అలా. అందుకోసం ఉచితంగా భూసార పరీక్షలు నిర్వహించి, నేలను బట్టి రైతులకు జిప్సం, బోరాన్, జింక్ వంటివి అందించాం. యాంత్రీ కరణ పథకం కింద రూ.4వేలకోట్లు ఖర్చుపెట్టాం. మైక్రో ఇరిగేషన్ కింద రూ.1250కోట్లు ఖర్చుపెట్టాం. ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూ.3,759కోట్లు రైతులకు అందించాం. ధరల స్థిరీకరణ నిధికి రూ.3,556కోట్లు వెచ్చించాం. రైతు రుణమాఫీతో రైతులను అప్పుల నుం చి విముక్తుల్ని చేశాం. లక్షా 50వేల రుణమాఫీ ప్రక టించి, ఒకేసారి రూ.50వేలు మాఫీ చేసి అందు కోసం రూ.15,300 కోట్లు ఖర్చు పెట్టాం. కౌలు రైతులకు కూడా రూ.4,300 కోట్ల రుణాలు అందించాం. రాష్ట్రంలో 7లక్షల మంది కౌలురైతుల్ని గుర్తించి, చనిపోయిన కౌలురైతుల కుటుంబాలకు చంద్రన్న బీమా ద్వారా ఆర్థిక సాయం అందించాం. లక్ష రుణానికి సక్రమంగా వడ్డీ లేకుండా చేశాం. ఇతను రైతుభరోసా అన్నాడు. ఏటా ప్రతిరైతుకి రూ.12,500లు ఇస్తానన్నాడు.. ఇస్తు న్నది మాత్రం రూ.7,500 లే. పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, గిట్టుబాటుధర లేకుండా చేశాడు. రైతులు తీసు కునే రుణాలపై 7శాతం వడ్డీ వేస్తున్నారు. కొండ నాలు కకు మందు వేస్తే ఉన్న నాలుక పోయినట్టుగా చేశాడని చంద్రబాబు దుయ్యబట్టారు.

## రైతులు, మహిళలు సంతోషంగా ఉంటే సమాజం బాగుపడుతుంది

రైతు సంక్షేమానికి, వ్యవసాయరంగ పటిష్టతకు అనేక కార్యక్రమాలు చేపట్టాను. ఏ రైతు ఇబ్బంది పడ కూడదన్న లక్ష్యంతో పనిచేశాను. నాణ్యమైన విద్యుత్ తక్కువధరకే రైతులకు అందించాం. సాగునీటి ప్రాజెక్టు లపై దృష్టి పెట్టాం. రాయలసీమలో బిందు, తుంపర సేద్యానికి ప్రాధాన్యత ఇచ్చాం. ప్రకృతి వ్యవసాయంపై దృష్టిపెట్టి, ప్రపంచంలో ఎక్కడాచేయని ప్రయోగాలు రాష్ట్రంలో చేశాం. సమాజం దశాబ్దాల నుంచి ఎదు ర్కొంటున్న అనేక సమస్యల్ని పరిష్కరించాను. డ్వాక్రా సంఘాలతో ఆడ బిడ్డల్ని ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ప్రోత్స హించాను. వారికోసమే ఇప్పుడు మహాశక్తి కార్యక్రమం తీసుకొచ్చాను. రైతులు, మహిళలు సంతోషంగా ఉంటే సమాజం ఎంతో బాగుపడు తుందని చంద్రబాబు పేర్కొన్నారు.

## నీళ్లందిస్తే ఇక్కడి రైతులు అద్భుతాలు సాధిస్తారు

జగన్ ప్రభుత్వం ఇరిగేషన్, వ్యవసాయ రంగాల్లో పూర్తిగా విఫలమైంది. రాష్ట్రంలో అనేక నదులున్నా గోదావరిలో పుష్కలంగా నీళ్లుంటాయి. ఆ నీటిని సద్వినియోగం చేసుకోవడం కోసమే నదుల అనుసంధా నానికి శ్రీకారం చుట్టాం. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం టీడీపీ హయాంలో రూ.69 వేల కోట్లు ఖర్చు పెడితే, వైసీపీ ప్రభుత్వం వచ్చాక కేవలం రూ.12 వేల కోట్లు మాత్రమే పెట్టింది. ఎంత వ్యత్యాసం ఉందో మీరు గమనించాలి. సాగునీరు అందుబాటులో ఉంటే ఈ ప్రాంతం ఎంత సస్యశ్యామలం అవుతుందో చెప్పా ల్సిన పనిలేదు. దానికి ఉదాహరణ హంద్రీనీవానే. టీడీపీ హయాంలో జీడిపల్లి, చెర్లోపల్లి, మారాల, గొల్ల పల్లి రిజర్వాయర్లు పూర్తిచేశాం. కియా పరిశ్రమ తీసు కొచ్చాం. హంద్రీనీవా నుంచి భైరవాని తిప్ప ప్రాజెక్ట్ ద్వారా నీళ్లు తరలించాలని, కల్యాణదుర్గం నియోజక వర్గానికి నీళ్లు అందించాలని ఆలోచన చేశాం. అందు కోసం ప్రణాళికలు వేసి, డబ్బులు కూడా మంజూరు చేసి 26శాతం పనులు టీడీపీ ప్రభుత్వం పూర్తిచేసింది. ఈ ప్రభుత్వం ఆ పనులన్నీ ఆపేసింది. దాంతో రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. ఉమ్మడి అనంత పురం జిల్లాలో టీడీపీ హయాంలో ఎన్టీఆర్ జలసిరి కింద 6 లక్షల పంటకుంటలు తవ్వించాం. వర్షపు నీరు కుంటల్లోకి వెళ్తే, భూగర్భ జలాలు పెరుగుతాయని భావించాం. 23వేల ట్రాక్టర్లు రైతురథం కింద అందించాం. టీడీపీ ప్రభుత్వం రాగానే గతంలో జిల్లాలో ప్రారంభించిన అన్ని ప్రాజెక్టులు పూర్తిచేసి సాగు, తాగు నీరు అందిస్తాం. ఈ జిల్లాకు నీళ్లు అందిస్తే ఇక్కడి రైతులు అద్భుతాలు సాధిస్తారనడంలో ఎలాంటి సందే హం లేదని చంద్రబాబు అన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తానని హామీ ఇచ్చారు.

## టీడీపీ ప్రణాళికలను ఈ ముఖ్యమంత్రి ధ్వంసం చేశాడు

పట్టిసీమ ఎత్తిపోతల పథకం ఒక సంవత్సరంలో పూర్తి చేసి గోదావరి నీటిని కృష్ణాడెల్టాకు అందించి, కృష్ణాడెల్టాకు వినియోగించే నీటిని శ్రీశైలంలో నిల్వచేసి, ఆ నీటిని హంద్రీనీవా, గాలేరు-నగరి ద్వారా రాయల సీమకు అందించింది టీడీపీ ప్రభుత్వమే. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చి ఉంటే, గోదావరి నీటిని అమరావతి సమీపంలోని వైకుంఠపురంలో రిజర్వాయర్లో నిల్వచేసి, అక్కడి నుంచి ఆ నీటిని నాగార్జున సాగర్ కుడికాలువకు తరలించి,సాగర్‌లోని నీటిని శ్రీశైలంలో పొదుపుచేసి, రాయల సీమలోని ఒక్కో జిల్లాకు 60, 70టీఎంసీల నీరు ఇచ్చేవాళ్లం. దాంతో ఇక్కడ నీటి సమస్యే ఉండేది కాదు. ఏటా 2వేల టీఎంసీల గోదావరి నీళ్లు సముద్రంలోకి పోతున్నాయి. ఆ నీటిలో 500 టీఎంసీ లు రాయలసీమకు తరలించవచ్చు. గోదావరి నీటిని నాగార్జున సాగర్ కింద నిల్వచేసి, నల్లమల అటవీ ప్రాంతంలో ఒక సొరంగం తవ్వి, ఆ మార్గంలో నేరుగా బనకచర్లకు నీళ్లు తీసుకొస్తే, అక్కడి నుంచి సీమలోని అన్ని ప్రాజెక్టులకు గోదావరి నీళ్లు అందించవచ్చు. ఇలాంటి ఆలోచనలతో టీడీపీ ప్రభుత్వం తయారు చేసిన ప్రణాళికలను ఈ ముఖ్యమంత్రి విధ్వంసం చేశాడు. ఈ జిల్లాతో పాటు సీమకు నీళ్లిచ్చే బాధ్యత నాది. నేను అనుకున్నది జరగాలంటే రైతులు కూడా చైతన్య వంతులై దుర్మార్గులపై పోరాడాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

## ఈ దుర్మార్గ ప్రభుత్వంపై పోరాడండి

5 కోట్ల ప్రజలు ఒకపక్క... సైకో జగన్ ఒకపక్క నాలుగునెలలు ఈ దుర్మార్గ ప్రభుత్వంపై పోరాడండి. జమిలి ఎన్నికలు వస్తే నాలుగునెలలు.. లేకపోతే ఆరు నెలలు. టీడీపీ ప్రభుత్వం రాగానే వీళ్లు చేసిన వాటికి లెక్క కట్టి మరీ సమాధానం చెబుతాం. గతంలో తుంగ భద్ర డ్యామ్‌కు నీళ్లొచ్చినా, కేంద్రం వేసిన ఇరురాష్ట్రాల కామన్ బోర్డు చెప్పినా హెచ్.ఎల్.సీ ద్వారా అనంత పురానికి నీళు వచ్చేవి కావు. అప్పుడు కర్ణాటక సీఎంగా ఉన్న సిద్ధరామయ్యతో మాట్లాడి కర్ణాటక సరిహద్దుల్లోని హెచ్.ఎల్.సీ నుంచి అనంతపురానికి నీళ్లు రావడంలేదని, దాని బాగుకోసం అవసరమైన డబ్బులు మేమే ఇస్తామని, మీరు నీళ్లివ్వండి అని చెబితే ఆయన ఒప్పు కున్నారు. కాలువల ఆధునికీరణ పనులు కొంతవరకు పూర్తిచేశాం. ఈ ప్రభుత్వం రాగానే ఆ పనులన్నీ ఆగి పోయాయి. పై రాష్ట్రాల నుంచి మనకు రావాల్సిన నీటికోసం న్యాయంగా పోరాడతాం. అదంతా ఒకెత్తు అయితే, గోదావరి నీళ్లను రాష్ట్రమంతా తీసుకెళ్లడమనేది ఇంకా ముఖ్యం.దానికోసం పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని 72 శాతం పూర్తిచేయించాం. ఎప్పటికప్పుడు అధికారులు, కేంద్రప్రభుత్వంతో మాట్లాడుతూ, కాంట్రాక్టర్లకు చెప్పి వేగంగా పనులు జరిగేలా చేశాను. తెలుగుదేశంపార్టీ గెలిచి ఉంటే 2020జూన్ కే పోలవరం పూర్తై, రాష్ట్ర మంతా నీళ్లు వచ్చేవి. ఇతను వచ్చి రివర్స్ టెండర్లు అని మొత్తం ప్రాజెక్టునే గోదాట్లో ముంచేశాడని చంద్రబాబు మండిపడ్డారు.

## నీళ్లుంటేనే అభివృద్ధి

ఇతను పోలవరం ముంచేసి రాష్ట్రానికి చాలాపెద్ద ద్రోహం చేశాడు. పోలవరంతో మాకేంపని అనిఇక్కడి రైతులు అనుకోవచ్చు..అది తప్పు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంతో నదుల అనుసంధానంచేసి అటు ఉత్తరాంధ్రకు, ఇటు సీమకు నీళ్లు అందించవచ్చు. కచ్చితంగా అది చేసితీరతాం. ఏప్రభుత్వం ఉన్నా సంపదసృష్టి గురించి ఆలోచించాలి. రైతుకు ఆదాయం పెరిగితే ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుంది. అలానే పరిశ్రమలువస్తే ప్రభుత్వానికి ఆదాయం వచ్చి నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుంది. వ్యవసాయం, పారిశ్రామికరంగం అభివృద్ధి చెందితే సేవారంగం వృద్ధి చెందుతుంది. ఇవన్నీ జరగాలంటే నీళ్లు ఉండాలి. కియామోటార్స్ రావడానికి కారణం సకాలంలో నీళ్లు అందించడమే. ఆపరిశ్రమ కోసం కర్ణాటక,తమిళనాడు సహా, అనేకరాష్ట్రాలు పోటీపడ్డాయి. భవిష్యత్‌లో ఇంకామెరుగ్గా చేయాలనుకుంటున్నామని చంద్రబాబు చెప్పారు.

## దూరదృష్టితో సమస్యలు పరిష్కరించుకోవాలి

రాయలసీమకంటే దారుణమైనకరువు పరిస్థితి ఉన్న రాష్ట్రాలు దేశంలో ఉన్నాయి. పశ్చిమబెంగాల్ కరువుతో దారుణమైన పరిస్థితులు ఎదుర్కొంది. కరువు నివారణకు నీటివనరుల సద్వినియోగమే పరిష్కారం. ధవళేశ్వరం బ్యారేజ్ కట్టకముందు గోదావరి జిల్లాలు కూడా కరువును ఎదుర్కొన్నాయి.అది పూర్తయ్యాక ఆజిల్లాలు నాగరికతలో ముందు నిలిచాయి. ఉమ్మడి రాష్ట్రంలో మహబూబ్‌నగర్, అనంతపురం జిల్లాలు తీవ్రదుర్భిక్ష పరిస్థితుల్ని అనుభవించాయి. అనంతపురంలో ఒక దశలో పశువులకు మేతలేని దుస్థితి వచ్చింది. అప్పుడు పశువుల రక్షణకోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి,గ్రాసం..దాణా అందించాం. అనంతపురం కరువు పోవాలంటే నీరు అందించడం ఒక్కటే పరిష్కారమని ఆలోచించాను. మహబూబ్ నగర్ జిల్లాకు కూడా అప్పట్లోనే కల్వకుర్తి-నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టులు అందించాం. నాజీవితంలో చాలా కరువులు చూశాను. సాంకేతిక పరిజ్ఞానం, దూరదృష్టితో సమస్యలు పరిష్కరించుకోవాలి. గంగా-కావేరి అను సంధానం జరిగితే దేశంలో కరువు అనేదే ఉండదు. నదుల అనుసంధానం పెద్ద కష్టమేమీ కాదు. నీరు రైతులతోపాటు, అందరికీ అవ సరమే. నీటితోనే గ్రీన్ హైడ్రోజన్ తయారీతో విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చు. దానితోపాటు సోలార్, పవన విద్యుదుత్పత్తి చేయగలిగితే, 80శాతం విద్యుత్ తయారు చేసుకోవచ్చు. దాంతోనే రైతులు వారి వ్యవసాయ, గృహ వసరాలు తీర్చుకోవచ్చు. ఇది జరిగితే విద్యుత్‌ఛార్జీల భారంతో పాటు ఇంధనధరలు కూడా తగ్గుతాయి. విద్యాభ్యాసానికి సంబంధించి ఇక్కడ తలెత్తుతున్న లోకల్- నాన్ లోకల్ సమస్యను టీడీపీ ప్రభుత్వం రాగానే పరిష్కరిస్తాం. విద్యాభ్యాసం విషయంలో వ్యత్యాసాలు మంచిదికాదు. ఈ ప్రభుత్వం చెప్పేది ఒకటి... చేసేదొకటి. ప్రభుత్వం శాశ్వతం కాదు.. సమాజం శాశ్వతం. సమాజ హితం కోసం పనిచేసేవారు తప్పుడు పనులుచేయరు.టీడీపీ ప్రభుత్వంలో ఇచ్చిన స్థలాలు వెనక్కుతీసుకొని వేరేవాళ్లకు ఇవ్వడంఏమిటి? పేదలంటే ఎవరైనా పేదలే.వారిలో పార్టీలు..కులమతాలు చూడటం సరైనవిధానం కాదని చంద్రబాబు హితవు పలికారు.

## దుర్మార్గపు, అహంకార ప్రభుత్వంతో ఏ వర్గానికీ న్యాయం జరగదు

తప్పుడు ఆలోచనలు.. మూర్ఖపు నిర్ణయాలతో రైతుల్ని జగన్ దగాచేశాడు. రైతుల మెడలకు ఉరితాళ్లుబిగించేలా వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టిస్తున్నాడు. తెలంగాణ ప్రభుత్వం మీటర్లు పెట్టబోమంటే, ఇతను పెడతాను అన్నాడు. రైతులన్నా... వ్యవసాయమన్నా ఈ ముఖ్యమంత్రికి చులకన. రైతుల కష్టాలు, బాధలు గమనించే అన్నదాత పథకం తీసుకొచ్చాను. అధికారంలోకి రాగానే ప్రతిరైతుకి ఏటా రూ.20వేల ఆర్థికసాయం అందిస్తాను. దేవుడిదయతో రాష్ట్రానికి ఆదాయం పెరిగితే, రైతులకు ఇంకా మంచి సాయం చేస్తాం. ప్రతిఎకరాకు నీళ్ల ఇచ్చేలా చేస్తాను. సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవ సాయానికి జోడిస్తే మంచి ఫలితాలు వస్తాయి. ఇవన్నీ జరగాలంటే ఒక్కటే జరగాలి. 'రైతు బతకాలంటే జగన్ పోవాలి' ఈ వాస్తవాన్ని ప్రతి ఒక్క రైతు గుర్తుంచుకోవాలి. అవగాహనలేని దుర్మార్గపు, అహంకార ప్రభుత్వంతో ఏవర్గానికి న్యాయం జరగదు. భవిష్యత్‌లో తెలుగుదేశంపార్టీ రూపొందించే మేనిఫెస్టో లో మీరు ఇచ్చిన సూచనలు, సలహాలతో కొత్త అంశాలు పొందుపరుస్తామని చంద్రబాబు చెప్పారు.

## సైకో జగన్‌కు ధన బలం ఉండొచ్చు

# అంతకు మిన్నగా ప్రజాబలం నా సొంతం

గుత్తి: సైకో జగన్‌కు పోలీసులు, ధన బలం ఉండొచ్చు... ఆ బలం కంటే మిన్నగా ప్రజాబలం తన సొంతమని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమంలో భాగంగా అనంతపురం జిల్లా గుత్తిలో గురువారం రాత్రి ఏర్పాటు చేసిన బహిరంగ సభకు టీడీపీ శ్రేణులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... అరాచక పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడేందు కే తన పోరాటం అన్నారు. నాబలం, నా సైన్యం ప్రజలే. పోరాటం తన కోసం కాదని, రాష్ట్రాన్ని కాపాడుకోవడం కోసమేనన్నారు. చేయి చేయి కలు పుదాం... రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఒక్క ఛాన్స్ అని మోసపోయాం.. అరాచక పాలన పోవాలి. ఇచ్చేది పది రూపాయలు... దోచేది వందరూపాయలు. ఇసుక ధరలపై ప్రశ్నిస్తే అరెస్టు చేసి జైలులో పెడుతున్నారు. ప్రజలు మాట్లాడే స్వేచ్ఛను కూడా హరించారు. యువగళం ప్రజాగళం... ప్రజా ఉద్యమంగా మారింది. యువగళం వాలంటీర్లపై పోలీసులు తప్పుడు కేసులు పెడుతున్నారు. అయినా, వెనక్కి తగ్గేది లేదు... పోరాటం కొనసాగిస్తాం. వ్యాపార కేంద్రమైన గుంతకల్లు పూర్వవైభవం కోల్పోయింది. గుత్తి చెరువుకు నీళ్లుకూడా ఇవ్వలేక పోయా రు. టీడీపీ హయాంలో హంద్రీనీవా జలాలు తీసుకువచ్చాం. గొల్లపల్లి రిజ ర్వాయర్ నిర్మించి కియా పరిశ్రమ తెచ్చాం. పరిశ్రమ ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు వచ్చాయి. సంపద సృష్టించే బాధ్యత... పంచే బాధ్యత నాది. టెక్నాలజీ ద్వారా మీ జీవితాల్లో వెలుగు తీసుకొస్తా. ఇదే 'బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ అని చంద్రబాబు వివరించారు.

### అన్నింటిలో బాదుడే బాదుడు

జగన్ పాలనలో అన్ని బాదుడే బాదుడు, పెట్రోల్, డీజిల్, నిత్యవసర ధరలు మిగతా రాష్ట్రాల్లో కంటే మన రాష్ట్రంలోనే ఎక్కువ. ఆర్టీసీ చార్జీలు పెరిగాయి,కరెంట్‌చార్జీలు 8సార్లు పెంచారు. మద్యం రేట్లు పెంచడమే కాక నాసిరకం మద్యం అమ్మి ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. జగన్ ఒక్క ఛాన్స్ అన్నాడని నమ్మి ప్రజలంతా మోసపోయారు, మీ ఊరులో మీకు ఇసుక దొరుకుతుందా? ఇసుక అక్రమ రవాణాని ప్రశ్నిస్తే ఎమ్మెల్యే మీపై కేసులు పెడుతున్నారు. యువగళం ప్రజాగళమై ప్రభంజనంలా సాగుతోంది, అందు కే యువగళం వాలంటీర్లపై దాడులు చేసి అరెస్టుచేశారు. ఎంతమందిని ఇబ్బంది పెట్టినా పట్టు వదలం, సైకో పాలనపై పోరాటం సాగిస్తాం. సైకో ముఖ్యమంత్రి ఈ గుత్తికి వచ్చి తన పాలనలో ఏంచేశారో ప్రజలకు చెప్పగ లరా? బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం కింద అగ్రిమెంట్ ఇస్తున్నా. 40ఏళ్లుగా నన్ను ఆశీర్వందించారు. మీనమ్మకాన్ని నిలబెట్టుకున్నా.

### టెక్నాలజీ ద్వారా ప్రజల జీవితాల్లో వెలుగులు సృష్టిస్తా

సార్... ఈ సైకో... పరిశ్రమలు తరిమేశాడు, అప్పు లు చేశాడు, మీరు అధికారంలోకి వస్తే ఎలా ఎలా చేస్తారని కొంతమంది నన్ను అడుగుతు న్నారు. అదే నా ప్రత్యేకత, అదే నాకు మీ ఆశీస్సులు నేను 1995లో ముఖ్య మంత్రి అయ్యే నాటికి జీతాలిచ్చే పరిస్థితి లేదు. కానీ 2020 విజన్‌తో ముందుకెళ్లి నాలెడ్జ్ ఎకానమీకి నాంది పలికాం. నేడు హైదరాబాద్ మహా నగరం అయిదంటే అది టీడీపీ ఘనతే. 25ఏళ్ల క్రితమే ఐటీ గురించి ఊహించి ఐటీ అభివృద్ధికి కృషి చేశా. రేపు ఈ టెక్నాలజీ ద్వారా మీ జీవితాల్లో వెలుగులు సృష్టిస్తా.. సంపద సృష్టించి ఆ సంపద ప్రజలకు పంచే బాధ్యత నాది.అదే బాబు గ్యారెంటీ, భవిష్యత్తుకు ష్యూరిటీ అని చంద్రబాబు అన్నారు.

ఈ గుంతకల్లు రైల్వే జోన్ నుంచే గతంలో అన్ని వ్యాపారాలు జరిగేవి. సినిమాలు డిస్ట్రిబ్యూషన్ చేయాలన్నా చైన్నై నుంచి ఇక్కడ తెచ్చి ఇక్కడ నుంచి డిస్ట్రిబ్యూషన్ చేసేవారు. నేడు ఆ వైభవం అంతా ఏమైంది? గుత్తి కోట ఒక చరిత్ర...కృష్ణ దేవరాయులు గుత్తి చెరువును తవ్వించారు. ఆ చెరువుకు కనీసం నీళ్లివ్వలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది. హంద్రీ నీవా ద్వారా జిల్లాకు నీళ్లు తెచ్చాం, గొల్లపల్లి ప్రాజెక్టును సవాల్ గా తీసుకున్నా...కియా మోటార్స్ తీసుకువచ్చాను. టీడీపీ హయాంలో ఒక్క సాగునీటి రంగానికే రూ. 64 వేల కోట్లు కోసమే ఖర్చు చేశాం. అనంతపురం జిల్లాలో



ప్రతి చెరువుకు నీళ్లిస్తే బంగారం పండిస్తారు. నాడు 90 శాతం సబ్సిడికి మైక్రో ఇరిగేషన్ ఇచ్చాం, దీని వల్ల పండ్ల తోటలు పండించి లక్షలు సంపాదించారు, అది సంపద సృష్టించటం అంటే. పోలవరం పూర్తి చేసి రాయలసీమకు నీళ్లివ్వాలనుకున్నా...పట్టి సీమ ద్వారా గోదావరి జలాలు కృష్ణా డెల్టాకు తీసుకొచ్చి అక్కడ నుంచి గుత్తికి తీసుకొచ్చేలా శ్రీకారం చుట్టిన పార్టీ టీడీపీ. గుత్తి పట్టణంలో రూ. 173 కోట్లు త్రాగునీటి కోసం కేటాయించాం, దాన్ని పూర్తి చేయలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది, 40 రోజులకు ఒక సారి కూడా నీళ్లివ్వటం లేదు. ఇసుకపై వీళ్ల బోడి పెత్తనం ఏంటి? సైకో ముఖ్యమంత్రి సైకో ఎమ్మెల్యేల ద్వారా అక్రమంగా ఇసుక అమ్ముకుంటున్నారు. నా విధానం అభివృద్ధి జగన్ విధానం విధ్వంసం. మద్యపాన నిషేధం చేస్తానన్నాడు చేశాడా? మళ్లీ వచ్చి మీ చెవుల్లో పువ్వులు పెట్టాలనుకుంటున్నాడు, మీరంతా కలిసి జగన్ చెవిలో పూలు పెట్టాలి. విద్యుత్ రంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చా..1995 నుంచి 2004 వరకు మిగులు విద్యుత్ సాధించాం. తర్వాత మళ్లీ నేను అధికారంలోకి వచ్చే 2014 నాటికి 22 మిలియన్ యూనిట్ల కరెంట్ కొరత ఉంది నేను వచ్చిన 100 రోజుల్లో మిగులు విద్యుత్ సాధించాం. ఏనాడైనా కరెంట్ చార్జీలు పెంచామా? కరెంట్ కోతలు విధించామా? సోలార్ విద్యుత్ ను రూ. 10 నుంచి రూ. 2 కి తగ్గించాం. నేడు జగన్ అసమర్థ, అవినీతి పాలన వల్ల కరెంట్ చార్జీలు 8 సార్లు పెంచి పేదలను దోపిడి చేస్తున్నారు. గతంలో రూ. 200 బిల్లు కట్టేవారు, నేడు రూ. 800 నుంచి 1000 కడుతున్నారు. మీ గ్రామంలోనే సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉంటుంది. ఉరవ కొండలో విండ్ మిల్లులు పెట్టి సాయంత్రం పూట గాలి ద్వారా కరెంట్ వచ్చేలా చేశాం. నేడు పంప్డ్ ఎనర్జీ ద్వారా హైడల్ విద్యుత్ ఉత్పత్తి చేయొచ్చు, ఇలా చేస్తే విద్యుత్ చార్జీలు పెంచాల్సిన అవసరం లేదు. అనంతపురంలో ఎక్కువ భూమి, ఎండ దేవుడిచ్చాడు, దీన్ని ఉపయోగించుకుంటే సంపదే సంపద. పైన గ్రీన్ ప్యానల్ ఏర్పాటు చేసి దాని కింద కూరగాయలు పంటలు వేయొచ్చు, పైన కరెంట్ కింద కూరగాయలు పండించొచ్చు. ఇది సంపద సృష్టించే విధానం, ఇదే బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అని చంద్రబాబు చెప్పారు.

మనం వచ్చిన తరువాత ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం కింద ఏడాదికి రూ.15000 ఇస్తాను. ఆడబిడ్డనిధి కింద నెలకు రూ.1500 ఇస్తా. ఏడాదికి రూ. 18 వేలు మీ అకౌంట్ లో వేస్తా. 18 వేలను రూ. లక్షా 80 వేలు చేసి దాన్ని రూ. 18 లక్షలకు పెంచే మార్గం చూపిస్తా. 2047 నాటికి రాష్ట్రంలో పేదవాడు లేకుండా ఉండేలా చేసే శక్తి మనకు ఉంది. పీ 4 విధానంతో పేదల్ని ధనికుల్ని చేస్తా. దీపం పథకం కింద మూడు ఉచిత సిలిండర్లు ఇస్తాం. అవసరం అయితే అదనంగా మరో సిలిండర్ ఉచితంగా ఇస్తా. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. యువతకు యువగళం నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3వేలు ఇస్తా. 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తా. ప్రపంచాన్ని మీ దగ్గర తెచ్చి మిమ్మల్ని శక్తివంతంగా తయారు చేస్తా. టీడీపీ 5 ఏళ్ల రూ16 లక్షల కోట్ల పెట్టుబడులతో 5.30 లక్షల ఉద్యోగాలు కల్పించాం. నేను ఐటీ ఉద్యోగం ఇస్తే.. ఈ సైకో ఇచ్చింది వాలంటీర్ ఉద్యోగాలు. ఐటీ ఆయుధం మీకిస్తా...ప్రపంచంలో ఉండే ఐటీ కంపెనీలు మీ దగ్గర తెస్తా..వర్క్ ఫ్రం హోం ద్వారా ఇంటి దగ్గరే ఉద్యోగాలు చేసుకునే అవకాశం కల్పిస్తా. మీ గ్రామాల్లోనే వర్క్ సెంటర్లు ఏర్పాటు చేస్తా...లేదంటే ఇతర నగరాలు, దేశాలకు వెళ్లే అవకాశం కల్పిస్తా. ఇదే మీ భవిష్యత్తుకు గ్యారెంటీ నా ష్యూరిటీ అని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

### బీసీలకు రక్షణ చట్టం తెస్తాం

ఇంటింటికి తిరిగి యువత అంతా ఈ విషయాలు ప్రజలకు చెప్పండి. సైకిల్ ఎక్కి టీడీపీ జెండా పట్టుకోండి అదే మీ భవిష్యత్తుకు గ్యారెంటీ. అనంతపురంను హార్టికల్చర్ హబ్ గా మారుస్తా.. రైతులకు ఏడాదికి రూ. 20 వేలిస్తాం. బీసీలకు రక్షణ చట్టం తెస్తాం, గుత్తిలో ప్రాజెక్టు పూర్తి చేసి ఇంటింటికి కుళాయి ద్వారా నీళ్లిస్తాం. ఆటో డ్రైవర్ల జీవితం భయంకరంగా తయారైంది. కర్నాటక కంటే అనంతపురంలో డీజిల్ ధర లీటరుకు రూ.11.56 ఎక్కువ. అంటే 5 లీటర్లపై ఒక్కో డ్రైవర్ రోజుకు రూ.57 అదనంగా చెల్లించాల్సి వస్తోంది. ఈ లెక్కన నెలకు రూ.1,710, ఏడాదికి రూ.20,520 గుంజుతున్నాడు. అంటే 5 ఏళ్లలో రూ.లక్ష గుంజుతున్నాడు. రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి....వీటి వల్ల ఆటోలు, క్యాబులు తీవ్రంగా రిపేర్లకు వస్తున్నాయి. ఒక సారి షెడ్ కు వెళితే రూ5 వేలు, రూ.10 వేలు ఖర్చు. జగన్ పాలనలో పెనాల్టీల బాదుడూ ఎక్కువే. బీమా లేదని, డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ కాలేదని, కాకీ చొక్కా వేసుకోలేదని, స్పీడ్ అని, రాంగ్ రూట్ అని, ఫిట్ నెస్ సర్టిఫికెట్ అని భారీగా బాదుతున్నాడు. ఇక రవాణా వాహనాలకు గ్రీన్ ట్యాక్స్ లద్వారా రవాణా రంగం మొత్తం నాశనం అయ్యింది. గ్రీన్ ట్యాక్స్ కర్ణాటకలో రూ. 200, తమిళనాడులో రూ. 500 మాత్రమే కానీ ఏపీలో గ్రీన్ ట్రాక్స్ మూడు శ్లాబులుగా మార్చి భారీగా పెంచారు.

ఏడాదికి రూ.200 ఉన్న పన్నును కనిష్ఠంగా రూ.2395 నుంచి గరిష్టంగా రూ. 30,820 వరకు పెంచారు. మన రాష్ట్రంలో త్రైమాసిక పన్ను కింద రూ. 43,640, హరిత పన్ను 21,820, నేషనల్ పర్మిట్ ట్యాక్స్ రూ. 17 వేలు చెల్లించాలి. ఇవన్నీ కలిపితే రూ. 82,460 అవుతుంది. మళ్లీ థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ దాదాపు రూ. 50 వేల వరకు కట్టాలి. అంటే మొత్తంగా 1.32 లక్షలు కట్టాలని చంద్రబాబు విమర్శించారు.

### ఈ సీఎం చాలా పేదవాడు...

ఈ ముఖ్యమంత్రి చాలా పేదవాడు కానీ కన్న కూతురిని చూడడానికి రూ. 40 కోట్ల ప్రజల డబ్బుతో ప్రత్యేకంగా చార్టెడ్ ఫ్లైట్ లో లండన్ వెళ్లారు. ఈ పేదవాడికి కూతురుపై ఉన్న ప్రేమ ఖరీదు రూ. 40 కోట్లు . మనం పిల్లల్ని సరిగా చదివించే పరిస్థితి లేదు, కానీ మన రాష్ట్రంలో పేదవాళ్లు మాత్రం కూతురిని చూడడానికి రూ. 40 కోట్లు ఖర్చు చేస్తారని ప్రపంచానికి చాటి చెప్పిన నిరుపేద జగన్ అని చంద్రబాబు చురకలు వేశారు. గుంతకల్లు, గుత్తిలో రూ. 517 కోట్లతో 602 టిడ్కో ఇళ్లు 80 శాతం నిర్మించాం, కానీ వాటికి రంగులు వేసుకుని పేదలకు పంచకుండా చేశారు. కూతుర్ని చూసేందుకు రూ. 40 కోట్లు ఖర్చు పెట్టిన సీఎంకి మీ ఇళ్లు పూర్తి చేయటానికి మనస్సు రాలేదని చంద్రబాబు అన్నారు.

### నీళ్లివ్వలేని వ్యక్తికి ఓటు అడిగే హక్కు ఉందా?

హంద్రీనీవాపై రాగుల పాడు వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టి 13 చెరువులకు నీళ్లివ్వాలని రూ. 42 లక్షల శాంక్షన్ చేశాం, కానీ ఆ పని చేశాడా? గుత్తి పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం రూ. 173 కోట్లు, మామిడిపట్నానికి రూ.69 కోట్లు ఇచ్చాం నీళ్లిచ్చారా? నీళ్లివ్వలేని వ్యక్తికి ఓటు అడిగే హక్కు ఉందా? గుత్తిలో మైనార్టీ స్కూల్, జూనియర్ కాలేజీ, పాలి టెక్నిక్ కాలేజీకి రూ. 38 కోట్లతో భవనాలు నిర్మిస్తే వాటిలో ఆర్డీవో ఆఫీసు పెట్టారు, అది మైనార్టీలపై జగన్ కి ఉన్న ప్రేమ. గుంతకల్లు నుంచి కసాపురం వెళ్లే దారిలో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించారా? గుంతకల్లులో ఇండోర్ స్టేడియయం పూర్తి చేశారా? అంబేద్కర్ భవనాన్ని పూర్తి చేయలేదు. గుత్తి కోట, కసాపురం ఆంజనేయ స్వామి దేవాలయంకు, బంజారాల ఆరాధ్య దైవం సేవా ఘడ్ అభివృద్ధికి డబ్బులిచ్చా.. పర్యాటకం కేంద్రంగా చేయాలనుకున్నా..కానీ వీళ్లు విధ్వసం చేశారు. ఇక్కడ ఎమ్మెల్యే కుటుంబమంతా దోపిడి దారులే...ఆదోనిలో ఒక ఎమ్మెల్యే, మంత్రాలయంలో ఒక ఎమ్మెల్యే, ఉరవకొండలో ఎమ్మెల్సీ, వీళ్ల బావమరిది ఒక మంత్రి, అన్న టీటీడీ బోర్డు మెంబర్... వీళ్ల దోపిడికి హద్దే లేదు. కొండల్ని తవ్వి గుట్టల్ని మింగుతున్నారు, జగన్ ముందు నీ ఎమ్మెల్యేల సంగతి చూడు నా సంగతి ఏం చూస్తావ్? దోచుకోవడం దాచుకోవటమే వీళ్ల పని, పామిడి మండలంలో చిత్రావతి నది నుంచి ఇసుక తెచ్చి గుంతకల్లు మార్కెట్ యార్డులో ర్యాంప్ పెట్టి అమ్ముతున్నారు. ఏ పని చేయాలన్నా ఎమ్మెల్యేకు ముడుపువ్వాలి. టీడీపీ అధికారంలోకి రాగానే గుత్తి, గుంతకల్లు మంచినీటి సమస్య పరిష్కరిస్తాం. హంద్రీ నీవా ద్వారా అన్ని చెరువులకు నీళ్లిప్పిస్తాం..బుడగ జంగాలకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇప్పిస్తాం. ఆగిన పథకాలు అందిస్తాం, ప్రతి ఒక్కరికి భరోసా ఇస్తా...అదే నా ష్యూరిటీ. భవిష్యత్ తరాల కోసమే నేను పని చేస్తున్నా...రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రజా ఉద్యమం చేస్తున్నా..ఇందులో ప్రజలంతా భాగస్వాములు కావాలి



టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు గురువారం అనంతపురంలోని ఇస్కాన్ శ్రీకృష్ణ మందిరాన్ని దర్శించారు. ఆలయ వర్గాలు చంద్రబాబుకు స్వాగతం పలికాయి. కృష్ణాష్టమి నేపథ్యంలో ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి స్వయంగా వింజామర వీచారు. ఆలయ అర్చకులు చంద్రబాబుకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారి చిత్రపటాలను బహూకరించారు. అనంతరం చంద్రబాబు గుత్తి బహిరంగ సభకు బయల్దేరారు.

## నర్సాపురం, పాలకొల్లు నియోజకవర్గాల్లో

# లోకేష్‌కు బ్రహ్మరథం

- అడుగడుగునా యువనేతకు అపూర్వస్వాగతం, నీరాజనాలు
- నేడు కోనసీమలోకి ప్రవేశించనున్న యువగళం పాదయాత్ర



రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం, పాలకొల్లు నియోజకవర్గాల్లో జనం బ్రహ్మరథం పట్టారు. యువగళం పాదయాత్ర 207వరోజు సీతారాంపురం క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైంది. పాదయాత్ర నర్సాపురంలోకి ప్రవేశించగానే పట్టణ ప్రజలు అపూర్వస్వాగతం పలికారు. అడుగడగునా మహిళలు గుమ్మడికాయలతో దిష్టితీసి హారతులతో నీరాజనాలు పట్టారు. యువనేతకు సంఘీభావంగా పెద్దఎత్తున ప్రజలు రోడ్లపైకి వచ్చారు. లోకేష్ ను కలిసి ఫోటోలు దిగేందుకు మహిళలు, యువకులు పోటీపడ్డారు. భవనాలపై నిలబడి యువనేతకు అభివాదం చేశారు. భోజన విరామానంతరం చినమామిడిపల్లి వద్ద పాలకొల్లు నియోజకవర్గంలోకి ప్రవేశించిన యువనేత లోకేష్ కు వేలాది ప్రజలు ఎదురేగి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు నేతృత్వంలో కొబ్బరికాయల గజమాలతో యువనేతను సత్కరించారు. లోకేష్ ను స్వాగతిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. దారిపొడవునా వివిధ వర్గాల ప్రజలు, మహిళలు యువనేతను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా భవిష్యత్తుకు గ్యారంటీ కరపత్రాలను పంపిణీ చేసిన యువనేత... టీడీపీ అధికారంలోకి వచ్చాక చేపట్టే సంక్షేమ పథకాలను వివరించారు. సరిపల్లిలో అగ్నికుల క్షత్రియులతో ముఖాముఖి సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. 207వరోజు యువనేత లోకేష్ 18.5 కి.మీ.లు పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 2836.9 కి.మీ.లు పూర్తయింది.శుక్రవారం సాయంత్రం యువగళం పాదయాత్ర పాలకొల్లు నియోజకవర్గంలో పూర్తిచేసుకొని కోనసీమలోని రాజోలు అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించనుంది.

- నర్సాపురం/పాలకొల్లు
























# రిజర్వాయర్లు, చెరువులపై హక్కు మత్స్యకారులకే!



నర్సాపురం: మత్స్యకారుల జీవనోపాధికి గొడ్డలి పోటులా పరిణమించిన జీఓ నెం.217ను అధికారంలోకి వచ్చాక 100 రోజుల్లో రద్దుచేస్తామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. నర్సాపురం నియోజకవర్గం సరిపల్లిలో అగ్నికుల క్షత్రియులతో యువనేత లోకేష్ ముఖాముఖి సమావేశమయ్యారు. లోకేష్ మాట్లాడుతూ... రిజర్వాయర్లు, చెరువులు, కాల్వల్లో చేపలవేట హక్కును మత్స్యకారులకే కల్పిస్తామని తెలిపారు. టీడీపీ అధికారంలో ఉండగా 75శాతం సబ్సిడీతో బోట్లు, వలలు ఇచ్చాం. జగన్ వచ్చాక అవన్నీ ఎత్తేశాడు. మేం అధికారంలోకి వచ్చాక మత్స్యకారులకు జగన్ రద్దు చేసిన పథకాలను పునరుద్ధరిస్తాం. అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ కు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయిస్తాం. బీసీలు, మత్స్యకారులకు స్వయం ఉపాధి కల్పించేందుకు మెరుగైన పనిముట్లు అందజేస్తాం. మత్స్యకారులకు రెసిడెన్షియల్ పాఠశాలలు పెట్టిన ఘనత టీడీపీది. ఆ తర్వాత వచ్చిన ఏ ప్రభుత్వమూ ఒక్క పాఠశాల కూడా పెట్టలేదు. అవసరమైన చోట మత్స్యకారులకు రెసిడెన్షియల్ కాలేజీలు ఏర్పాటు చేస్తాం. జగన్ నాలుగేళ్ల పాలనలో ఒక్క బోటు ఇవ్వలేదు, ప్రమాద బీమా ఇవ్వలేదు, పెట్రోల్, డీజిల్ సబ్సిడీలు లేవు. రిజర్వాయర్లలో డీజిల్ పోసి బోట్లు నడుపుకోలేక థర్మాకోల్, కర్రలతో బోట్లు చేసుకుని వేట చేసుకుంటున్నారు.

## మావాళ్లను జైళ్లకు పంపి రాక్షసానందం

భీమవరంలో పాదయాత్రపై వైసీపీ పిల్ల సైకోలు దాడి చేసి వలంటీర్లు, కార్యకర్తలు, నాయకులపై దాడికి తెగబడ్డారు. వైసీపీ నాయకులు మాపై అక్రమ కేసులు పెట్టి మా వలంటీర్లను జైళ్లకు పంపి రాక్షసానందం పొందుతున్నారు. ముఖ్యమంత్రి చేస్తున్న తప్పులను ఎత్తి చూపితే అనుచిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశామంటూ నాకు పోలీసులు నోటీసులు తెస్తున్నారు. కొంత మంది పోలీసుల వల్ల మొత్తం వ్యవస్థకే చెడ్డపేరు వస్తోంది.

## ఫిష్ ఆంధ్ర పేరుతో ఫినిష్ చేశాడు!

చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏపీ మత్స్యాంధ్రప్రదేశ్‌గా ఉండేది. జగన్ సీఎం అయ్యాక ఏపీని ఫినిష్ ఏపీగా మార్చేశాడు. 207 రోజులుగా నేను చేస్తున్న పాదయాత్రలో జగన్ పెట్టిన ఫిష్ ఆంధ్రా పాయింట్లు మూతబడే ఉన్నాయి. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు మత్స్యకారుల కోసం రూ.1,000కోట్లు ఖర్చుపెట్టారు. సబ్సిడీ పథకాలతో పాటు పనిముట్లను కూడా అందించిన ఘనత టీడీపీది. 50ఏళ్లు నిండిన మత్స్యకారులకు పెన్షన్లు ఇచ్చిన ఏకైక పార్టీ టీడీపీ. మత్స్యకారుల బిడ్డల కోసం 6 రెసిడెన్షియల్ కాలేజీలు పెట్టాం. ప్రమాదంలో మత్స్యకారులు చనిపోతే బీమా మిత్రలు వచ్చి వెంటనే మట్టి ఖర్చులకు రూ.15వేలు ఇచ్చేవాళ్లు, మిగిలిన డబ్బులను 15రోజుల్లో అందించిన ఘనత చంద్రబాబుది. టీడీపీని అధికారంలోకి తెచ్చే బాధ్యతను మత్స్యకారులు తీసుకోవాలి.

## పేదోళ్లు చదవకూడదనే విదేశీవిద్య రద్దు!

కుటుంబంలో ఒక్క పిల్లాడు విదేశాల్లో చదివి, స్థిరపడితే ఆ కుటుంబం మొత్తం బాగుంటుంది. పేద విద్యార్థులకు విదేశాల్లో ఉన్నత విద్య అవకాశం కల్పించాలని చంద్రబాబు విదేశీవిద్య పథకాన్ని తెచ్చారు. టీడీపీ పాలనలో 5వేల మంది విదేశాలకు వెళ్లి చదివి మంచి స్థానాల్లో స్థిరపడ్డారు. మన దేశానికి వచ్చి కూడా కొంత మంది స్థిరపడ్డారు. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఈ పథకాన్ని రద్దు చేశాడు. కానీ తన పిల్లలు ఇద్దర్నీ విదేశాల్లో చదివిస్తున్నాడు. పేదోళ్ల బిడ్డలు విదేశాల్లో చదవకూడదన్నది జగన్మోహన్ రెడ్డి ఆలోచన. ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని కూడా జగన్మోహన్ రెడ్డి రద్దు చేశాడు. నేటి పాలనలో విద్యార్థులు హాల్ టిక్కెట్ కావాలంటే అప్పులు చేసి ఫీజులు కట్టాల్సిన పరిస్థితులు. దీనివల్ల తల్లిదండ్రులపై ఫీజుల భారం పడి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. మేం అధికారంలోకి వచ్చాక ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని పునరుద్ధరిస్తాం. విదేశీ విద్య పథకాన్ని కూడా పునరుద్ధరించి పేదవారి పిల్లలను విదేశాలకు పంపి చదివిస్తాం.

## నాయకుల కార్ఖానా తెలుగుదేశం

నాయకులను తయారుచేసే పార్టీ టీడీపీ. 2014-19 మధ్యలో మత్స్యకార వర్గాల నుంచి ముగ్గురికి ఎమ్మెల్యే సీట్లు ఇచ్చాం. 2019లో ఓ వ్యక్తి విశాఖలో గెలిచి పార్టీ నుండి ఫిరాయించాడు. మేం అధికారంలోకి వచ్చాక దామాషా ప్రకారం రాజకీయ అవకాశాలు ఇస్తాం. ఉపకులాల వారీగా ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే బీసీ సాధికార కమిటీలను ఏర్పాటు చేశాం. ఈ కమిటీలను మరింత పటిష్టం చేసి బీసీల్లోని అన్ని రంగాలకు దామాషా ప్రకారం అవకాశాలు, ఆయా కార్పొరేషన్లకు నిధులు కేటాయించి ఖర్చు చేస్తాం. మత్స్యకారులను ఆక్వారంగంలో ముందుకు తీసుకెళ్లేందుకు చంద్రబాబు గతంలో అనేక ప్రయత్నాలు చేశారు. మత్స్యకారులతో పరిశ్రమలు, చిన్నతరహా పరిశ్రమలకు 30శాతం సబ్సిడీ ఇవ్వాలనే ఉద్దేశంతో గతంలో మేం తెచ్చిన చట్టంలో స్పష్టంగా పేర్కొన్నాం. అధికారంలోకి వచ్చాక దీన్ని అమలు చేస్తాం.

## నర్సాపురం సమీపంలో ఫిషింగ్ హార్బర్ నిర్మిస్తాం

మత్స్యకారులను ఆర్థికంగా, రాజకీయంగా ముందుకు తీసుకెళ్తాం. ఎంటీసీలో చేర్చే అంశాన్ని పార్టీ పెద్దలతో మాట్లాడి సానుకూల నిర్ణయాన్ని త్వరలోనే ప్రకటిస్తాం. మేం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లో 2026 కల్లా నర్సాపురం సమీపంలో ఫిషింగ్ హార్బర్‌ను కట్టే బాధ్యతను మేం తీసుకుంటాం. ఆలయ ట్రస్టుబోర్డుల్లో జరుగుతున్న అవకతవకలను సరిచేస్తాం. అగ్నికుల క్షత్రియులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం. వైసీపీ ప్రభుత్వం కులాల మధ్య చిచ్చు పెట్టేలా చేస్తోంది. బీసీల కమ్యూనిటీ హాళ్లు, పాఠశాలలను ఆయా సామాజికవర్గాలు అధికంగా ఉండే ప్రాంతాల్లోనే నిర్మిస్తాం. కులాల మధ్య చిచ్చుపెట్టడాన్ని టీడీపీ ఎట్టి పరిస్థితుల్లో సహించదు. వైసీపీ ప్రభుత్వం దూరం చేసిన రెసిడెన్షియల్ పాఠశాలను దగ్గరకు తెస్తాం.

## కొత్తరోడ్ల నిర్మాణం చేపడతాం

గోదావరి జిల్లాల్లో చెరువులు, కాల్వలను తలపించే రోడ్ల స్థానంలో కొత్తరోడ్లు నిర్మిస్తాం. మురికి కాల్వలు, పంట కాల్వల పూడికలు తీసి మత్స్యకారుల జీవనోపాధిని కాపాడతాం. అగ్నికుల క్షత్రియులంతా 2019కు ముందు, 2019 తర్వాత పరిస్థితులపై ఆలోచించాలి. కార్పొరేషన్‌కు నిధులు ఇస్తున్నారా? లేదా? అనే విషయాన్ని పునరాలోచించాలి. మేం అధికారంలోకి వచ్చాక సైకో జగన్ నిలిపేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం. గతంలో తెలుగుదేశంపార్టీకి అగ్నికుల క్షత్రియులు వెన్నుముకలా నిలబడ్డారు. 2019లో జగన్ మాయ మాటలకు మోసపోయి నేడు నష్టపోతున్నారు. జగన్మోహన్‌రెడ్డి అగ్నికుల క్షత్రియులకు చేసిన అన్యాయంపై తిరుగుబాటు చేయాల్సిన సమయం వచ్చింది.

### నర్సాపురం ఇన్‌ఛార్జి పొత్తూరి రామాంజనేయరాజు మాట్లాడుతూ...

నియోజకవర్గంలో 35వేల మంది అగ్నికుల క్షత్రియులు ఉన్నారు. పేదరికంలో వీళ్లంతా చాలా ఇబ్బందులు పడుతున్నారు. వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్న ఈ సామాజికవర్గాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలి. ఈ సమావేశంలో మాజీమంత్రి కొల్లు రవీంద్ర, అగ్నికుల క్షత్రియ సంక్షేమ సంఘం కన్వీనర్ కొప్పాడ రవి పాల్గొన్నారు.

### అగ్నికుల క్షత్రియులు మాట్లాడుతూ...

మేం తీరప్రాంతాల్లో ఉంటున్నాం. పిల్లలను చదివించుకోవడం ఇబ్బందిగా ఉంది. పార్లమెంటు నియోజకవర్గంలో మా పిల్లలకు గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలి. తడ నుండి ఇచ్ఛాపురం వరకు 40లక్షల మంది ఉన్నాం. మాకు రాజకీయ అవకాశాలు లేవు. మాకు దామాషా ప్రకారం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అవకాశాలు ఇవ్వాలి. కుల వృత్తులు రోజురోజుకూ అడుగంటిపోతున్నాయి. మాకు వేట కూడా తగ్గిపోయింది. మా జీవన ప్రమాణాలు పెరుగుదలకు మినీ హార్బర్ కట్టాలి. అంతర్వేది ఆలయ ట్రస్టు, వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయం ట్రస్టులో కూడా మాకు తీరని అన్యాయం జరుగుతోంది. ఈప్రభుత్వం వచ్చాక వేటకు వెళ్లి ప్రమాదంలో చనిపోతే మాకు ఇన్సూరెన్స్ రావడం లేదు. మొగల్తూరు ఏరియాలో కాలువపై వేట చేసుకుని బ్రతకడం మాకు అనవాయితీ. నేడు కాలువ పూడిపోయి మాకు జీవనోపాధి పోయింది.

## ట్రిమెన్ కమిటీలతో మత్స్యకారులకు న్యాయం

టీడీపీ అధికారంలో ఉండగా వేటకు వెళ్లి ప్రమాదంలో చనిపోయి, శవం గల్లంతయితే త్రిమ్యాన్ కమిటీ ద్వారా విచారణ చేసి బాధిత కుటుంబానికి బీమా అందించేవాళ్లం. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక దీన్ని రద్దుచేశారు. మేం అధికారంలోకి వచ్చాక దీన్ని పునరుద్ధరిస్తాం. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయానికి నీరు వెళ్లే కాలువల్లో కూడా పూడిక తీసే దిక్కు లేదు. జగన్ బటన్‌నొక్కి అన్నీ అయి పోవాలి అని అనుకుంటున్న మూర్ఖుడు. క్షేత్ర స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కనీస అవగాహన లేదు. రాయలసీమ ప్రాంతం వ్యవసాయం డ్రిప్‌పై ఆధారపడి ఉండగా, అక్కడ డ్రిప్ రద్దుచేశాడు.

గోదావరి జిల్లాల్లో కాలువలపై సాగు జరుగుతుంది. కాలువల ఆధునీకరణ పనులు చేయడం లేదు. జగన్మోహన్‌రెడ్డి అప్పులు తెచ్చి ఇంట్లో కూర్చుని బటన్లు నొక్కుతున్నాడు. తెచ్చిన అప్పులు పూడ్చడానికి సామాన్యులపై నిత్యావసరాలు, పెట్రోల్, డీజిల్, ఇంటిపన్ను, చెత్తపన్ను, ఆర్టీసీ ఛార్జీలు, కరెంటు ఛార్జీలపై బాదేస్తున్నాడు. మేం అధికారంలోకి వచ్చాక బటన్ సంక్షేమం కాకుండా సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దుల్లా పరుగులు పెట్టిస్తాం.

















## డంపింగ్ యార్డ్ సమస్య తీర్చాలి: నర్సాపురం ప్రజలు

నర్సాపురం 9వ వార్డులోని ప్రజలు నారా లోకేష్ ను కలిసి వినతిపత్రం అందించారు. మున్సిపాలిటీ ఏర్పడి 70 ఏళ్లు అయినా ప్రధాన డంపింగ్ యార్డ్ సమస్య ఉంది. గత ప్రభుత్వం గోదావరి పుష్కరాల సందర్భంలో ఏటిగట్టు సుందరీకరణలో భాగంగా దశాబ్దాలుగా పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పూడ్చగా, మిగిలిన పనులు ఈ ప్రభుత్వం వచ్చాక పట్టించుకోలేదు. రైలింగ్, ఫుట్ పాత్ లను ధ్వంసం చేసేవారి నుండి ప్రభుత్వం కాపాడలేకపోతోంది. మీరొచ్చాక పర్యాటక ప్రాంతంగా మరింత అభివృద్ధి చేయాలి. సీటీ ఎద్దడికి టీడీపీ హయాంలో పైపు లైన్లు వేశారు..వాటినే వైసీపీ ప్రభుత్వం తవ్వి బయటకు తీసి మళ్లీ అమర్చారు తప్ప కొత్త నిర్మాణం చేయలేదు..నిధులు దుర్వినియోగం చేసి కూడా నీటి ఎద్దడి తీర్చలేకపోయారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరత ఉంది. స్థానిక నిరుద్యోగ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి.

### శాశ్వత డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తాం

చెత్తపైన పన్నేసిన చెత్త సీఎం జగన్ రెడ్డికి పన్నుల బాదుడుపై ఉన్న శ్రద్ధ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంపై లేదు. టీడీపీ అధికారంలోకి వచ్చాక నర్సాపురంలో శాశ్వత డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తాం. గతంలో ప్రారంభించిన అభివృద్ధి పనులను పూర్తిచేస్తాం. వాటర్ గ్రిడ్ ద్వారా 24 గంటలపాటూ శుద్ధమైన నీటిని కుళాయి ద్వారా ఇంటింటికీ అందిస్తాం. నర్సాపురంలో పేరొందిన లేస్ పరిశ్రమకు రాయితీలిచ్చి, మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తాం.



## ఓబీసీలుగా కేంద్రం గుర్తించడం లేదు: తూర్పుకాపులు

నర్సాపురానికి చెందిన తూర్పు కాపులు నారా లోకేష్ ను కలిసి సమస్యలపై వినతిపత్రం అందించారు. ఉమ్మడి విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలో మినహా మిగిలిన జిల్లాల్లో తూర్పు కాపులను బీసీ-డీగా గుర్తిస్తున్నప్పటికీ ఓబీసీలుగా మమ్మల్ని కేంద్రం గుర్తించడం లేదు. 8 దశాబ్దాల క్రితం శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల నుండి వచ్చి ఉపాధి నిమిత్తం స్థిరపడ్డాం..ప్రాంతం మారినా కులం మారలేదు. ఓబీసీ రిజర్వేషన్ వర్తించదం లేదు..వలసవచ్చి పనులు చేసుకుని వచ్చిన చాలీచాలని సంపాదనతో పిల్లలను చదివించుకుంటున్నాం. ఉద్యోగం కోసం అప్లై చేసుకోగా ఓబీసీ సర్టిఫికేట్ అడుగుతున్నారు. తూర్పు కాపులను బీసీ-డి కులానికి సంబంధించి ఓబీసీలో చేర్చి మా సమస్యను పరిష్కరించండి.

### కేంద్రానికి లేఖ రాసి సమస్య పరిష్కారానికి కృషిచేస్తాం

టీడీపీ అధికారంలోకి వచ్చాక తూర్పుకాపుల కార్పొరేషన్ కు నిధులు కేటాయించి, వారి ఆర్థిక స్వావలంబనకు కృషిచేస్తాం. తూర్పుకాపు బిడ్డల విద్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటాం. తూర్పుకాపులను ఓబీసీలుగా గుర్తించే అంశంపై కేంద్రానికి లేఖ రాసి సర్టిఫికెట్ల సమస్య పరిష్కారానికి కృషిచేస్తాం.

## అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇప్పించాలి: నర్సాపురం మహిళలు

నర్సాపురం గాంధీ విగ్రహం వద్ద పట్టణ మహిళలు నారా లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందించారు. 2014-19 మధ్యకాలంలో వివిధ కార్పొరేషన్ల ద్వారా పథకాలు, రుణాలు మంజూరు చేశారు. దీంతో మహిళలు చిరువ్యాపారులుగా, పారిశ్రామిక వేత్తలుగా ఆర్థికంగా ఎదిగారు. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక మహిళలకు సంబంధించిన పథకాలు, రుణాలు రద్దయ్యాయి. వివిధ గణాంకాలు, సర్వేల ప్రకారం మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు పెరిగిపోయాయి. మహిళల రక్షణ కోసం చట్టం తీసుకురావాలి. గత ప్రభుత్వంలో ప్రసూతి అయిన తరువాత తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్ ద్వారా తల్లీబిడ్డను ఇంటికి క్షేమంగా చేర్చేవారు..అలాగే బేబీ కిట్, పౌష్టికాహారాన్ని అందించేవారు. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం కో-ఆపరేటివ్ బ్యాంక్ ను విస్తరించి మహిళలకు రుణాలు అందించాలి. ప్రతి మండలంలో ప్రసూతి వైద్యులను అందుబాటులో ఉంచాలి. ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా రక్షితనీరు అందించాలి. గత ప్రభుత్వంలో ఒంటరి మహిళలకు పెన్షన్ అందించారు..కానీ ఈ ప్రభుత్వం కుంటిసాకులతో చాలామందికి రద్దుచేసింది. అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇప్పించాలి.

### ఒంటరి మహిళలందరికీ పెన్షన్లు అందజేస్తాం

జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు మహిళలపై కపట ప్రేమ చూపుతూ ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటీ నెరవేర్చలేదు. మద్యనిషేధం చేస్తానని చెప్పి అ పనిచేయకపోగా, జే-బ్రాండ్లతో మహిళలు తాళిబొట్లు తెంచుకుతున్నాడు. జగన్ రెడ్డి సీఎం అయ్యాక 52,587 మంది మహిళలపై అఘాయిత్యాలు చోటు చేసుకున్నాయని కేంద్రమే తెలిపింది నాలుగేళ్లలో 22,278 మంది మహిళల ఆచూకీ లేదు. మహిళలకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు చంద్రబాబు డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి రూ.3 లక్షల లోపు రుణాలు పావలా వడ్డీకి అందించారు. కానీ జగన్ వచ్చాక రుణపరిమితిని రూ.1 లక్షకు తగ్గించారు. టీడీపీ హయాంలో మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాం. టీడీపీ అధికారంలోకి వచ్చాక మహాశక్తి ద్వారా మహిళలకు నెలకు 1500 ఇస్తాం. ప్రసవం జరిగినప్పుడు బాలింతలు ఇబ్బంది పడకూడదనే తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్ అందుబాటులోకి తీసుకొచ్చాం..దాన్ని కూడా ఈ సైకో జగన్ రద్దు చేశాడు. ఎన్టీఆర్ బేబీ కిట్ ద్వారా వస్తువులతో పాటు రూ.3 వేలు ఆర్థికసాయం అందించేవాళ్లం..దానికి వైఎస్ఆర్ బేబీ కిట్ అని పేరు మార్చు తప్ప చేసిందేమీలేదు. అధికారంలోకి వచ్చాక ఒంటరి మహిళలందరికీ పెన్షన్లు అందజేస్తాం.



## సమస్యల వలయంలో ఉన్నాం, ఆదుకోవాలి: చేనేతలు

నర్సాపురం జగన్నాథ అలయం సమీపంలో చేనేత కార్మికులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. సమస్యల వలయంలో ఉన్న చేనేత కార్మికులను ఆదుకోవాలి. చేనేతల కుటుంబ సభ్యులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసి, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి. చేనేత వస్త్రాలపై 5శాతం జీఎస్టీ ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాలి. చేనేత సొసైటీలకు నిధులు కేటాయించి బలోపేతం చేయాలి. ఎన్టీఆర్ హయాంలో మాదిరి జనతా వస్త్రాల పంపిణీ చేపట్టి చేనేత వస్త్రాలను కొనుగోలు చేయాలి. నేతన్న నేస్తం కార్యక్రమాన్ని మగ్గం నేసే కార్మికులతోపాటు అనుబంధ చేత కార్మికులకు కూడా వర్తింపజేయాలి. చేనేత కార్మికులకు చంద్రన్న బీమా కల్పించి ఆదుకోవాలి. చేనేత కార్మికులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయాలి. నర్సాపురం వీవర్స్ కాలనీ 25వవార్డుకు సంబంధించి ఎన్టీఆర్ హయాంలో ఇచ్చిన ఇళ్లస్థలాలకు పట్టాలు ఇప్పించాలి. గతంలో మాదిరి గాంధీ యువజన పథకం కింద 8వ తరగతి నుంచి ఇంటర్ వరకు చదివే పిల్లలకు స్కాలర్ షిప్‌లు ఇప్పించాలి.

### గుర్తింపుకార్డులు అందజేసి సంక్షేమ పథకాలన్నీ అందిస్తాం

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అసమర్థ పాలన కారణంగా చేనేతరంగం సంక్షోభంలో కూరుకుపోయింది. జగన్ అధికారంలోకి వచ్చాక 60మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడగా, వారికి పరిహారం అందించకపోగా కనీసం పరామర్శించలేదు. టీడీపీ హయాంలో చేనేత కార్మికులకు రూ.110కోట్ల రుణమాఫీ చేసి ఆదుకున్నాం. చేనేత కార్మికులకు గుర్తింపు కార్డులు అందజేసి సంక్షేమ పథకాలన్నీ అందించేలా చర్యలు తీసుకుంటాం. చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దుచేసేలా కేంద్రంతో మాట్లాడతాం, వీలుపడకపోతే రాష్ట్రమే జీఎస్టీ భరించేలా చేస్తాం. మగ్గం ఉన్న ప్రతి చేనేత కార్మికుడికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తాం. చేనేత కార్మికుల కు చంద్రన్న బీమా, ఆరోగ్య బీమా పథకాలను వర్తింపజేస్తాం. 25వవార్డు ఎన్టీఆర్ కాలనీ వాసుల కు పట్టాలు అందజేస్తాం. చేనేత కార్మికుల పిల్లలకు స్కాలర్ షిప్‌లు అందజేసేలా చర్యలు తీసు కుంటాం. ఇళ్లు లేని చేనేత కార్మికులు ఇళ్లు నిర్మించడంతో పాటు కామన్ వర్క్ షెడ్లు నిర్మిస్తాం.





## చెరువులో పూడిక, ఆక్రమణలతో ఇబ్బందులు: నర్సాపురం రజకులు

నర్సాపురం జ్యుయలరీ సెంటర్లో రజకులు నారా లోకేష్ ను కలిసి సమస్యలపై వినతిపత్రం అందించారు. 29వ వార్డులోని అర్ఎస్ నెం 12/1లోని రజక చెరువులో పూడికతో పేరుకుపోయింది. చెరువుగట్ల మీద సిమ్మెంట్ దిమ్మెలు, కార్లు, బడ్డీలు పెట్టడంతో ఇబ్బంది పడుతున్నాం. చెరువులో గుర్రపు డెక్క, పిచ్చిమొక్కలు పెరిగిన కారణంగా బట్టలు ఉతకడానికి వీలు లేకుండా ఉంది. చెరువుకు నీరు వచ్చే మార్గం, బయటకి వెళ్లే మార్గాలను డచ్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది..ఇప్పటికీ వాటినే వినియోగిస్తున్నాం..చెరువును కొందరు దురాక్రమణ చేశారు. దీనిపై 170 కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. ఆక్రమణలు తొలగించాలని అధికారులకు చెప్పినా పట్టించుకోలేదు. చెరువులో గుర్రపుడెక్క తొలగించలేరు. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యలు పరిష్కరించండి.

### పూడిక తీసి, ఆక్రమణలు తొలగిస్తాం

జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక బీసీల సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. కులానికొక కుర్చీలేని కార్పొరేషన్ ను ఏర్పాటుచేసి నిర్వీర్యం చేశారు. బీసీలకు చెందాల్సిన 75,790 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించిన బీసీ ద్రోహి జగన్ రెడ్డి. జగన్ ప్రభుత్వం రజకులను తీవ్ర అవమానాలకు గురిచేసింది. శ్రీకాళహస్తికి చెందిన రజక మహిళ మునిరాజమ్మ హెూటల్ ను ధ్వంసం చేయడంతో పాటు..బూట్లు నాకాలని అవమానించారు. నర్సాపురం రజకుల చెరువులో పూడిక తీసి మౌలిక వసతులు ఏర్పాటు చేస్తాం. ఆక్రమణలను తొలగించి రజకులకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దుతాం.

## రైల్వేలైను దాటేందుకు ఇబ్బందులు: రైల్వేరోడ్డు ప్రజలు

నర్సాపురం రైల్వేరోడ్డులో 30, 31 వార్డు ప్రజలు యువనేత లోనారా లోకేష్ను కలిసి వినతిపత్రం అందించారు. నర్సాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధి నిమిత్తం రైల్వే లైన్ వేశారు. ప్రస్తుతం మరిన్ని లైన్లు వేయాలని నిర్ణయించారు.. దీంతో వాటిని స్కూల్ పిల్లలు, రైతులు దాటుకుని వెళ్లడానికి ఇబ్బంది పడాల్సి ఉంటుంది. రోజూ వెళ్లే దారికి గోడలు కట్టేసి స్టేషన్ వెనకగుండా వెళ్లేలా చేశారు. ప్రస్తుతం వేసిన రోడ్డు గుండా 1.5 కి.మీ ఎక్కువ నడవాల్సి వస్తోంది. చిరుమామిళ్లపల్లి 30, 31 వార్డులకు చెందిన వారికి రైల్వే గేటు అవతలవైపు భూములు ఉన్నాయి..పొలాలకు వెళ్లాలంటే రైతులు ఇబ్బంది పడాల్సి వస్తోంది. గేటు అవతల గ్రామ దేవతతో పాటు మరో 2 దేవాలయాలున్నాయి..దేవాలయాలకు వెళ్లాలంటే భక్తులు ఇబ్బంది పడుతున్నారు. రైల్వే లైన్ దాటుకుని వెళ్లేందుకు ఫుట్ పాత్ బ్రిడ్జి, లేదా అండర్ పాస్ రోడ్ ఏర్పాటు చేయాలి.

### అండర్ పాస్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం

వైసీపీ ప్రజాప్రతినిధులకు అడ్డగోలు దోపిడీపై ఉన్న శ్రద్ధ ప్రజాసమస్యల పరిష్కారంపై లేదు. రైతులు, స్థానిక ప్రజలు ఇబ్బందులపై స్థానిక ప్రజాప్రతినిధులు దృష్టిసారించకపోవడం విచారకరం. రైల్వేశాఖ అధికారులు, నర్సాపురం ఎంపీ రఘురామకృష్ణంరాజుతో మాట్లాడి అండర్ పాస్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. అధికారంలోకి వచ్చాక నర్సాపురంలో రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం.

## నెలలో సగం రోజులు కూడా పనిదొరకడం లేదు: భవన నిర్మాణ కార్మికులు

నర్సాపురం రూరల్ సరిపల్లి భవన నిర్మాణ కార్మికులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో అందరూ నిర్మాణపనులపై ఆధారపడి జీవిస్తున్నాం. ఇసుక రేట్లు విపరీతంగా పెరగడం, అందుబాటులో లేకపోవడంతో మాకు నెలలో సగం రోజులు కూడా పనిదొరకడం లేదు. ప్రమాదాలు సంభవిస్తే భవనిర్మాణ సంక్షేమనిధి నుంచి మాకు ఎటువంటి సాయం అందడం లేదు. మా గ్రామంలో రోడ్లు, డ్రైనేజి సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నాం. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యలు పరిష్కరించండి.

### మెరుగైన ఇసుక పాలసీ ద్వారా కార్మికులకు ఉపాధి కల్పిస్తాం

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధనదాహం రాష్ట్రంలోని లక్షలాది మంది కార్మికులను రోడ్డుపడేసింది. ముఖ్యమంత్రి నేతృత్వంలోని ఇసుక మాఫియా కారణంగా 40లక్షలమంది కార్మికులు ఉపాధి కోల్పోయారు. గత నాలుగేళ్లలో జగన్ అండ్ కో రూ.40 వేల కోట్ల దోపిడీకి పాల్పడ్డారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమనిధి సొమ్ము 2వేల కోట్లను కూడా జగన్ ప్రభుత్వం దొంగిలించింది. టీడీపీ అధికారంలోకి వచ్చాక మెరుగైన ఇసుక పాలసీ ద్వారా కార్మికులకు ఉపాధి కల్పిస్తాం. సరిపల్లి గ్రామంలో రోడ్లు, డ్రైనేజి, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.

## మా ప్రాంతంలోనే మాకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి: నర్సాపురం లాకుపేట వాసులు

నర్సాపురం 1వవార్డు లాకుపేట వాసులు నారా లోకేష్ ను కలిసి సమస్యలపై వినతిపత్రం అందించారు. నవరత్నాలు – పేదలందరికీ ఇళ్ల స్థలాల పథకం కింద మాకు స్థలాలు మంజూరు చేయలేదు. మా వార్డుకు చెందిన వారిలో కొంతమందికి 10 కి.మీ దూరంలో సెంటు స్థలం ఇచ్చారు. మా ప్రాంతంలోనే మాకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి. మా వార్డులో డ్రైనేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నాం. వర్షాకాలంలో మురుగునీరు ఇళ్లలోకి వస్తోంది. మీరు అధికారలోకి వచ్చాక మా సమస్యలు పరిష్కరించాలి.

### నివాసయోగ్యమైన ప్రాంతాల్లో పేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తాం

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి స్కీమ్ వెనుక ఓ స్కామ్ దాగి ఉంటోంది. పేదలకిచ్చే సెంటుపట్టాల పేరుతో జగన్ అండ్ కో రూ.7వేల కోట్లు కొట్టేసి, పనికిరాని స్థలాలను పేదలకు అంటగట్టారు. గత టీడీపీ ప్రభుత్వంలో పట్టణ ప్రాంతాల్లోని పేదలకు సకల సదుపాయాలతో 3.13లక్షల టిడ్కో ఇళ్లు నిర్మిస్తే, చివరిదశలో ఉన్న ఆ ఇళ్లను పూర్తిచేసి లబ్ధిదారులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక ఆవాసయోగ్యమైన ప్రాంతాల్లో పేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తాం. నర్సాపురంలో డ్రైనేజి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం.



## వాటర్ సర్వీసు సెంటర్ వద్ద లోకేష్ మాటామంతీ




నర్సాపురం రూరల్ సరిపల్లిలో వాటర్ సర్వీస్ సెంటర్ వద్దకు వెళ్లిన యువనేత లోకేష్ నిర్వాహకుడితో కొద్దిసేపు మాట్లాడి ఆయన ఇబ్బందులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్వీస్ సెంటర్ యజమాని బూడి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో కరెంటు బిల్లు రూ.1200 వచ్చేది. తాజాగా రూ.4998 రూపాయల బిల్లు వచ్చింది. ఇంత భారీగా కరెంటు బిల్లులు పెంచడం వల్ల మాకు మిగిలేదేమీ ఉండదు. గతంలో నెలకు రూ.25వేలు మిగిలేవి, ఇప్పుడు వ్యాపారం కూడా తగ్గడంతో ఆదాయం అంతంతమాత్రంగానే ఉంది. విద్యుత్ బిల్లులు తగ్గిస్తే మాలాంటి వారికి వెసులుబాటుగా ఉంటుంది.

### విద్యుత్ బిల్లులపై సమీక్షించి ఉపశమనం కలిగిస్తాం

ముఖ్యమంత్రి జగన్ పేదల రక్తాన్ని జలగలా పీల్చేస్తున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి రూ.18వేల కోట్ల భారం మోపారు. జగన్ బాదుడుదెబ్బకు అన్నిరంగాలు కుదేలయ్యాయి. టీడీపీ అధికారంలోకి వచ్చాక విద్యుత్ బిల్లులపై సమీక్షించి ఉపశమనం కలిగిస్తాం. చిరువ్యాపారులకు సబ్సిడీ రుణాలు, ఆర్థిక సాయం అందించి ఆదుకుంటాం. మరో 8నెలలు ఓపికపట్టండి, మీకోసం పనిచేసే చంద్రబాబు ముఖ్యమంత్రిగా వస్తారు.







## తాగునీటి సమస్యతో ఇబ్బందులు: దిగమర్రు గ్రామస్తులు

పాలకొల్లు నియోజకవర్గం దిగమర్రు గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నాం. బోర్లనుంచి వచ్చే నీరు తాగడానికి పనికిరావడం లేదు. విఘ్నేశ్వరం ప్రధాన కాల్వ ద్వారా నీటిని శుద్ధిచేసి సరఫరా చేస్తున్నారు. మరమ్మతుల నిమిత్తం నీటిని నిలిపేసి రోజుకు గంటసేపు మాత్రమే సరఫరా చేస్తుండటంతో ఇబ్బందులు పడుతున్నాం. ప్రతి సురక్షితమైన తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలి. శివారు ప్రాంతాలకు నీరుసరఫరా చేసే పాతపైపుల స్థానంలో కొత్తపైపులను వేయాలి.

**వాటర్ గ్రిడ్‌తో ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు ఇస్తాం**

గోదావరి చెంతనే ఉన్నా ప్రజలకు తాగునీరు అందించలేని ముఖ్యమంత్రి ఉండటం దౌర్భాగ్యం. జల్ జీవన్ మిషన్ కింద కేంద్రం నిధులిచ్చినా ఉపయోగించలేని దద్దమ్మ జగన్ రెడ్డి. టీడీపీ అధికారంలోకి వచ్చాక వాటర్ గ్రిడ్ ఏర్పాటుచేసి ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం. శివారు ప్రాంతాలకు నీరు సరఫరాచేసే పాతపైపుల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తాం.

## ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలి: కల్లుగీత కార్మికులు

పాలకొల్లు నియోజకవర్గం పెదమామిడిపల్లి వద్ద కల్లుగీత కార్మికులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కల్లుగీసే గీతకార్మికులకు తాటిచెట్లు, ఈతచెట్లపై హక్కు కల్పించాలి. తాటి, ఈత, కొబ్బరి చెట్లకు బళ్ల కట్టిఎక్కే ప్రతి కార్మికుడుకి 45 ఏళ్లు దాటిన వారికి పెన్షన్ ఇవ్వాలి. చెట్లపై నుండి ప్రమాదానికి గురయ్యే కార్మికులకు పరిహారం అందజేయాలి. కేరళ, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల్లో మాదిరిగా నీరా ఉత్పత్తి పరిశ్రమను ఏపీలో ఏర్పాటు చేయాలి. ప్రతి కార్మికుడి కుటుంబానికి కార్పొరేషన్ ద్వారా నాన్ బ్యాంకింగ్ రుణాలు అందించాలి. తాటి, ఈత, కొబ్బరి చెట్లు ఎక్కే ప్రతి కార్మికుడికి ప్రభుత్వ గుర్తింపు కార్డు ఇవ్వాలి.

**గుర్తింపుకార్డులు ఇచ్చి సంక్షేమ పథకాలు అమలు చేస్తాం**

ముఖ్యమంత్రి జగన్ తన సొంత జె.బ్రాండ్ల అమ్మకాల కోసం గీతకార్మికులపై అక్రమకేసులు బనాయించి వేధిస్తున్నారు. గతంలో ఆదరణ ద్వారా పనిముట్లు అందిస్తే జగన్ ప్రభుత్వం ఆ పథకాన్ని మూలనపెట్టింది. టీడీపీ హయాంలో కల్లుగీత కార్మికులకు కార్పొరేషన్ ద్వారా రూ.105 కోట్లు ఖర్చు చేశాం. మళ్లీ అధికారంలోకి వచ్చాక ఆదరణ పథకాన్ని ప్రవేశపెడతాం. ప్రమాదంలో జారిపడే గీత కార్మికులకు చంద్రన్నబీమా ద్వారా సాయం అందిస్తాం. నీరా కేఫ్‌లు ఏర్పాటు చేసి గీతకార్మికుల ఆదాయాన్ని పెంచుతాం. గీతకార్మికులకు గుర్తింపుకార్డులు మంజూరు చేసి సంక్షేమ పథకాలు అమలు చేస్తాం.

## నెలలో సగం రోజులు కూడా పనిదొరకడం లేదు: భవన నిర్మాణ కార్మికులు

నర్సాపురం రూరల్ సరిపల్లి భవన నిర్మాణ కార్మికులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో అందరూ నిర్మాణపనులపై ఆధారపడి జీవిస్తున్నాం. ఇసుక రేట్లు విపరీతంగా పెరగడం, అందుబాటులో లేకపోవడంతో మాకు నెలలో సగం రోజులు కూడా పనిదొరకడం లేదు. ప్రమాదాలు సంభవిస్తే భవనిర్మాణ సంక్షేమనిధి నుంచి మాకు ఎటువంటి సాయం అందడం లేదు. మా గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నాం. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యలు పరిష్కరించండి.

**మెరుగైన ఇసుక పాలసీ ద్వారా కార్మికులకు ఉపాధి కల్పిస్తాం**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధనదాహం రాష్ట్రంలోని లక్షలాది మంది కార్మికులను రోడ్డుపడేసింది. ముఖ్యమంత్రి నేతృత్వంలోని ఇసుక మాఫియా కారణంగా 40లక్షలమంది కార్మికులు ఉపాధి కోల్పోయారు. గత నాలుగేళ్లలో జగన్ అండ్ కో రూ.40 వేల కోట్ల దోపిడీకి పాల్పడ్డారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమనిధి సొమ్ము 2వేల కోట్లను కూడా జగన్ ప్రభుత్వం దొంగిలించింది. టీడీపీ అధికారంలోకి వచ్చాక మెరుగైన ఇసుక పాలసీ ద్వారా కార్మికులకు ఉపాధి కల్పిస్తాం. సరిపల్లి గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.

## మట్టిని సమకూర్చుకోవడానికి ఇబ్బందులు: శాలివాహన సంఘ ప్రతినిధులు

పాలకొల్లు క్షీరపురి శాలివాహన కుమ్మర సంఘం ప్రతినిధులు కలగంపూడిలో యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా వృత్తికి సంబంధించిన మూలాధారమైన మట్టిని సమకూర్చుకోవడానికి ప్రస్తుత ప్రభుత్వం అనేక ఇబ్బందులు పెడుతోంది. మీరు అధికారంలోకి వచ్చాక మాకు మట్టిసేకరణలో ఇబ్బందులను తొలగించాలి. చేతివృత్తిదారులమైన మాకు మీరు అధికారంలోకి వచ్చాక ఏటా రూ.25వేల ఆర్థికసాయం అందించాలి. ప్రస్తుత ప్రభుత్వంలో శాలివాహన కార్పొరేషన్ ద్వారా మాకు ఎటువంటి సబ్సిడీ రుణాలు అందడంలేదు, మా కార్పొరేషన్ నిధులు కేటాయించి చేయూతనందించాలి. మా సామాజికవర్గానికి ఒక నామినేటెడ్ ఎమ్మెల్సీ పదవి కేటాయించాలి. శాలివాహనులకు రాజకీయంగా, ఆర్థిక, విద్య,వైద్యపరంగా మీవంతు సహకారం అందించండి.

**సమీప చెరువుల్లో ఉచితంగా మట్టి తీసుకెళ్లేలా చూస్తాం**

జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని బీసీ కులాలు దగాకు గురయ్యాయి. కుమ్మర్ల జీవనోపాధికి ఉపకరించే మట్టిని కూడా వైసీపీ దొంగలు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక శాలివాహనులు సమీప చెరువుల్లో ఉచితంగా మట్టిని తీసుకెళ్లే అవకాశం కల్పిస్తాం. శాలివాహన కార్పొరేషన్ కు దామాషా పద్ధతిని నిధులు కేటాయించి ఆర్థిక స్వావలంబనకు కృషిచేస్తాం. శాలివాహనుల బిడ్డల విద్యాభివృద్ధికి చేయూతనిస్తాం, రాజకీయంగా అవకాశాలు కల్పిస్తాం.



## పార్లమెంటులో వర్గీకరణ బిల్లు పెట్టేలా చూడాలి: ఎంఆర్‌పీఎస్ ప్రతినిధులు

పాలకొల్లు నియోజకవర్గం తూర్పు కాజ వద్ద ఎంఆర్ పిఎస్ ప్రతినిధులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. సమాజంలో అట్టడుగున ఉన్న ఎస్సీ, ఎస్టీలను పైకి తేవాలన్న ఉద్దేశంతో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను పొందుపర్చారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల్లో ఎస్సీల్లో 60 ఉపకులాలు ఉండగా, కేవలం ఒక సామాజికవర్గమే రిజర్వేషన్ ఫలాలను అనుభవిస్తోంది. ఈ నేపథ్యంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోసం గత 29సంవత్సరాలుగా ఎంఆర్‌పీఎస్ పోరాడుతోంది. ఎంఆంర్‌పీఎస్ పోరాట ఫలితంగా 2008లో జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ ఎస్సీ వర్గీకరణకు ఆర్టికల్ 341ను సవరించాలని కేంద్రానికి నివేదిక కూడా సమర్పించింది. ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టేలా మీవంతు సహకారం అందించాలి.

**వర్గీకరణ అంశంలో సామాజిక న్యాయానికి టీడీపీ కట్టుబడి ఉంది.**

ఆంధ్రప్రదేశ్ లో గత 51నెలల జగన్మోహన్ రెడ్డి పాలనలో దళితులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. దళితులకు చెందాల్సిన రూ.28,147 కోట్ల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను జగన్ ప్రభుత్వం దారిమళ్లించింది. తమ హక్కుల కోసం ప్రశ్నించిన డాక్టర్ సుధాకర్, డాక్టర్ అచ్చెన్న లాంటి ఎంతోమందిని వైసీపీ ప్రభుత్వం పొట్టన బెట్టుకుంది. ఎస్సీల సంక్షేమానికి గత ప్రభుత్వంలో అమలుచేసిన 27 పథకాలను జగన్ రద్దుచేశారు.టీడీపీ అధికారంలోకి వచ్చాక జగన్ ప్రభుత్వం రద్దుచేసిన ఎస్సీ సంక్షేమ పథకాలన్నీ పునరుద్దరిస్తాం.ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ విషయంలో మాదిగలు, ఇతర ఉపకులాల సామాజికన్యాయానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉంది.



సంపాదకీయం

చైతన్యరథం

# చెల్లని నోటీసులతో రచ్చచేస్తున్న జగత్ కంత్రీలు!

ప్రజాస్వామ్యాన్ని పెళ్ళగించి మాఫియా పాలనకు బాటలు వేసి అవినీతి బురదలో పొర్లిన వారికి శుభ్రంగా వున్నవాడు నచ్చడట. తతనకంటిన అవినీతి బురదని చంద్రబాబుకి పులిమి దోషిగా నిలబెట్టేందుకు తండ్రి వైఎస్ నుంచి తల్లి విజయమ్మ, తనయుడు జగన్ రెడ్డి వరకు చెయ్యని ప్రయత్నం లేదు. చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టడం,ఆధారాలు లేని ఆరోపణలు చెయ్యడం జగన్ రెడ్డికి, ఆయన ముఠాకి ఒక అలవాటుగా మారింది. అ.ని.శా కోర్టు నుండి సుప్రీం కోర్టు వరకు ఎన్నో కేసులు, సభాసంఘాలు వేసి వేధించాలని చూసినా ఎక్కడా అరోపణలు రుజువు చేయలేకపోయారు. అవినీతి బురద పూయ్యడం జగన్ వారసత్వంగా పుణికి పుచ్చుకున్నారు.ప్రతిపక్షంలో ఉండగా జగన్ రెడ్డి చంద్రబాబు రూ.6లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారని పుస్తకాలు వేసి పంచి పెట్టారు. మరి ఏం సాధించారు? అరు పైసలు అవినీతికూడా నిరూపించ లేకపొయ్యారు. జగన్ రెడ్డి మాటల్లోనూ, చేతల్లోనూ దొంగ బతుకే అని అనేక విషయాల్లో వెల్లడి అయింది. పింక్ డైమండ్ చంద్రబాబు ఇంట్లో ఉందని రచ్చచేసారు. చివరికి ఏమైంది. చంద్రబాబుకు ఐటీ నోటీలు అని, ఎదో జరగబోతుందని కొందరు రచ్చ చేస్తున్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ఏ విధంగా అయినా చంద్రబాబును ఏదో ఒక కేసులో ఇరికించాలన్న లక్ష్యంతో గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి,అక్రమాలు వెతికేందుకు ఏకంగా మంత్రివర్గ ఉపసంఘాన్నే వేశారు. అందులో భాగంగా అమరావతి రాజధాని భూసమీకరణలో ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందంటూ అంటూ నానా యాగీ చేశారు. న్యాయస్థానికి వెళ్లారు. అది న్యాయస్థానంలో నిలబడ లేదు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో స్కామ్ అంటూ హడావుడి చేశారు. అందులోనూ దొరికిందేమీ లేదు. తర్వాత ఏమి దొరక్క ఇన్నర్ రింగ్ రోడ్డులో అక్రమాలు, అవినీతి అంటూ మరో నాటకం అడారు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఆదాయపు పన్నుశాఖ ఐటీ నోటీసుల నెపంతో చంద్రబాబుపై బురద జల్లేందుకు రకరకాల కథనాలు వండివార్చుతున్నారు నిత్యం. ఒక నిర్మాణ సంస్థకు చెందిన కన్సల్టెంట్ చేసిన అరోపణపై ఆదాయపు పన్ను శాఖ గతంలో చంద్రబాబుకు నోటీసులు జారీ చేసింది. ఆ ఆరోపణలకు ఎటువంటి ఆధారాలు లేవని తేలింది, ఆధారాలు లేకుండా కొందరు చేస్తున్న ఆరోపణలకు సమాధానం ఉండదని మరుగుజ్జులు తెలుసుకోవాలి. రాష్ట్రంలో పలు పనులు చేపట్టిన షాపూర్‌జీ పల్లోంజీ సంస్థ నుంచి చంద్రబాబుకు రూ.119 కోట్ల ముడుపులు అందాయంటూ రోజూ కొందరు మరుగుజ్జులు రచ్చ చేస్తున్నారు. ఆధారాలు లేని చెల్లని నోటీసులు ఇచ్చి చంద్రబాబుకు ఎదో జరగ బోతుందని కొందరు సన్నాసులు అరోపణలు చేస్తున్నారు. ఆధారాలు లేని, చెల్లని నోటీసులు చంద్రబాబుని ఏమి పీకలేవని ఐటీ నోటీసులకు చంద్రబాబు సమామాదానం చెప్పాలని ఓండ్ర పెడుతున్న అడ్డగాడిదలు తెలుసుకోవాలి. తాము ఎవరికీ ముడుపులు ఇవ్వలేదని షాపూర్‌జీ పల్లోంజీ సంస్థ స్పష్టం చేసింది. అయినా ఆ సంస్థ ప్రతినిధిగా పేర్కొంటూ,ఒక వ్యక్తి చెప్పారంటూ చంద్రబాబుపై నిత్యం ఆరోపణలు చేస్తున్నారు. తనను నిర్బంధించి, మానసికంగా హింసించి వాంగ్మూలంపై సంతకం చేయించుకున్నారని అప్పుడే వ్యక్తి అప్పుడే అధికారికంగా ఫిర్యాదు చేసిన విషయం విదితమే. అంతేకాదు ఇదే అంశంపై ఐటీశాఖ 2022లో ఇచ్చిన నోటీసుకు చంద్రబాబు అప్పుడే సమాధానం చెప్పిన విషయం ఐటీ నోటీసులు అంటూ వాగుతున్న అడ్డగాడిదలు తెలుసుకోవాలి.

ఎన్నికలు వస్తున్నాయని ఇప్పుడు ఐటీ శాఖ తాజాగా మరోమారు నోటీసుల పేరిట హడావుడి మొదలు పెట్టింది. ఇది కూడా ముఖ్యమంత్రి జగన్ విన్నపం మేరకు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతోనే ఐటీ శాఖ చంద్రబాబుకు తాజా నోటీసులు జారీ చేసినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. భయభ్రాంతులకు గురి చేసి, మానసిక ఒత్తిడి మధ్య తీసుకున్న వాంగ్మూలాలు చెల్లుబాటు కావని 1995లో దీప్‌చంద్ అండ్ కంపెనీ వర్సెస్ ఏసీఐటీ కేసులో ఐటీ అప్పిలేట్ ట్రిబ్యునల్ తేల్చింది. 2002లో జగుస్టే తాండలే కేసులోనూ ఐటీ అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు పుణే బెంచ్ ఇదే తీర్పు ఇచ్చింది. 1986లో బాంబే హైకోర్టు కూడా అర్.అర్.గవిట్ వర్సెస్ షేర్‌బానూ హసన్ దయా కేసులో ఇదే చెప్పింది. క్లయింట్‌లపై మానసిక ఒత్తిడి చేసి, తీసుకున్న పొంతనలేని స్టేట్‌మెంట్‌లు చెల్లుబాటు కావని బాంబే హైకోర్టు పేర్కొంది.మొత్తం మీద మనోజ్ వాసుదేవ్ ఇచ్చిన వాంగ్మూలం కూడా ఇదే కోవలోకి వస్తుంది. తనపై తీవ్రమైన ఒత్తిడి తెచ్చి తప్పుడు వాంగ్మూలంపై సంతకాలు చేయించుకున్నట్లు అయన ఎప్పుడో తేల్చారు. అయినప్పటికీ ఐటీశాఖ పట్టించుకోకుండా ముఖ్యమంత్రి జగన్ వేడుకోళ్ళ మేరకు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతోనే ఐటీ శాఖ చంద్రబాబుకు తాజా నోటీసులు ఇచ్చినట్లు అర్థం అవుతుంది.చంద్రబాబు హయాంలో ఏపీలో పలు పనులు చేపట్టిన షాపూర్‌జీ పల్లోంజి కంపెనీయే ముడుపులు చెల్లించిందన్నది ఐటీ శాఖ ఆరోపణ.మరి ముడుపులు పై ఆధారాలు ఏవి?ఆ సంస్థ సమర్పించిన ఆదాయపు పన్ను రిటర్నులను ఐటీ శాఖ ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయకుండా ఆమోదించింది. ఒకవేళ వారి ఖాతాల నుంచి ఏవైనా లెక్కల్లోకి రాని, చూపించని అక్రమ చెల్లింపులు ఉంటే అక్కడే పట్టుకుని ఉండే వారు.కానీ అలా జరగలేదని నాలుగేళ్ల తర్వాత షాపూర్ జీ పల్లోంజీ నుంచి ముడుపులు అందాయంటూ చంద్రబాబుకు నోటీసులు ఇవ్వడం సిగ్గుచేటు. ఇప్పుడు జగన్‌రెడ్డి లాబీయింగ్‌తో అదే కేసులో మళ్లీ మరొక నోటీసు జారీ చేసింది. నాలుగున్నర ఏళ్లు జగన్ సీఎంగా ఉండి తాను గతంలో చేసిన ఆరోపణల్లో ఒక్కదానిని కూడా ఇంతవరకూ నిరూపించలేకపోయారు. ఎన్నికలు వస్తున్నాయని ఇప్పుడు జగత్ కంత్రిలు హడావుడి మొదలుపెట్టారు. పాలనలో అట్టర్ ఫ్లాప్ అయిన జగన్ రెడ్డి ప్రజల ముందుకు వెళ్లలేక,ప్రజలకు తాను ఎం చేసానో చెప్పుకోలేక చంద్రబాబు పై ఎదో విధంగా ఆరోపణలు చేసి డ్యామేజీ చెయ్యాలని చూస్తున్నారు.

తాము పీకల్లోతు అవినీతి బురదలో కూరుకు పోయి కోర్టులు చుట్టూ తిరుగుతున్నారు. కాబటి ఎదుటి వారిని మాత్రం ఎందుకు వదిలి పెట్టాలన్న దురుద్దేశ్యం తో తమని తాము రక్షించుకోవడానికి చంద్రబాబుకు ఐటీ నోటీసులు అంటూ అబద్దాలకు తెగబడ్డారు. రాజకీయ ప్రత్యర్థి అయిన చంద్రబాబుని అవినీతి పరుడుగా చిత్రించడం కోసం గతంలో కూడా ఆధారాలు లేని కేసులు వేసి హైకోర్టు,సుప్రీం కోర్టులతో అక్షింతలు వేయించుకొన్న వాస్తవాలు గుర్తించాలి. వైఎస్ రాజశేఖర రెడ్డి అధికారంలోకి వచ్చాక చంద్రబాబుపై 26 కమీషన్లు వేయించారు. ఎందులోనూ అక్రమాలు జరిగినట్లు నిరూపితం కాలేదు. వైఎస్ రాజశేఖరరెడ్డి అధికారంలోకి వచ్చాక చంద్రబాబు హయాంలో జరిగిన అన్నీ విషయాల పై లెక్కలేనన్ని విచారణలు జరిపించారు.అనేక అంశాల్లో చంద్రబాబును ఇబ్బంది పెట్టడానికి చేసిన ప్రయత్నాలు ఏవి ఫలించలేదు.వారి శ్రమ వృదా ప్రయాసగా మిగిలింది తప్ప సాధించింది ఏమీలేదు.తరువాత చంద్రబాబు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని దీనిపై సిబిఐ దర్యాప్తు జరపాలని 2011 అక్టోబర్ 17న వైఎస్ విజయమ్మ హైకోర్టులో పిటీషన్ వేశారు. చంద్రబాబుపై వైఎస్ విజయమ్మ వేసిన కేసును 2012 జులై 23 కొట్టి వేస్తూ రాజకీయ కక్ష సాధింపుకు న్యాయస్థానాలను వేధిక చేయలేము. మకిల అంటిన చేతులతో కేసులు వేస్తారా? అని హైకోర్టు మందలించడం జరిగింది. చంద్రబాబు ఆస్తులపై రాష్ట్ర హైకోర్టులో వేసిన పిటీషన్‌ను మరో హైకోర్టుకు బదిలీ చెయ్యాలంటు వైఎస్ విజయమ్మ సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేస్తే దానిని కొట్టి వేస్తూ ప్రతిష్టాత్మక అంధ్రప్రదేశ్ హైకోర్టుపై బురద జల్లే ప్రయత్నం చేయవద్దు. పిటీషన్ ఉపసంహరించుకొంటారా? ఉత్తర్వులు ఇవ్వమంటారా? న్యాయవ్యవస్థ విశ్వసనీయతనే ప్రశ్నిస్తారా? హైకోర్టు తీవ్రంగా అక్షింతలు వేసిన విషయాన్నిచంద్రబాబుపై అరోపణలు చేస్తున్న అడ్డగాడిదలు తెలుసుకోవాలి.

తండ్రి తంత్రాన్ని, కొడుకు కుతంత్రాన్ని, ముడుపుల తతంగాన్ని కళ్ళకు కట్టే చిత్ర, విచిత్ర మైన అంశాలను ఎన్నిందినో వెలికి తీసి పదకొండు చార్జి షీట్లు వేసింది సీబీఐ, ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) 6 చార్జి షీట్లు వేసింది. ప్రాథమిక విచారణలో రూ.43 వేల కోట్లు ప్రజాధనం దోపిడి అయినట్లు నిగ్గు తేల్చింది సీబీఐ, వేలకోట్ల ఆస్తులు జప్తు చేసింది సీబీఐ. మొదట్లో జగన్ వంటి ఆర్థిక నేరగాళ్లకు బెయిల్ ఇస్తే దోపిడీకి లైసెన్సు ఇచ్చినట్లేనని సర్వోన్నత న్యాయస్థానికి చెప్పింది సీబీఐ, ఇన్ని కోణాలున్నఇలాంటి కేసును నేను చూడటం నా సర్వీసులో మొదటి సారి అని మాజీ సీబీఐ డైరెక్టర్ ఏపిసింగ్ వ్యాఖ్యానించారు.ఇంత తక్కువ సమయంలో ఇన్ని వేలకోట్లు ఎలా సంపాదించారు అని సుప్రీం కోర్టు న్యాయమూర్తులు ప్రశ్నించారు. జనాన్ని కొట్టి జగన్‌కి దోచి పెట్టడమే లక్ష్యంగా సాగిన వైఎస్ పరిపాలన నిలువెల్లా అవినీతి మయం అని కాగ్ నివేదికలు అద్దం పట్టాయి. ప్రతి శుక్రవారం కోర్టుకు రావాలన్న సిబిఐ కోర్టు ఆదేశాలను కూడా ధిక్కరించి నాలుగున్నరేళ్లుగా సాకులు చెబుతూ తప్పించుకొంటున్నారు. జగన్ అర్థిక నేరాలకు సంభందించి అతని అఫిడవిట్ అద్దం పడుతుంది. సీబీఐ, ఈడీ 17 చార్జి షీట్లలో 31 కేసులు ఆయన నేరచరిత్రే. 47 పేజీల అఫిడవిట్‌లో 18 పేజీలు ఆర్థికనేరాలే. 108 వ్యక్తులు, 100కు పైగా కంపెనీలు, నలుగురు మంత్రులు, 10 మంది ఐఏఎస్ అధికారులు, 5గురు ఉన్నతాధికారుల గూడు పుఠాణితో జరిగిన దేశంలోనే అతి పెద్ద కుంభకోణం ఇది. జగన్ అవినీతి కేసులపై దేశ, విదేశాల్లో చర్చోప చర్చలు జరిగాయి.కావునా ఐటీ నోటీసులుపై చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్న అడ్డగాడిదలు జగన్ రెడ్డి సీబీఐ– ఈడీ కేసులు పై సమాధానం చెప్పాలి.

# చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు: మాజీ మంత్రి కోండ్రు



రాజాం (చైతన్యరథం): బాబు షూరిటీ–భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంను రాజాం బాబా నగర్ కాలనీలో మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ గురువారం నాడు నిర్వహించారు.వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల్ని ఎండగట్టేందుకు 45 రోజులపాటు బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకి గ్యారెంటీ పేరుతో సరికొత్త కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడు తలపెట్టిన ఈ కార్యక్రమానికి ప్రజా చైతన్యం తీసుకురావడంతో పాటు.తెదేపా అధికారంలోకి వస్తే ప్రజలకు అందజేసే పథకాలపై వారికి భరోసా ఇచ్చేవిధంగా ఇంటింటికీవెళ్లి కరపత్రాలను కోండ్రు మురళీమోహన్ అందజేసి వారికి భరోసాను కల్పించారు.రాష్ట్రంలో సంక్షేమ పథకాలు పుట్టిందే తెలుగుదేశంతో అనే విషయాన్ని గుర్తు చేశారు.రాష్ట్రంలో ప్రజలను సీఎం జగన్ మోహన్ రెడ్డి అమలు కాని హామీలు.మోసకారి మాటలతో ప్రజలను నట్టేట ముంచారని కోండ్రు దుయ్యబట్టారు.

సీఎం తన అనాలోచిత నిర్ణయాలతో నియంత పాలనను కొనసాగిస్తున్నారన్నారు.వైసీపీ ప్రభుత్వం పాలనలో రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం రంగం అభివృద్ధి చెందకపోవడం మరియు మౌలిక సదుపాయాలు లేని రాష్ట్రంగా అంధ్రప్రదేశ్ ను తయారుచేశారని వ్యాఖ్యానించారు. వైసీపీ ప్రభుత్వం పాలనలో నిరుద్యోగ యువతీ యువకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వైసీపీ పాలనలో రాష్ట్రం గాడితప్పిందన్నారు. అడ్డగోలుగా నిత్యావసర ధరలు.ఇసుకమాఫియా, రాష్ట్రంలో తీవ్రమైన తాగునీటి సమస్య, రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.చంద్రబాబు చేపట్టిన అర్థిక సంస్కరణలు విద్యుత్ సంస్కరణలు దేశానికి నూతన మార్గ నిర్దేశనం చెయ్యటమే కాకుండా చంద్రబాబు నోట ముందుగా వచ్చిన సంపద సృష్టి అన్న పదం రాజకీయ నేతలనే కాదు ఆర్థికవేత్తలను.పారిశ్రామికవేత్తలను సైతం ఆకర్షించచిందన్నారు. రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాక.స్వయం ఉపాధికి ప్రభుత్వం నుంచి సహకారం అందక రాష్ట్ర భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు.ఉపాధి.ఉద్యోగాలు లేక రాష్ట్రంలో గత మూడేళ్లలో 21,575 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి చెప్పడాన్ని కోండ్రు గుర్తుచేశారు.తెలుగుదేశం పార్టీ హయాంలో పరిశ్రమల ద్వారా 5.13 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు.కానీ నాలుగేళ్ల వైసీపీ పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం కమీషన్ల కక్కుర్తితో 17 లక్షల కోట్ల పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరిమేసి 34 లక్షల మంది యువత ఉపాధికి గండి కొట్టారని అగ్రహం వ్యక్తం చేశారు.అమరావతి నిర్మాణంతో 15 లక్షల ఉద్యోగాల కల్పనకు శ్రీకారం చుడితే జగన్ రెడ్డి అమరావతిని సైతం నిర్వీర్యం చేశారన్నారు.టీడీపీ హయాంలో 2 సార్లు డీఎస్సీ నిర్వహించి 18 వేల ఉద్యోగాలిచ్చామన్నారు. కానీ ప్రతి ఏటా మెగా డీఎస్సీ నిర్వహిస్తామన్న జగన్ రెడ్డి ఒక్క టీచర్ ఉద్యోగం భర్తీ చేయలేదన్నారు.ఐటి అభివృద్ధితో 34 వేల ఉద్యోగాలు.స్కిల్ డెవలప్ మెంట్ ద్వారా 64,000 ఉద్యోగాలిచ్చామని జగన్ రెడ్డి ఐటీ



కంపెనీలు తరిమేసి అక్రమ కేసులతో స్కిల్ డెవలప్మెంట్ ని నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు.నిరుద్యోగ యువతకు ప్రభుత్వ పనుల్లో కాంట్రాక్టులు ఇస్తానన్న జగన్ రెడ్డి ఎన్ని కాంట్రాక్టులిచ్చారని ఎంతమందిని కాంట్రాక్టర్లుగా తయారు చేశారని నిలదీశారు.చంద్రబాబు నాయుడు ప్రతినెల 6 లక్షల మంది నిరుద్యోగ యువతకు రెండువేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తే జగన్ రెడ్డి దాన్ని రద్దు చేశారని.ఎస్సీ.ఎస్టీ.బీసీ. మైనార్టీ.కాపు కార్పోరేషన్ల యువతకు సబ్సిడీ బ్యాంకు రుణాలతో స్వయం ఉపాధి కల్పిస్తే జగన్ రెడ్డి రద్దు చేసి నిరుద్యోగుల పొట్ట కొట్టారని ఘాటుగా విమర్శించారు. మళ్లీ చంద్రబాబు అధికారంలోకి వస్తేనే రాష్ట్ర సంక్షేమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజాం టౌన్ అధ్యక్షులు నంది సూర్య ప్రకాష్,తేదేపా సీనియర్ నేత పొట్నా చిట్టిబాబు, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ టంకాల కన్నం నాయుడు, టౌన్ ప్రధాన కార్యదర్శి శాసపు రమేష్ కుమార్, యూనిట్ ఇంచార్జి పి.సత్యంనాయుడు, 24వార్డుల నాయకులు, బూత్ ఇంచార్జిలు, వార్డ్ ఇంచార్జిలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వం ఉంది పాలించడానికా.. అందరిపై దాడులు చేయడానికా?

## వైసీపీ అరాచకాలపై టీడీపీ పోరాటం ఆగదు: పంచుమర్తి

అమరావతి (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం ఉంది పాలించడానికా.. లేక ముప్పొద్దులా అందరిపై దాడులు చేయడానికా అని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ధ్వజమెత్తారు. గురువారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ....జగన్ రెడ్డి పాలనలో పౌర హక్కుల సంగతి దేవుడెరుగు, మానవ హక్కులు కూడా కాలరాస్తున్నారన్నారు. న్యాయవ్యవస్థ, ఎన్నికల కమిషన్ పై దాడి చేశారు. శాసన మండలిలో ఏకంగా మండలి చైర్మన్ పై వైసీపీ మంత్రులే దాడికి యత్నించారు. నాలుగేళ్ల నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీలపై దాడులు, దౌర్జన్యాలు, అఘాయిత్యాలు నిత్యకృత్యమయ్యాయి. వైసీపీ పాలనలో ప్రజలు జీవచ్ఛవాల్లాగా బ్రతుకుతున్నారు తప్ప ఎవరికి ప్రశాంతత లేదు. ప్రజలు ఇలా ఉంటే జగన్ రెడ్డికి పైశాచిక ఆనందమా? 70 పేజీల జగన్ ఎన్నికల అఫిడవిట్‌లో 30 పేజీలు ఆయన కేసుల గురించే. జగన్ పై లెక్కలేనన్ని ఐపీసీ సెక్షన్లు ఉన్నా పాదయాత్రకు చంద్రబాబు నాయుడు సెక్యూరిటీ కల్పించారు. కరుడు గట్టిన నేరస్థుడు జగన్ రెడ్డి, ఒక్క చాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజల్ని హింసిస్తున్నారు. వైసీపీ అరాచక పాలన నుంచి రాష్ట్ర ప్రజలకు కాపాడేందుకు లోకేష్ పాదయాత్ర చేస్తున్నారు. జగన్ రెడ్డి పాలన వల్ల అనుభవిస్తున్న



బాధలు, కష్టాలు లోకేశ్ కి ప్రజలు చెప్పుకుంటున్నారు. మరో వైపు వైసీపీ ఎమ్మెల్యేలే జగన్ రెడ్డి పాలన నచ్చక తిరుగుబాటు చేస్తున్నారు. ఇవన్నీ తట్టుకోలేకే యువగళం వాలంటీర్లపై దాడులు చేయించారు. పాదయాత్ర రూట్ మ్యాప్ 24 గంటల ముందే పోలీసులకు ఇస్తారు కానీ వాలంటీర్లపై వైసీపీ గూండాలు ఎలా దాడి చేశారు? దాడికి గురైన వాలంటీర్లను అర్ధరాత్రి తీసుకెళ్లి అనేక ప్రాంతాలు తిప్పి కొడతారా? పైశాచిక ఆనందం ఇచ్చేది పోలీసులైతే, పైశాచిక ఆనందం పొందేది జగన్ రెడ్డి. దాడులు చేయటం కాదు, చేతనైతే రాష్ట్రానికి ఉపయోగపడే పనులు చేయండి. ఎన్ని దాడులు చేసినా టీడీపీ భయపడదు, పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్లు తప్ప అన్న శ్రీశ్రీ మాటలు టీడీపీ నరాల్లో ఇంకిపోయింది. జగన్ రెడ్డి బెదిరింపులకు భయపడేది లేదు, పోరాటం చేస్తాం. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఒక్క సీటు కూడా రాదని పంచుమర్తి అనురాధ అన్నారు.

# ఓట్ల నమోదు, తొలగింపులపై సరైన వివరాలు లేకుండా దరఖాస్తులు

- బూత్ నెంబర్, బీఎల్వోల సమాచారం లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఫామ్-6, ఫామ్-8 దరఖాస్తులు
- కేవలం చిరునామాతో ఓటుకు దరఖాస్తు చేస్తే, సదరు ఓటర్ ఎక్కడున్నాడో ఎలా తెలుస్తుంది?
- ఇవన్నీ దొంగఓట్ల నమోదులో భాగమనే అనుమానం కలుగుతోంది
- ప్రభుత్వం కావాలనే ఒక పథకం ప్రకారం దురుద్దేశంతో ఇవన్నీ చేస్తోంది
- టీడీపీ హెచ్ఆర్‌డీ విభాగం చైర్మన్ బూర్ల రామాంజనేయులు విమర్శలు

అమరావతి (చైతన్యరథం): ఓట్ల నమోదు, తొలగింపులకు సంబంధించి బూత్‌ల సమాచారం, బీఎల్వోల వివరాలు ప్రతిపక్ష పార్టీలకు ఇవ్వకుండా ప్రభుత్వం పథకం ప్రకారం దురుద్దేశంతో వ్యవహరిస్తోందని టీడీపీ హెచ్ఆర్‌డీ విభాగం చైర్మన్ బీ రామాంజనేయులు ఆరోపించారు. రాష్ట్రంలో జరుగుతున్న ఓటర్ల జాబితా పరిశీలనలో భాగంగా కొత్తగా నమోదయ్యే ఓటర్లు, ఓటు బదిలీలకు సంబంధించిన కచ్చితమైన వివరాలు ప్రతిపక్ష పార్టీలకు తెలియనీయకుండా అధికార పార్టీ కుట్రపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఓటర్ల నుంచి వచ్చే ఫామ్-6, ఫామ్-7, ఫామ్-8, ఫామ్-9 దరఖాస్తుల సమాచారం దాస్తోందన్నారు. బీఎల్వోల వివరాలు, బూత్ నెంబర్లు తెలియచేయడం లేదన్నారు. బూత్ నెంబర్లు, బీఎల్వోల సమాచారం లేకుండా కేవలం ఇంటి చిరునామాలతో కూడిన దరఖాస్తులపై ప్రతిపక్షపార్టీలు ఎలా విచారించగలవు? కొత్తగా ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకునే యువ ఓటర్ల సమాచారం తెలిస్తే, మరీ ముఖ్యంగా బూత్ లవారీ సమాచారం తెలిస్తే ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులు సదరు ఓటర్లు ఆయా బూత్ లలో ఉన్నారో లేదో తెలుసుకోవచ్చు. రాజకీయపార్టీలకు వీఆర్వోలు ఇచ్చే ఓటర్ల జాబితాల్లో ఫామ్-6 దరఖాస్తుల్లో ఏ బూత్ నుంచి, ఏ బీఎల్వో ద్వారా కొత్తగా ఓటు కోసం దరఖాస్తు చేసుకున్నారనే సమాచారం ఇవ్వడం లేదు. క్షేత్రస్థాయిలో నివాసమున్నారో లేదో తెలియకుండా తప్పుడు సమాచారంతో ఓటుకు దరఖాస్తు చేసుకుంటే, దానిపై అభ్యంతరం వ్యక్తం చేసి, ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు. కేవలం ఇంటి చిరునామాతో ఓటుకు దరఖాస్తు చేసుకున్నారని చెప్పి 400మంది పేర్లు ఒక మండలంలో ఇస్తే వారంతా ఏ బూత్‌లలో ఎక్కడున్నారో, ఏ బీఎల్వోను కలిస్తే వారి సమాచారం వస్తుందో ఎలా తెలుస్తుంది. రాజకీయ పార్టీలను ఇబ్బంది పెట్టేలా ఇలాంటి పనులు ఎందుకు చేస్తున్నారో ఎన్నికల అధికారులు స్పష్టం చేయాలి.

ప్రభుత్వానికి ఎలాంటి దురుద్దేశం లేకపోతే, బీఎల్వోల వివరాలు ఎందుకు రాజకీయ పార్టీలకు ఇవ్వడంలేదు? కొత్తగా నమోదయ్యే ఓటర్లు ఏ బూత్‌ల పరిధిలో ఉన్నారో తెలియకుండా, వారు ఎవరు...ఎక్కడి వారు...వారి అర్హతలేమిటనే వివరాలు ఎలా తెలుస్తాయి? కొన్నిచోట్ల బీఎల్వోలకు కూడా వారి సమాచారం తెలియకుండా అధికార పార్టీ వారు ఎందుకు దాస్తున్నారు? ఈ వ్యవహారమంతా గమనిస్తే ఓటుహక్కు కల్పించాలని కోరుతూ చేసుకునే దరఖాస్తులు సరైనవి కావనే అనుమానం రాదా అని రామాంజనేయులు ప్రశ్నించారు.

### ఓట్ల బదిలీకి సంబంధించిన సమాచారం కూడా దాస్తున్నారు

ఇప్పటికైనా బూత్ నంబర్ల వారీగా, బీఎల్వోల పేర్లు, నంబర్లతో కూడిన ఫామ్-6, ఇతర జాబితాలు ఇచ్చేలా చూడాలని ఎన్నికల సంఘానికి సూచిస్తున్నాం. ప్రతిపక్ష పార్టీలకు సరైన సమాచారం ఇవ్వకుండా గంపగుత్తగా ఇచ్చే ఓటర్ల వివరాలు పరిశీలించడం సాధ్యంకాదు. ఇదే పద్ధతి అనుసరిస్తే కచ్చితంగా ప్రభుత్వం దురుద్దేశంతోనే చేస్తున్నట్టు భావించాల్సి వస్తుంది. బూత్ నెంబర్, బీఎల్వో పేరు ఉంటే ఫామ్ - 6 దరఖాస్తుదారుని వివరాలు తేలిగ్గా తెలుసుకోవచ్చు. ఫామ్ -8 (ఓటు బదిలీ దరఖాస్తు) లో కూడా ఏ బూత్ నుంచి ఏ బూత్ కు ఓటు మార్చుకుంటున్నారనే వివరాలు చెప్పడంలేదు. కేవలం చిరునామాలిచ్చి సరిపెడుతున్నారు. ఓట్ల తొలగింపు దరఖాస్తుల (ఫామ్ -7) విషయంలోనూ సరైన సమాచారం లేకుండా దరఖాస్తులు ఇస్తున్నారు. కొత్తగా నమోదయ్యే ఓటర్ వివరాలను బీఎల్వోలు సేకరించే సందర్భంలో ఫామ్-6 దరఖాస్తుపై బూత్ నంబర్ వేయడం లేదు.

ఈ చర్యలన్నీ గమనిస్తే ప్రభుత్వం దొంగఓట్లు చేర్చడం, టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగించ డంపై ఎక్కువగా దృష్టిపెట్టినట్టు అర్థమవుతోంది. ఒక పథకం ప్రకారం కావాలనే ప్రతిపక్షాలను ఇబ్బందులకు గురిచేస్తూ, తాము అనుకున్నవిధంగా అధికారపార్టీ



వారు వ్యవహరిస్తున్నారు. తాము లేవనెత్తిన అంశాలపై ఎన్నికల సంఘం తక్షణమే దృష్టి పెట్టి, క్షేత్రస్థాయిలో తప్పిదాలు జరక్కుండా చూడాలని రామాంజనేయులు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా కోటి 60 లక్షల ఇళ్లుంటే, 3 కోట్ల 99లక్షల 88వేల ఓట్లున్నాయి. 45,951 మంది బీఎల్వోలు ఉన్నారు. ఒక నియోజకవర్గంలో దాదాపు 300 మంది బీఎల్వోలు ఉంటారు. వారి పేర్లు, ఫోన్ నంబర్లు ఇవ్వకుండా, ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులు వారితో సంప్రదించడం ఎలా సాధ్యమవుతుంది? ఓటర్ల జాబితా పరిశీలన, ఓటర్ల వివరాలు ప్రతిపక్ష పార్టీలకు తెలియకుండా చేసి, తాము అనుకున్న విధంగా పథకం ప్రకారం ఎన్నికల్లో గట్టెక్కాలన్న దురుద్దేశంతోనే అధికారపార్టీ ఇలా వ్యవహరిస్తోందని రామాంజనేయులు ఆరోపించారు.

# ఈ శతాబ్దం.. ఆసియా శకం: మోదీ

జకార్తా: ఈ శతాబ్దం.. ఆసియా శకమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కొవిడ్ అనంతర ప్రపంచాన్ని నిర్మించాలని పిలుపునిస్తూ.. స్వేచ్ఛాయుత ఇండో- పసిఫిక్ పురోగతి, 'గ్లోబల్ సౌత్' గొంతుకను పెంచడం అందరి ఉమ్మడి ప్రయోజనాల కోసమే నని వ్యాఖ్యానించారు. గురువారం ఇండోనేషియా రాజధాని జకార్తాలో నిర్వ



హించిన ఆసియాన్- భారత్ సదస్సు తోపాటు తూర్పు ఆసియా సదస్సులో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. ఆసియాన్ సదస్సును ఉద్దేశించి మాట్లా డుతూ.. ప్రపంచ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నందున 10 దేశాల ఆసియాన్ కూటమిని వృద్ధికి కేంద్రంగా అభివర్ణించారు. భారత్ 'ఇండో-పసిఫిక్ ఇనిషియేటివ్ లో ఆసియాన్ ప్రముఖ స్థానాన్ని కలిగి ఉందన్నారు. భారత్ 'యాక్ట్ ఈస్ట్ పాలసీ'కి మూల స్తంభంగా పేర్కొన్నారు. ఇండో- పసిఫిక్‌పై ఆసియాన్ వైఖరికి పూర్తి మద్దతు ఇస్తున్నట్లు పునరుద్ఘాటించారు. స్వేచ్ఛాయుతమైన ఇండో-పసిఫిక్ ప్రాంతం కోసం, దక్షిణాది దేశాల గళాన్ని మరింత గట్టిగా వినిపించడంలో అన్ని పక్షాలకు ఉమ్మడి ప్రయోజనాలు ఉన్నాయన్నారు. అంతర్జాతీయ చట్టాలకు సంపూర్ణంగా కట్టుబడి ఉండటం తప్పనిసరి అని తెలిపారు. అన్ని దేశాల ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమాధికారాలను బలో పేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కట్టు బడి ఉండాలని, ఉమ్మడిగా కృషి చేయా లని చెప్పారు. గతంలో తాను చెప్పిన ట్లుగా ఇది యుద్ధాలు చేసే కాలం కాద న్నారు. సమస్యలను పరిష్కరించుకో వడానికి చర్చలు, దౌత్యం మాత్రమే మార్గమని తెలిపారు. అన్ని దేశాల సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమ గ్రతను బలోపేతం చేయడానికి ఉమ్మడి కార్యాచరణ అవసర మని 'తూర్పు ఆసియా సదస్సు'లో ప్రధాని మోదీ పేర్కొన్నారు. దక్షిణ చైనా సముద్రానికి సంబంధించిన ప్రవర్తనా నియమావళి ప్రభావవంతంగా ఉండటంతోపాటు సముద్ర చట్టంపై ఐరాస కన్వెన్షన్‌కు అనుగుణంగా ఉండాలని భారత్ విశ్వసిస్తోందన్నారు. దక్షిణ చైనా సముద్రంలో పెరుగుతోన్న డ్రాగన్ ఉనికితోపాటు ఇటీవల విడుదల చేసిన చైనా పటంలో ఈ సముద్రం తమదేనని ప్రకటించడంపై విమర్శలు వెల్లువెత్తుతోన్న తరుణంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అన్ని దేశాల ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమాధికారాలు పటిష్టమయ్యేందుకు ఉమ్మడి కృషి అవసరమని చెప్పారు. సరిహద్దుల్లోని దేశాల భూభాగాలను కలుపుతూ చైనా ఇటీవల విడుదల చేసిన మ్యాపును భారత దేశంతోపాటు జపాన్, ఇండోనేషియా, మలేసియా, ఫిలిప్పైన్స్, వియత్నాం, తైవాన్ వ్యతిరేకించాయి.

# రాష్ట్రంలో సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలి: శ్రీరాం తాతయ్య



జగ్గయ్యపేట (చైతన్యరథం): "బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య జగ్గయ్యపేట పట్టణంలో 5వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారన్నారు. రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ,సూర్యదేవర రాంప్రసాద్, మొగిలి శ్రీనివాసరావు, గొట్టే నాగరాజు, ఇర్రి నరసింహారావు,పేరం సైదేశ్వరరావు, నకిరకంటి వెంకట్, వేదులాపురి సైదా, గునుగు భాస్కరరావు, దివి ఈశ్వరరావు, షేక్ అక్బర్, షేక్ షరీఫ్, ఈమని చిట్టి, పితాని శ్రీనాథ్, షేక్ ఇంతియాజ్, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మామిల్లపల్లి సత్యన్నారాయణ,కోణాల శేఖర్, షేక్ మౌలాలి, కొండా లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండగిరిలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం

## - మహాశక్తి పథకాలను వివరించిన మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు



ఆదోని (చైతన్యరథం) : మండగిరిలోని 20వ వార్డులో క్లస్టర్ నంబర్ 8, యూనిట్ నెంబర్ 33లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రజా వేదిక కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు, టీడీపీ ఇంచార్జ్ మీనాక్షి నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..'మహాశక్తి' పేరుతో ప్రకటించిన పథకం ద్వారా మహిళా సాధికారత చేకూర్చడం, తల్లికి వందనం కింద బిడ్డలను చదివించేందుకు ఒక్కొక్కరికి రూ.15,000 ఇవ్వనున్నాము. ఆడబిడ్డ నిధి ద్వారా 18 పైబడి 60 సంవత్సరాలలోపు వయసున్న ప్రతి మహిళకు నెలకు రూ.1,500 ఆర్థిక సహాయం చేయనున్నాము. ఆడపడుచులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించనున్నాము. పెరిగిన వంట గ్యాస్ ధరల భారం తగ్గించడానికి ప్రతి ఇంటికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తామని ఇప్పటికే ప్రకటించిన పార్టీ అధినేత.. తాజాగా అవసరమైతే నాలుగో సిలిండర్‌ను కూడా అందిస్తామని హామీ ఇచ్చారు. పైవాటితో పాటు సాగు భారమై రైతన్నలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని.. వారికి అండగా ఉండేందుకు సంవత్సరానికి రూ.20వేల ఆర్థిక సహాయం చేస్తామని, యువగళం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు నెలకు రూ.3,000 ఆర్థిక సహాయం, 5ఏళ్లలో రూ.20 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం, ఇంటింటికీ ఉచితంగా రక్షిత తాగునీటి కుళాయి కల్పించనున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు శ్రీనివాస్ ఆచారి, రంగస్వామి నాయుడు, చాంద్ భాషా, బుద్ధారెడ్డి, లక్ష్మీనారాయణ, రవి, ఈరన్న, రాందాస్, సురేంద్ర, చాకలి మల్లప్ప, వలి భాష, నూర్ అహ్మద్, తిక్కన్న, క్లస్టర్ యూనిట్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# దళిత విద్యార్థుల బడులంటే ఈ ప్రభుత్వానికి ఎందుకింత చులకన

## - విద్యార్థుల అవస్థల మీద పోలంరెడ్డి దినేష్ రెడ్డి మరో సెల్ఫీ ఛాలెంజ్



గంగాపట్నం (చైతన్యరథం): ఇందుకూరుపేట మండలం గంగాపట్నం పంచాయితీ కాలువమూల కండ్రిగ లో ప్రతీ అడుగు ప్రజలకోసం కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి పాల్గొన్నారు. దళిత కాలనీలో విద్యార్థులు భవనం లేక చిన్న వసారలో చదువుకుంటున్నారు. ఈ దుస్థితికి కారణం ప్రభుత్వం చేతకాని తనం ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డికి దళిత విద్యార్థుల పట్ల ఉన్న చిన్న చూపే కారణమని పోలంరెడ్డి దినేష్ రెడ్డి తెలిపారు. నాడు- నేడులో బిల్డింగ్ కడుతామని చెప్పి నాలుగేళ్లుగా బిల్డింగ్ పూర్తి చేయలేక పోవడం ప్రసన్న కుమార్ రెడ్డికి దళితుల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో తెలుస్తుందని, ఇప్పటికైనా బిల్డింగ్ నిర్మాణం పూర్తి చేసి విద్యార్థులను ఆదుకోవాలని ప్రసన్న కుమార్ రెడ్డికి సెల్ఫీ ఛాలెంజ్ చేశారు.

# రాబోయే ఎన్నికల్లో సైకిల్‌గుర్తుకు ఓటు వేయాలి : భూపేష్‌రెడ్డి

## - టీడీపీలోకి చేరిన 15 కుటుంబాలు



తిరుపాలుదిన్నె (చైతన్యరథం) : రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ చదిపిరాళ్ళ భూపేష్‌రెడ్డి కోరడం జరిగింది. పెద్ద ముడియం మండలం తిరుపాలుదిన్నె గ్రామంలో పర్యటించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి, భూపేష్రెడ్డి 15 కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. పార్టీలో చేరిన వారు జయ రామచంద్రారెడ్డి,జనార్దన్ రెడ్డి, బుడ్డే సాహెబ్,నన్నే సాహెబ్, ఉలవల శ్రీనివాసులు రెడ్డి, హుస్సేన్ భాష, మిన్నెళ్ల బాషా, ఆఫ్రిది, దస్తగిరి, గుండు మిన్నెల, హుస్సేన్ భాష,అక్బర్ బాషా,తదితర కుటుంబాలు పార్టీలో చేరడం జరిగింది. భూపేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సైనికుల లాగా పని చేయాలన్నారు ప్రతి కార్యకర్తకు నాయకుడుగా కాకుండా సేవకుడిగా పని చేస్తానన్నారు. చంద్రబాబు ప్రవేశ పెట్టిన భవిష్యత్తుకు గ్యారంటీ ద్వారా మినీ మేనిఫెస్టోలోని అంశాలను వివరించడం జరిగింది. అలాగే ఒక్క ఛాన్స్ అంటూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డిని గద్దె దింపాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, పెద్ద ముడియం మండల టీడీపీ నాయకులు,కార్యకర్తలు, దేవగుడి అభిమానులు పాల్గొనడం జరిగింది.

# నరరూప రాక్షసుడు జగన్ : టీడీపీ నేతలు



- జగనాసుర రక్తచరిత్ర పుస్తకాల పంపిణీలో తెలుగుదేశం నేతలు

కడప (చైతన్యరథం): ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మోసపూరిత విధానాలు,నేర చరిత్రను ప్రజలకు వివరిస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ముద్రించిన " జగనాసుర రక్తచరిత్ర" పుస్తకాలను ఉపాధిహామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యుడు పోతుగంటి పీరయ్య,రాష్ట్ర బెస్త సాధికారిక కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గన్నేపాటి మల్లేష్ ప్రజలకు వివరిస్తూ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు అవాస్తవాలు చెప్పి మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాడని విమర్శించారు. వైఎస్ వివేకానందరెడ్డిని గొడ్డలిపోటుతో చంపి "గుండెపోటు"గా చిత్రీకరించడం అలాగే "కోడికత్తి" కేసు కూడా బొత్స మేనల్లుడితో చేపించి అన్యాయంగా శ్రీనివాసరావును జైలుకు పంపడం ఇవన్నీ అధికారంలోకి రావడానికి దోహదపడ్డాయి. వైసీపీ నరహంత పాలనకు చరమగీతం పాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కడప నగరంలోని నాగరాజుపేట, ఎన్టీఆర్ సర్కిల్, రవీంద్రనగర్లో దాదాపు 100 పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి కొమ్మలపాటి సురేష్, 41 డివిజన్ ఇంఛార్జి అఫ్జల్, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ ఖాసీం, టీడీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి గడ్డం శీను, 4వ డివిజన్ ఇంఛార్జి ఎన్ఆర్ఐ ఆవుల వెంకటేష్, టీడీపీ నగర ఉపాధ్యక్షుడు దస్తగిరి, యువ నాయకుడు చక్రి, చికెన్ భాష, మహిళా నాయకురాలు కళావతి తదితరులు పాల్గొన్నారు.

# బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ : కోటంరెడ్డి

## - సంక్షేమ పథకాలను వివరించిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



నెల్లూరు (చైతన్యరథం) : నియోజకవర్గ పరిధిలోని 29వ డివిజన్, గాంధీ నగర్లో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మరియు రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడు పాల్గొన్నారు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి క్రింద నెలకు 1500 రూపాయలు నేరుగా మీ ఇంటికే చేరుతాయన్నారు. తల్లికి వందనం పేరుతొ ఇంట్లో చదువుకొనే ప్రతి బిడ్డకు సంవత్సరానికి 15వేల రూపాయలు నేరుగా ఆ తల్లికే చేరుతాయని, దీపం పేరుతొ ప్రతి ఇంటికి సంవత్సరానికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తారని ఎమ్మెల్యే కోటంరెడ్డి అన్నారు. పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జ్ కనపర్తి గంగాధర్, డివిజన్ ఇంఛార్జ్ గుద్దేటి చెంచయ్య, ప్రోగ్రాము కోఆర్డినేటర్ జలదంకి సుధాకర్, అస్లాం, మమతా రెడ్డి, జిలాని, సి.హెచ్. లక్ష్మి రెడ్డి, జహీర్, మౌలాలి, శివ సాయి, మస్తాన్ బీ, గీతా కృష్ణా, షాజహాన్, పొల్లూరు సుధాకర్, కృష్ణ, దస్తగిరి, యాకోబు, దావుద్, వాజీర్, ఖాదర్, రఫీ, సికిందర్, ఖాదర్ బాషా, ముస్తాక్, అరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ పాలనతోనే పేదల సంక్షేమం

## - టీడీపీ యువనేత వల్లూరి కిరణ్



విజయవాడ (చైతన్యరథం) : టీడీపీ పాలనతోనే పేద ప్రజల సంక్షేమం సాధ్యమని టీడీపీ యువనేత వల్లూరి కిరణ్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ....టీడీపీ మినిమ్యానిఫెస్టోలో యువత, విద్యార్థి, మహిళలు, రైతులకు పెద్దపీట వేశామన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే పెట్టుబడి సాయం కింద రైతులకు ఏడాదికి రూ. 20 వేలు అందచేస్తామన్నారు. రాష్ట్రంలోని 2 కోట్ల మంది మహిళలకు ప్రతి నెలా రూ. 1500 చొప్పున 5 ఏళ్లలో రూ. 90 వేలు ఇస్తామన్నారు. ఇంట్లో ఎంతమంది విద్యార్థులుంటే అందరికీ ఏడాదికి రూ. 15 వేలు, మహిళలకు ఉచితం గా 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తామని తెలిపారు. 5 ఏళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని అప్పటి వరకు నిరుద్యోగులకు నెలకు రూ. 3 వేల భృతి ఇస్తామన్నారు. పాలన చేతకాని జగన్ రెడ్డి రాష్ట్రాన్ని సమస్యల సుడి గుండ లోకి నెట్టారని అన్నారు. అన్న క్యాంటీన్ మూసి వేసి పేదల పొట్ట కొట్టా రని అన్నారు. రాష్ట్రం లో ఎక్కడ చూసినా గంజాయి, మద్యం, గుట్కా మాఫియా చెలరేగి పోతున్నాయన్నారు. రాష్ట్రం నుంచి అరచాక పాలనను తరిమి కొట్టి టీడీపీని గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కిరణ్ అన్నారు.

# మోదుకూరు భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో బండారు



కొత్తపేట (చైతన్యరథం): నియోజకవర్గం ఆలమూరు మండలం మోదుకూరు గ్రామంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపేట టీడీపీ పార్టీ ఇంచార్జ్ బండారు సత్యానందం , టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాజమహేంద్రవరం మాజీ డిప్యూటీ మేయర్ కొత్తపేట టీడీపీ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంతో పాటు మహిళా శక్తి లో కూడా పాల్గొని ఇంటింటికి వెళ్లి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీలని పథకాలను ప్రజలకు వివరించి చెప్పి తెలుగుదేశం పార్టీ కి 2024 లో జరగబోయే ఎన్నికలలో తమ అమూల్యమైన ఓటును వెయ్యాలి అని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, మండలాధ్యక్షులు మరియు క్లస్టర్స్, టీడీపీ పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ మహిళా కార్యకర్తలు అందరూ పాల్గొనడం జరిగింది.

## దోచుకున్న డబ్బులు
# దాచుకోవడానికి జగన్ విదేశీ పర్యటన

- 43 కోట్లు ఖర్చు పెట్టి స్పెషల్ ఫ్లైట్స్ లో విలాసంగా తిరుగుతున్న జగన్
- తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



విజయవాడ (చైతన్యరథం) : రాష్ట్ర ప్రజల భవిష్యత్‌కు భరోసా ఇవ్వగల ఏకైన నాయకుడు చంద్రబాబు ఒక్కరేనని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి కాలనీలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా జరిగిన ప్రజా వేదికలో దేవినేని ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ.. దోచుకున్న డబ్బు దాచుకోవడానికి విదేశీ పర్యటన పేరుతో 43 కోట్లు ఖర్చు పెట్టి స్పెషల్ ఫ్లైట్స్ లో విలాసంగా తిరుగుతున్నా దని, నేను పేదవాడిని అన్న జగన్ ఎలా తిరుగుతాడని దేవినేని ఎద్దేవా చేశారు. లోకేష్ యువగళం పాదయాత్రకు రక్షణగా నిలుస్తున్న వాలంటీర్లను అరెస్ట్ చేయటం అప్రజాస్వామికమని, వైసీపీ రౌడీ మూకలే దాడి చేసి, వారే వాలంటీర్లపై అక్రమ కేసులు పెట్టించి అరెస్ట్ చేయటం సైకోతనానికి నిదర్శనమన్నారు.

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినవెంటనే నిరుద్యోగ యువత ఉద్యోగం పొందే వరకు ప్రతి నెలా రూ.3వేలు అందించేలా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని ఆయన అన్నారు. భవిష్యత్ తరాలు బాగుండాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలి. దసరాకు ఇంకో ఎన్నికల మ్యానిఫెస్టోలో వస్తుందని ఈ రెండు మ్యానిఫెస్టోలతో ఇంటింటికి తిరుగుతానని ఆయన అన్నారు. సీతమ్మ వారు కూడా పడని కష్టాలు జక్కంపూడి కాలనీ మహిళలు 51 నెలలుగా పడుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంచినీళ్లు కష్టాలు ఉన్నాయి.. కట్టిన ఇళ్లను ఇవ్వడానికి ప్రభుత్వానికి చేతులు రావడం లేదు. కొండమీద 9వేల ఇళ్లను పాడుపెట్టరు... ఇంకా ఏ మొహాలు పెట్టుకుని ఓట్లు అడగటానికి వస్తారని ప్రశ్నించారు. దేవినేని ఉమా ను ఓడించి ఏం సాధించారు ? నీళ్లిచ్చారా? గంజాయి కంట్రోల్ చేశారా ? ఇళ్లను ఇచ్చారా ? నిజాయితీగా ఉన్న వాళ్ళే ఇప్పుడు నిలబడ్డారు. అర్నేలల్లో ఎన్నికలు వస్తాయి.. ! ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసీపీ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేయాలని ఆయన తెలియజేశారు.

## దామచర్ల ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం



సంతనూతలపాడు (చైతన్యరథం) : గుమ్మళ్ళంపాడు గ్రామం నందు స్థానిక టీడీపీ ఇంచార్జి బిఎన్ విజయ్ కుమార్‌తో కలిసి మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్‌రావు, బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పాల్గొన్నారు. ముందుగా గ్రామం నందు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించడం, జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొనడం జరిగినది. గ్రామంలో పర్యటిస్తూ టీడీపీ ప్రభుత్వం వస్తే కలిగే ప్రయోజనాలను బాండ్స్ రూపంలో ప్రతి ఒక్కరికి అందజేయడం జరిగినది. గ్రామంలోని ఎస్. సి పాలెం నందు ముచ్చిమర్రు ప్రసాద్, తలారి రాజేష్ ఆధ్వర్యంలో వైసీపీ వీడి సుమారుగా 200 మంది టీడీపీలోకి రావడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ కమిటీ అధ్యక్షులు, బూత్ ఇంచార్జి లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగినది.

# ఓటమి భయంతో ఓటర్ల జాబితాలో అక్రమాలకు పాల్పడుతున్న వైసీపీ : చేజర్ల

- సంగం ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులు పై చర్యలు తీసుకోవాలి



ఆత్మకూరు (చైతన్యరథం) : నియోజకవర్గంలో సంగం మండల కేంద్రంలోని వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో సెలవు దినంలో ప్రభుత్వ అధికార్లు,వాలంటీర్లు, వైసీపీ నాయుకులు కలిసి తెలుగుదేశ పార్టీ సానుభూతి పరుల ఓట్లు తొలగించడానికి చేస్తున్న ప్రయత్నాలు గురించి ఆధారాలతో సహా తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ టీడీపీ నాయకులు జిల్లా కలెక్టరేట్ లో డి ఆర్ ఓని వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ..ప్రజా విశ్వాసం కోల్పోయిన వైసీపీ ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ గెలవలేమని భావించి, ఓటర్ల జాబితా లో తెలుగుదేశం పార్టీ సానుభూతి పరుల ఓట్లు తొలగించడానికి ప్రయత్నాలు చేస్తుంది. అందులో భాగంగా, ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రమైన సంగంలో ప్రభుత్వ కార్యాలయం అయిన సొసైటీ కార్యాలయంలో, అది కూడా సెలవు దినంలో ప్రభుత్వ అధికారులు, వాలంటీర్లు, వైసిపి నాయకులు సమావేశమై టీడీపీ సానుభూతి పరుల ఓట్లు తొలగించడానికి ప్రయత్నాలు చేస్తుండగా వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి స్వయంగా వారిని పట్టుకోవడం జరిగిందన్నారు. నిజంగా టీడీపీ ఓట్లు తొలగించే కుట్ర లేకుంటే అక్కడ, అదికూడా సెలవు దినాలలో ప్రభుత్వ కార్యాలయంలో వైసిపి నాయకులు,స్థానిక శాసనసభ్యులు వ్యక్తిగత సహాయకులు వాలంటీర్లు, వీఆర్వో లతో సమావేశం ఏర్పాటు చేసి, వారి వద్దనుండి వారి సెల్ ఫోన్లు తీసి పక్కన ఎందుకు పెట్టారు. దీనిని బట్టే వారి కుయుక్తులు ఏమిటో తెలుస్తున్నాయని చేజర్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ విషయం పై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులు పై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలక్టర్ అందుబాటులో లేక పోవడం వలన డి ఆర్ ఓకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.దీనికి సంబంధించిన సాక్ష్యాలు కూడా సమర్పించడం ఇవ్వడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఉచ్చు బువనేశ్వర ప్రసాదు, ఐ టిడిపి అధ్యక్షుడు ఎస్కే రసూల్ సంగం సంగం మండల పార్టీ అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాస్ యాదవ్, సెక్రెటరీ బాబు విజయ్ కృష్ణారెడ్డి, కరుణాకర్ రెడ్డి, కాకి వెంకటేశ్వర్లు యాదవ్, మంజుల, ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్ర రెడ్డి, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు సుంకర,పెంచల చౌదరి, సెక్రటరీ కేతా విజయభాస్కర్ రెడ్డి ,తెలుగు యువత మాజీ ఉపాధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, పెంచలనాయుడు మల్లికార్జున, ఏఎస్పేట మండల పార్టీ అధ్యక్షులు అఫూర్ రమేష్ నాయుడు, నంది వివేకానంద రెడ్డి పులిమి సుధాకర్ రెడ్డి , మర్రిపాడు మండల పార్టీ అధ్యక్షులు అరికట్ల జనార్దన్ నాయుడు, శ్రీనివాస నాయుడు, చంద్రబాబు, చేజర్ల మండలం నాయకులు మోదేపల్లి నవ కృష్ణ చౌదరి, పెంచలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# యువగళం వాలంటీర్లపై పోలీసులు జులుం

- మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం) : నందిగామ పట్టణం కాకాని నగర్ నందు గురువారం నాడు అర్ధరాత్రి నిద్రిస్తున్న యువగళం వాలంటీర్లపై పోలీసులు జులుం అక్రమ అరెస్ట్ లను మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఖండిచారు. తన కార్యాలయంలో ఒక ప్రకటనలో మాట్లడుతూ.. టీడీపీ జాతీయ కార్యదర్శి లోకేశ్‌పై రాళ్లదాడి చేసి, కవ్వింపు చర్యలకు పాల్పడిన వైసీపీ కార్యకర్తలపై కేసులు పెట్టకుండా పోలీసులే రక్షణ కల్పించం దుర్మార్గమన్నారు. లోకేశ్ పాదయాత్రకు ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి ఓర్వలేక వైసీపీ రౌడీ మూకలు దాడులు చేస్తున్నారు. అర్ధరాత్రి నిద్రిస్తున్న వారిని లాఠీలతో కొట్టి వ్యాన్‌లలో ఎక్కించారన్నారు. అరెస్టు చేస్తే పోలీస్ స్టేషన్‌కు తరలించకుండా వ్యాన్లలో పలు స్టేషన్లకు తిప్పుతూ అర్ధరాత్రి పోలీస్ లు హైడ్రామా సాగించారు. కొందరిని వైసీపీ నాయకుడికి చెందిన ఒక ఐస్ ఫ్యాక్టరీలో నిర్బంధించారు. కనీసం మంచినీళ్లు కూడా అందించకుండా వారిని ఇబ్బందులకు గురి చేశారు.. అక్కడికి టీడీపీ నేతలు చేరుకోవడంతో పోలీస్ లు బారికేడ్లు పెట్టి అడ్డు కున్నారు. పోలీసులు యువగళం వలంటీర్లు, కిచెన్ సిబ్బంది, క్యాంప్ ఏర్పాటు చేసే సిబ్బంది తో సహా సుమారు 50 మందిని అరెస్టు చేశారన్నారు. మీ జీతాల కోసం,మీ హక్కుల కోసం తెలుగుదేశం పార్టీ పోరాడుతుంటే మీరేమో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలను మాత్రం అధికార పార్టీ మాటలు విని తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారు.

పోలీస్ అధికారులు కూడా అధికార పార్టీ నేతలకు లోబడి పనిచేయడం ప్రజాస్వామ్యంలో మంచి పద్ధతి కాదని ఆమె హెచ్చరించారు. వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే ఎవ్వరిని వదిలిపెట్టామని, ప్రతి ఒక్కరికి వడ్డీతో సహా చెల్లిస్తామని ఆమె అన్నారు.

# సంక్షేమ పథకాలను వివరించిన పాశిం సునీల్



మన్నేగుంట (చైతన్యరథం): జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన భవిషత్ కి గ్యారెంటీ - ఇది బాబు గ్యారెంటీ ప్రచార కార్యక్రమంలో భాగంగా.... చిల్లకూరు మండలం మన్నేగుంట పంచాయతి నందు నాయకులు కార్యకర్తలతో కలసి ఇంటింటికి వెళ్లి భవిష్యత్ కి గ్యారెంటీ బాబు షూరిటీ కరపత్రాలను, బాండ్‌లను అందించి ప్రచారం చేస్తూ, చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి సంక్షేమాల గురించి మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, పార్లమెంట్ ఉపాధ్యక్షులు సన్నారెడ్డి వెంకటరమణ రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ లు మూగ శంకరయ్య,అన్నం మునిశేఖర్ గౌడ్, నెలటూరు చిరంజీవి, నాయకులు మేకల కుమార్, వెంకటరమణ, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నా ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం



సత్తెనపల్లి (చైతన్యరథం) : నియోజకవర్గంలోని ముప్పాళ్ల మండలంలో ఇరుకుపాలెం గ్రామంలో( బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ) కార్యక్రమం నిర్వహించిన మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ముప్పాళ్ళ మండల తెదేపా శ్రేణులతో కలిసి ఇరుకుపాలెం గ్రామంలోని టిడిపి ప్రవేశపెట్టిన మినీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల నాగేశ్వరావు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జీ-20 సమ్మిట్‌కు ఢిల్లీ సిద్ధం

- వేదిక వద్ద 28 అడుగుల నటరాజ విగ్రహం
- తరలి వస్తున్న అగ్ర దేశాధినేతలు
- అత్యంత కట్టుదిట్టమైన భద్రతా వలయంలో ఢిల్లీ
- విమానాలు, రైళ్లు రద్దు.. స్కూళ్లు, కార్యాలయాలకు సెలవులు

న్యూఢిల్లీ: జీ-20 దేశాల శిఖరాగ్ర సదస్సుకు దేశ రాజధాని ఢిల్లీ నగరం సిద్ధమయింది. ఢిల్లీలో జరగనున్న జీ 20 సమ్మిట్ వేదికైన భారత్ మండపంలో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైనదిగా భావించే 28 అడుగుల ఎత్తైన 'నటరాజ' విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పద్దెనిమిది మంది చేత నిర్మించబడిన ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన నటరాజ విగ్రహం భారత మండపం వద్ద ఉన్న సమావేశ మందిరం ప్రవేశ ద్వారం వద్ద ఉంచారు. జీ 20 సమ్మిట్ సెప్టెంబర్ 9-10 తేదీల్లో ప్రగతి మైదాన్‌లో కొత్తగా నిర్మించిన అంతర్జాతీయ కన్వెన్షన్, ఎగ్జిబిషన్ సెంటర్ 'భారత్ మండపం'లో జరుగు తుంది. సమ్మిట్ ప్రారంభ రోజున భారత్ మండపంలో సాంస్కృతిక మంత్రిత్వ శాఖ రూపొందించిన 'కల్చర్ కారిడార్' కూడా ఆవిష్కృతమవు తుంది. ప్రపంచార్థికంలో 75 శాతం వాటా ఉన్న జీ 20 దేశాల ప్రతిష్ఠాత్మక సదస్సుకు అధ్యక్షత వహిస్తున్న భారత్.. పలు కీలక ఆశయాల సాధన దిశగా ముందుకు వెళుతోంది. అభివృద్ధి చెందుతున్న దేశాలకు ప్రపంచ వేదికపై భారతదేశం ఛాంపియన్‌గా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు జీ 20 అధ్యక్ష బాధ్య తలు స్వీకరించే క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. సమావేశాల ప్రారంభానికి ముందే అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రతినిధులతో మోదీ వర్చువల్‌గా సమావేశమయ్యారు. రష్యా- పశ్చిమ దేశాల మధ్య మధ్యవర్తిగా అలాగే.. అభివృద్ధి చెందుతున్న దేశాలకు ప్రపంచానికి మధ్య భారత్ వారధిగా ఉండేందుకు మద్దతివ్వాలని ఆయన కోరారు.

## చరిత్రలో తొలిసారి సంయుక్త ప్రకటన లేకుండా..

ఇప్పటికే రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధినేత జిన్‌పింగ్ శిఖరాగ్ర సదస్సుకు హాజరుకావడం లేదని స్పష్టం చేశారు. ఈ పరిస్థితులో చరిత్రలో తొలిసారి సంయుక్త ప్రకటన లేకుండా సదస్సు ముగిసే అవకాశం ఉంది.

## భారత్‌ను ఎటూ తేల్చుకోలేని విధంగా..

మాస్కోతో భారత్‌కు ఉన్న సత్సంబంధాలు, పశ్చిమదేశాలతో పెరుగుతున్న ద్వైపాక్షిక బంధాలు భారత్‌ను ఎటూ తేల్చుకోలేని విధంగా చేస్తున్నాయి. జీ20 సదస్సు సంపూర్ణ విజయంపై నీలినీడలు కమ్ముకున్నందున.. అభివృద్ధి చెందుతున్న దేశాల ముఖ్య సమస్యలైన ఆహారం, ఇంధన అభద్రత, ద్రవ్యోల్బణం, అప్పులు, బహుపాక్షిక అభివృద్ధి, బ్యాంకుల సంస్కరణలపై భారత్ దృష్టిసారించింది. అందుకే జీ20ని మరింత విస్తరించేందుకు ఆఫ్రికన్ సమాఖ్యను జీ20లో భాగం చేయాలని భారత్ ప్రతిపాదనలు చేసింది. అయితే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న భారత ఆర్థిక వ్యవస్థ, మానవవనరుల్లో పుష్కలంగా ఉన్న యువశక్తి, ఉక్రెయిన్ యుద్ధంలో తటస్థ వైఖరి వంటి అంశాలతో జీ20 సదస్సులో భారత దౌత్య ప్రాధాన్యతను పెంచిందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఐటీసీ మౌర్యలో బైడెన్

జీ20 సమావేశాల్లో పాల్గొనేందుకు భారత్‌కు విచ్చేస్తున్న దేశాధినేతల కోసం దేశ రాజధానిలో ఖరీదైన హోటళ్లు ముస్తాబయ్యాయి. రెండోసారి భారత్‌కు వస్తున్న అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నాలుగు రోజులు భారత్‌లో పర్యటించనున్నారు. హోటల్ ఐటీసీ మౌర్యలో బైడెన్‌కు వసతి కల్పించారు. శుక్రవారం భారత్‌కు రానున్న బైడెన్... ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. శని, ఆదివారాల్లో జీ20 అధికారిక సమావేశాల్లో పాల్గొని వాతావరణ మార్పులు, శుద్ధ ఇంధనం అంశాలపై చర్చించనున్నారు.

## షాంగ్రిలా హోటల్‌లో సునాక్..

బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ తొలిసారి ప్రధాని హోదాలో భారత్ కు వస్తున్నారు. ఆయనకు షాంగ్రి లా హోటల్‌లో వసతి కల్పించారు. ఏషి యన్ సదస్సులో పాల్గొని నేరుగా భారత్‌కు వస్తున్న కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోస్.. ది లలిత్ హోటల్‌లో బస చేయనున్నారు. జపాన్ ప్రధాని పుమియో కిషిదా కూడా ఇక్కడే ఉంటారని సమాచారం. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ఇంపీరియల్ హోటల్‌లో బస చేస్తారు. 3దేశాల పర్యటన లో ఉన్న ఆయన ఇండొనేషియా, ఫిలిప్పీన్స్ తర్వాత భారత్‌కు వస్తారు. క్లారిడ్జెస్‌లో ఫ్రెంచ్ అధ్యక్షుడు.. దిల్లీలోని మరో ప్రముఖ హోటల్ క్లారిడ్జెస్‌లో ఫ్రెంచ్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మేక్రాన్ ఉంటారు. డాక్టర్ జాకిర్ హుస్సేన్ మార్గ్‌లో ఉన్న ఒబెరాయ్ హోటల్‌ను తుర్కియే అధ్యక్షుడు రిసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ బస కోసం బుక్ చేశారు. గురుగ్రామ్ ఒబెరాయ్ హోటల్‌లో దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ ఉంటారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ గైర్హాజరవుతున్న వేళ.. అ దేశ ప్రతినిధిగా వస్తున్న విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ కూడా ఒబెరాయ్‌లోనే ఉంటారని సమా చారం. తాజ్ హోటల్‌లో చైనా ప్రధాని.. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు బదు లుగా వస్తున్న ఆ దేశ ప్రధాని లీ చియాంగ్ బృందం కోసం తాజ్








హోటల్‌లో వసతి ఏర్పాట్లు చేశారు. ఇటలీ అధ్యక్షుడి రాకపై సందగ్ధం ఉన్నా ఆ దేశ ప్రతినిధులు జేడబ్ల్యు మారియట్ అండ్ హయత్ రీజెన్సీలో ఉండనున్నారు. సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్ రాకపై ఇంతవరకు అధికారిక ప్రకటన లేదు. అయితే అ దేశ ప్రతినిధులు లీలా హోటల్‌లో ఉండేందుకు ఏర్పాట్లు చేశారు.

## అత్యంత కట్టుదిట్టమైన భద్రతా వలయంలోకి ఢిల్లీ..

ఈ నెల 9, 10 తేదీల్లో రెండు రోజులపాటు జీ-20 సదస్సు జరగనున్న నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీ నగరం అత్యంత కట్టుదిట్టమైన భద్రతా వలయంలోకి వెళ్లింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పోలీసులతోపాటు కేంద్ర బలగాలు నగరాన్ని తమ అధీనంలోకి తీసుకున్నాయి. ట్రాఫిక్, శాంతిభద్రతలను పర్యవేక్షించేందుకు సుమారు 40 వేల మంది సిబ్బంది విధులు నిర్వర్తించనున్నారు. కర్తవ్యపథ్, ఇండియా గేట్ లాంటి కీలక ప్రాంతాల్లో ప్రజల రాకపోకలను నిషేధించారు.

ఢిల్లీలో భద్రతా చర్యల్లో భాగంగా డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ డీఆర్‌డీవో అభివృద్ధి చేసిన కౌంటర్-డ్రోన్ సిస్టమ్‌ను అధికారులు తీసుకొచ్చారు. ఎటువంటి డ్రోన్ దాడులనైనా తిప్పికొట్టేందుకు ఇది ఉపయోగపడనుందని తెలిపారు. ఆకాశ మార్గాన ఎదురయ్యే దాడులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ఆర్మీతో పాటు, ఇతర సివిల్ ఏజెన్సీల డ్రోన్ వ్యవస్థలు కూడా నిరంతరంగా పనిచేస్తున్నట్లు చెప్పారు.

జీ-20 నేతల రక్షణలో భాగంగా పేలుడు పదార్థాలను గుర్తించేందుకు యాంటీ-సాబోటేజ్ డ్రిల్స్‌ను భద్రతా దళాలు నిర్వహించాయి. డమ్మీ బంబులపై పోలీసు జాగిలాలతో డ్రిల్స్ చేశాయి. నగరంలోని ప్రతీ ప్రాంతంపై నిఘా కోసం దిల్లీ మున్సిపల్ కౌన్సిల్ - ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. అటు యమునా నది సహా సమీప ప్రాంతాల్లోనూ పోలీసులు.. భద్రతను ముమ్మరం చేశారు. పడవల ద్వారా పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. జీ20 సమావేశాల జరగనున్న నేపథ్యంలో ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ప్రజలు తమ ఇళ్ల పైకప్పులపైకి వెళ్లకుండా నిషేధించారు. ఎవరూ తమ ఇంటి పైకప్పులపైకి వెళ్లకూడదని అధికార యంత్రాంగం కచ్చితమైన ఆదేశాలు జారీ చేసింది. వాష్‌రూమ్‌లను పైకప్పుపై నిర్మించినప్పటికీ, వాటిని ఉపయోగించకుండా నిషేధం విధించారు. జీ-20 సదస్సుకు ఇక్కడికి వచ్చే విదేశీ అతిథుల రాక కోసం హిండన్ విమానాశ్రయాన్ని సిద్ధం చేశారు. దీంతో పాటు, అతిథుల భద్రత దృష్ట్యా.. విమానాశ్రయానికి 500 మీటర్ల లోపల నివసించే ప్రజలు తమ ఇంటి పైకప్పుపై బాత్రూమ్ నిర్మించినట్లయితే, వారు అక్కడికి కూడా వెళ్లరాదని చెప్పారు. ఈ నెల 7 నుంచి 10వ తేదీ వరకు ఎవరూ వాటి పైకప్పు ఎక్కకూడదని గ్రామస్తులకు సూచించారు. గ్రామంలోని కొన్ని ప్రత్యేక ఇళ్లలో, పోలీసులు వారి పైకప్పులపైకి ఎక్కి చుట్టుపక్కల ప్రాంతాలలో నిఘా ఉంచుతారని పోలీసులు ప్రజలకు చెప్పారు. ప్రపంచంలో అత్యంత ప్రభావశీల దేశాల అధినేతలు, వారి తరఫున ప్రతినిధులు.. దేశరాజధానికి వస్తుండటం వల్ల ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పోలీసులు, కేంద్ర బలగాలు నగరాన్ని తమ అధీనంలోకి తీసుకుంటున్నాయి.

## 160 దేశీయ విమాన సర్వీసులు రద్దు

ఢిల్లీ నుంచి రాకపోకలు సాగించే 160 దేశీయ విమాన సర్వీసులు రద్దు కానున్నాయని ఢిల్లీ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ వెల్లడించింది. అంతర్జాతీయ సర్వీసుల్లో ఇబ్బందులు లేకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారు. సదస్సు కోసం ఎయిర్ పోర్టులో అన్ని రకాల పరికరాలు, పార్కింగ్ సౌకర్యాలను సిద్ధంగా ఉంచారు. నిర్దిష్ట తేదీల్లో దిల్లీ విమానాశ్రయంలో ఛార్టర్డ్, బిజినెస్ జెట్‌ల రాకపోకలకు అనుమతి నిరాకరించనున్నారు. ఎమర్జెన్సీ కోసం లఖ్‌నవూ, జైపుర్, ఇండోర్, అమృత్‌సర్‌లో 4 రిజర్వు ఎయిర్‌పోర్టులను సిద్ధంగా ఉంచారు.

## 70మంది వీవీఐపీ విమానాలు..

సఫ్దర్‌గంజ్ ఎయిర్ పోర్టులో అత్యవసర, బ్యాకప్ విధుల కోసం ఎయిర్‌ఫోర్స్, ఎన్ఎస్‌జీ హెలికాప్టర్లను మాత్రమే అనుమతిస్తారు. అమెరికా, ఫ్రాన్స్ అధ్యక్షులు, బ్రిటన్, కెనడా ప్రధానులు సహా మొత్తం 70 మంది వీవీఐపీ విమానాలు పాలం టెక్నికల్ ఎయిర్ పోర్టులో ల్యాండ్ చేయనున్నారు. ఎయిర్‌ఫోర్స్ వన్ సహా కొన్ని విమానాలను పాలం ఎయిర్‌ఫోర్స్‌లో పార్క్ చేయనున్నారు.

## గంట ముందే..

విస్తారా, ఎయిరిండియాలు రీషెడ్యూలైన సర్వీసుల బుకింగ్స్‌ను మార్చుకొనేందుకు వీలుగా అదనపు ఛార్జీలను తొలగించాయి. 8 నుంచి 11 తేదీల మధ్యలో ప్రయాణాల సమయంలో సర్వీసుల స్టేటస్‌లను జాగ్రత్తగా సరి చూసుకోవాలని విస్తారా సూచించింది. నిబంధనల దృష్ట్యా ప్రయాణికు లు తొందరగా విమానాశ్రయానికి చేరుకోవాలని, చెక్-ఇన్ కౌంటర్లను ప్రయాణానికి గంట ముందే మూసివేస్తామని స్పైస్‌జెట్ వెల్లడించింది.

## మెట్రో వేళల్లో మార్పులు..

జీ20 శిఖరాగ్ర సదస్సు భద్రత దృష్ట్యా 8 నుంచి 10వ తేదీ వరకు ఢిల్లీ మెట్రో సర్వీసుల్లో మార్పులు చేయనున్నారు. మెట్రో నెట్‌వర్క్ అన్ని లైన్లలోని టెర్మినల్ స్టేషన్ల నుంచి మెట్రో సేవలు ఉదయం 4 గంటల నుంచి ప్రారంభమవుతాయి. సుప్రీంకోర్టు, పటేల్ చౌక్, ఆర్కే ఆశ్రమ్ మార్గ్ స్టేషన్లలో 8వ తేదీ ఉదయం 4 గంటల నుంచి 11వ తేదీ మధ్యాహ్నం వరకు పార్కింగ్‌లను నిషేధించారు.

## రైళ్లు కూడా రద్దు..

దేశ రాజధానిలో సెప్టెంబరు 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు 207 రైళ్లను రద్దు చేయనున్నట్లు ఉత్తర రైల్వే ప్రకటించింది. మరో 36 రైళ్లను తాత్కాలికంగా మళ్లింపు చేయనున్నట్లు తెలిపింది.

## నో వాకింగ్?.. సైక్లింగ్?..

ఢిల్లీ పరిసర ప్రాంతాల పౌరులకు జీ20 సదస్సు దృష్ట్యా.. పోలీసులు మార్గదర్శకాలు విడుదల చేశారు. ఇండియా గేట్, కర్తవ్యపథ్ ప్రాంతాల్లో నడవటం, సైక్లింగ్ వంటి కార్యకలాపాలతో పాటు విహార యాత్రలు చేయకూడదని స్పష్టం చేశారు. ఢిల్లీలో ఆన్‌లైన్ ద్వారా వైద్య సామాగ్రి డెలివరీకి మాత్రమే అనుమతిస్తున్నామనీ ఫుడ్ డెలివరికి అనుమతి లేదని తెలిపారు. ప్రజలు వ్యక్తిగత వాహనాల్లో కాకుండా మెట్రోల్లోనే ప్రయాణించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## 35 ఫైర్ ఇంజన్లు.. 500 మంది సిబ్బంది..

ఢిల్లీలోని మూడు ముఖ్యమైన ప్రాంతాల్లో 35 ఫైర్ ఇంజిన్‌లతో కూడిన 500 మంది సిబ్బందిని ఫైర్ డిపార్ట్‌మెంట్ విడివిడిగా మోహరించింది. ఇండియా గేట్, ప్రముఖ హోటళ్లతోపాటు ప్రసిద్ధ పర్యటక ప్రదేశంలో ఎలాంటి విపత్తులనైనా ఎదుర్కొనేందుకు అగ్నిమాపక శాఖ ఇప్పటికే మాక్ డ్రిల్స్ నిర్వహించింది. ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేసింది. వర్షం పడితే నీరు నిల్వకుండా చేసేందుకు 4 ప్రత్యేక హై ఓల్టేజ్ వాటర్ పంపింగ్ యంత్రాలను సిద్ధం చేసింది.

## సీసీ టీవీల్లో ...

ఢిల్లీలోకి అడుగుపెడుతున్న ప్రతీ ఒక్కరినీ స్కాన్ చేసే, సీసీటీవీల్లో ముఖ గుర్తింపు సాంకేతికతను ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌తో జోడించారు. చిత్రాలతో పాటు ఆడియో డేటాను ఇది సేకరించగలదని పోలీసులు చెప్పారు. పోలీసు స్టేషన్‌లలో రికార్డయిన నేరస్థుల ఫొటోలతో ఇది సరిపోల్చుకుని అధికారులకు వెంటనే సమాచారం అందిస్తాయి.

## ఎప్పటికప్పుడే..

జీ20 శిఖరాగ్ర సమావేశంలో ఢిల్లీలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. హోటళ్ల నుంచి సదస్సు వేదిక వరకు ప్రతినిధుల కదలికలను ఇది సమన్వయం చేస్తుంది. ట్రాఫిక్ రద్దీ, స్థానిక కాలుష్య స్థాయి, రోడ్ల నిర్వహణ వివరాలను ఎప్పటికప్పుడు అధికారులకు అందించనుంది.

## 16వేల స్మార్ట్ ల్యాంప్‌లు..

న్యూఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతంలో మొత్తం 16వేల స్మార్ట్ విద్యుద్దీపాలను ఏర్పాటు చేశారు. వీటితో పాటు వాహనాల కోసం 97 స్మార్ట్ పార్కింగ్ ప్రాంతాల్ని ఎన్‌డీఎంసీ కమాండ్ అండ్ కంట్రోల్ అందుబాటులోకి తెచ్చింది. వీటిలో 8వేల వాహనాలను పార్క్ చేసుకునే వీలు కల్పించారు. అంతేకాక 3వేల మంది సివిక్ వర్కర్లను నియమించారు.

## స్కూళ్లు, కార్యాలయాలు బంద్..

జీ20 సదస్సు కోసం కట్టుదిట్టమైన భద్రతాఏర్పాట్లు చేసిన క్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థులు అసౌకర్యానికి గురికాకుండా.. సెప్టెంబర్ 7 నుంచి పది వరకు పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. అయితే మానవ వనరుల అవసరాల దృష్ట్యా ఉపాధ్యాయులు ఇతర ప్రభుత్వ సిబ్బంది అనునిత్యం ఫోన్‌లో అందుబాటులో ఉండాలనీ, వారికి సెలవులు రద్దు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

## బంగారు, వెండి పాత్రల్లో వడ్డన..

న్యూఢిల్లీలో జరిగే జీ 20 సమ్మిట్‌కి హాజరయ్యే దేశాల అధినేతలు, ప్రపంచ నాయకులకు భారతదేశ కళా వారసత్వాన్ని ప్రదర్శించేలా బంగారు పూత పూసిన, వెండి పాత్రల్లో భోజనం వడ్డిస్తారు. జైపూర్‌కు చెందిన మెటల్‌వేర్ సంస్థ ఐరిస్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన 15,000 వెండి వస్తువులను అందించింది. 200 మంది కళాకారులు 50,000 పని గంటలు శ్రమించి వీటిని తయారు చేశారు. అతిథులకు వారి దేశాల సాంప్రదాయ వంటలతో పాటు భారతీయ పాకశాస్త్ర వారసత్వాన్ని చాటా చెప్పేలా భారతీయ శాకాహార వంటలను తయారు చేస్తున్నారు. ప్రపంచ నాయకుల జీవిత భాగస్వాముల కోసం జైపూర్ హౌస్‌లో ప్రత్యేక విందు ఏర్పాటు చేస్తున్నారు.

# సెల్ఫీ తీసుకున్న ఆదిత్య ఎల్1..!

## నిజంగా అద్భుతమే ఇది..

ఢిల్లీ : సూర్యుడిని పరిశోధించేందుకు ఆదిత్య ఎల్-1 మిషన్‌ను భారత్ సెప్టెంబర్ రెండున భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ రోదసిలోకి పంపించింది. అదిత్య ఎల్1 మిషన్ లక్ష్యం దిశగా దూసుకెళ్తోంది. భూమి నుంచి 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న లాగ్రాంజ్ పాయింట్ దిశగా పయనిస్తోంది. అయితే అందుకు దాదాపు 4 నెలల సుదీర్ఘ ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ప్రయోగించిన తొలి 16 రోజులు భూకక్ష్యల్లోనే చక్కర్లు కొట్టనుంది. ప్రస్తుతం భూకక్ష్యలోనే తిరుగుతున్న ఆదిత్య ఎల్1 అద్భుతమైన ఫొటోలను తీసింది.




అదిత్య ఎల్1 మిషన్ ఒక అదిరిపోయే సెల్ఫీ తీసుకుంది. ఇందులో ఎల్1 మిషన్ కనిపించింది. ఇక మరో అత్యద్భుతమైన ఖగోళ దృశ్యాన్ని ఆదిత్య ఎల్1 మిషన్ బంధించింది. ఇందులో ఒకే ఫొటోలో భూమి, చంద్రుడు కూడా ఉండడం విశేషం. సెప్టెంబర్ 4న భూమి, చంద్రుడు ఒకే కక్ష్యలో ఉన్న సమయంలో ఈ ఫొటో తీసింది. దీంతో ఒకే ఫ్రేమ్‌లో ఈ రెండూ కనిపించాయి. ఈ ఫొటో ఖగోళ ఔత్సాహికులతోపాటు అందరినీ విశేషంగా ఆకట్టుకుంటోంది. " అదిత్య-ఎల్1 మిషన్: చూస్తోంది!. సూర్యుడు-భూమి ఎల్1 పాయింట్ లక్ష్యంగా దూసుకెళ్తున్న ఆదిత్య ఎల్1 ఒక సెల్ఫీ తీసుకుంది. భూమి, చంద్రుడి చిత్రాలు కూడా తీసింది" అంటూ ఇస్రో ఒక వీడియోను షేర్ చేసింది.




భూమి నుంచి 15 లక్షల కిలోమీటర్ల దూరంలోని సూర్యుడి సమీపంలోని ఎల్-1 పాయింట్‌కు చేరేందుకు ఉపగ్రహానికి 125 రోజుల సమయం పడుతుంది. ఈ ఎల్ వన్ పాయింట్ నుంచి సూర్యుడిని నిరంతరం అధ్యయనం చేయవచ్చు. ఆదిత్య ఎల్ -1 మొత్తం ఏడు పరిశోధనా పరికరాలున్నాయి. ఇవి సూర్యుడి పొరలతో పాటు వెలుపల ఉండే కరోనానూ కూడా అధ్యయనం చేస్తాయి. సౌరజ్వాలలు, సౌర రేణువులు, సూర్యుడి సమీపంలో ఉండే వాతావరణం వంటి ఎన్నో అంశాలను ఆదిత్య మిషన్ శోధించనుంది.

## మణిపూర్ హింస, అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే సనాతన రగడ : ఉదయనిధి స్టాలిన్

చెన్నై : సనాతన ధర్మాన్ని నిర్మూలించాలన్న వ్యాఖ్యలతో విమర్శలు ఎదుర్కొంటున్న తమిళ నాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ తన వ్యాఖ్యల కు కట్టుబడి ఉన్నానని పునరుద్ఘాటించారు. బీజేపీ నేతలు తనపై దాఖలు చేస్తున్న కేసులు, ఫిర్యాదులను న్యాయపరంగా తాను ఎదుర్కొం టానని పేర్కొన్నారు. తనపై కాషాయ నేతల ఎదురుదాడి, కేసుల నమోదును ప్రస్తావిస్తూ బీజేపీ నేతల మనుగడ ఇదేనని, వారికి ఎలా ప్రజల్లో ఉండాలో తెలియదని మండిపడ్డారు. తన తలపై రివార్డు ప్రకటించిన అయోధ్య ప్రధాన పూజారి ఉదంతంపై స్పందిస్తూ స్వామీజీల దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం, కేసులు నమోదు చేయడం వంటివి చేయవద్దని డీఎంకే శ్రేణులను ఉదయనిధి స్టాలిన్ కోరారు. తనపై నమోదైన కేసులను తాను న్యాయ పరంగా ఎదుర్కొంటానని చెప్పారు. మణిపూం "లో చెలరేగిన ఘర్షణల్లో 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం, 7.5 లక్షల కోట్ల అవినీతి నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే మోదీతో పాటు మోదీ బృందం సనాతన ధర్మంపై తాను చేసిన వ్యాఖ్యలపై రాద్ధాంతం



చేస్తోందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ తొమ్మి దేండ్లుగా చేసిం దేమీ లేదు. కరెన్సీ నోట్ల ఉపసంహరణ, గుడిసెలు కని పించకుండా గోడ లు కట్టడం, నూతన పార్లమెంట్ భవనం నిర్మించడం, దేశం పేరు మార్పుపై హంగామా చేయడం మినహా మోదీ ప్రజల కోసం చేసిందేమీ లేదని ఉదయనిధి స్టాలిన్ దుయ్యబట్టారు.

## ప్రాక్టీస్ సమయంలో తలలోకి దిగిన జావెలిన్..

**- 15 ఏళ్ల విద్యార్థి మృతి**



ముంబై : మహారాష్ట్రలోని రాయిగడ్ జిల్లాలో దారుణం జరిగింది. స్కూల్‌లో ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో ఓ విద్యార్థి తలలోకి జావెలిన్ దూసుకువెళ్లింది.

ఈ ఘటనలో 15 ఏళ్ల విద్యార్థి హుజేఫా దవారే మృతి చెందాడు. మన్‌గావ్ తాలూకాలో ఉన్న ఐఎన్టీ ఇంగ్లీష్ స్కూల్‌లో ఈ ఘటన జరిగింది. స్కూల్ విద్యార్థులు జావెలిన్ ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ఒక విద్యార్థి బలయ్యారు. జావెలిన్ త్రో కోసం గ్రౌండ్‌లో ఉన్న హుజేఫా .. కిందకు వంగి తన షూ లేస్ కట్టుకుంటున్న సమయంలో.. మరో విద్యార్థి ప్రాక్టీస్‌లో భాగంగా జావెలిన్‌ను విసిరాడు. అయితే ఆ జావెలిన్ నేరుగా వచ్చి షూ లేస్ కట్టుకుంటున్న విద్యార్థి తలలోకి దిగింది. జావెలిన్ తలలోకి దిగగానే.. ఆ విద్యార్థి అక్కడే కూలిపోయాడు. బ్లీడింగ్ అవుతున్న అతన్ని ఆస్పత్రికి తీసుకెళ్లినా ప్రయోజనం జరగలేదు. గోరేవాగ్ పోలీసులు కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జాక్సా చంద్రునిపై ల్యాండ్ కావాలని ఆకాంక్ష : ఇస్రో




జపాన్ ఏరోస్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీ (జాక్సా) గురువారం ఎక్స్-రే టెలిస్కోప్‌తో కూడిన రాకెట్‌ను ప్రయోగించింది. విశ్వ రహస్యాలను, చంద్రుడిపై పరిశోధనలు జరిపేందుకు ల్యాండర్‌ను పంపింది. అనివార్య కారణాల వల్ల పలుమార్లు వాయిదా పడిన జపాన్ రాకెట్ ప్రయోగం గురువారం ఉదయం విజయవంతంగా నిర్దేశిత కక్ష్యలోకి చేరింది. నైరుతి జపాన్‌లోని తనెగాషిమా అంతరిక్ష కేంద్రం నుంచి ఎక్స్‌రే టెలిస్కోప్, లూనార్ ల్యాండర్‌ను తీసుకుని హెచ్-2ఏ రాకెట్ నింగిలోకి మోసుకెళ్లింది. ఇదిలా ఉండగా.. చంద్రయాన్-3తో యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించిన ఇస్రో.. మరిన్ని మిషన్లను చేపట్టేందుకు సిద్ధమవుతున్నది. ఇందులో భాగంగా జాక్సాతో కలిసి ఓ ప్రాజెక్టుపై పని చేయనున్నది.

ప్రాజెక్టులో భాగంగా 2025 సంవత్సరంలో చంద్రుడిపైకి రోవర్‌ను పంపనున్నది. దీనికి ఇంటర్నేషనల్ మూన్ రీసెర్చ్ ప్రాజెక్టుకు లూనార్ పోలార్ ఎక్స్‌ప్లోరేషన్ పేరును ఖరారు చేశారు. మిషన్‌లో భారత్, జపాన్‌తో పాటు అమెరికా, యూరోపియన్ యూనియన్ స్పేస్ ఏజెన్సీలకు చెందిన పరిశోధనా పరికరాలను చంద్రుడిపైకి తీసుకెళ్లనున్నారు. వీటి సహాయంతో చంద్రుడి ధ్రువాల వద్ద నీటి ఆవిరి ఉనికి, అక్కడి ధూళిలో విద్యుదయస్కాంత పరిమాణంపై అధ్యయనం చేయనున్నారు. మరో కీలకమైన విషయం ఏంటంటే.. చంద్రుడిపై శాశ్వతంగా పరిశోధనా స్థావరాన్ని స్థాపించడమే ఈ ప్రాజెక్టు అసలు లక్ష్యం.

# దేశంలోనే పొడవైన గాజు వంతెన

తిరువనంతపురం: ప్రకృతి అందాలు... బోటు షికార్లు... సుగంధ ద్రవ్యాలు, తేయాకు తోటలతో ప్రకృతి సోయగాలకు నెలవై దేశంలో పర్యాటక రంగానికి కేర్ ఆఫ్ అడ్రస్‌గా నిలిచే కేరళలో విహారానికి వచ్చే దేశ విదేశీ పర్యాటకులకు సరికొత్త అనుభూతిని పంచేలా ఇడుక్కి జిల్లాలోని వాగమన్ ప్రాంతంలో గాజు వంతెన ప్రారంభమైంది. గాజు వంతెనల్లో దేశంలోనే అతి పొడవైన వంతెన ఇదే కావడం విశేషం. సముద్ర మట్టానికి 3600 అడుగుల ఎత్తులో నిర్మించిన ఈ వంతెనను కేరళ పర్యాటక మంత్రి పీఏ మహమ్మద్ రియాస్ బుధవారం ప్రారంభించారు. దీని పొడవు 40 మీటర్లు. ఈ గ్లాస్ వంతెన పై ఏకకాలంలో 15 మంది ఎక్కి ప్రకృతి అందాలను ఆస్వాదించొచ్చు. పీపీపీ భాగస్వామ్యంతో రూ. 3 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ వంతెనకు ఎంట్రీ ఫీజును రూ.500లుగా నిర్ణయించినట్టు జిల్లా టూరిజం ప్రొమోషన్ కౌన్సిల్ అధికారులు వెల్లడించారు. దీంతో పాటు స్కై. వింగ్, స్కై సైక్లింగ్, స్కై రోలర్, రాకెట్ ఇంజెక్టర్, జెయింట్ స్వింగ్ వంటి అనేక సాహసోపేతమైన అనుభూతిని పర్యాటకులకు పంచేందుకు అడ్వెంచర్ టూరిజం పార్కును ప్రారంభించారు. ఈ గాజు వంతెన నిర్మాణం కోసం జర్మనీ నుంచి దిగుమతి చేసుకున్న 35 టన్నుల స్టీలును వినియోగించినట్టు అధికారులు తెలిపారు. ఈ గాజు వంతెన మరింతగా పర్యాటకులను ఆకర్షించేందుకు దోహదపడుతుందని డీటీపీసీ అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గాజు





పలకల ఆధారంగా రూపొందించిన ఈ వంతెన బాటపై నడిచి అక్కడి ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించవచ్చు. పచ్చని ప్రకృతి, పొగమంచు అందాల మధ్య ఈ బాటపై అడుగులు వేస్తుంటే ఆకాశంలో నడుస్తున్నామన్న అనుభూతి కలుగుతుంది. ఈ వంతెనపైకి ఎక్కిన సందర్శకులు సమీపంలోని కుట్టిక్కల్, కొక్కయార్ వంటి ప్రదేశాలను వీక్షించవచ్చు.

# సరిహద్దుల్లో భారత్ దూకుడు

## మౌలిక సదుపాయాల కల్పనలో ముందంజ

న్యూఢిల్లీ: గత కొద్ది సంవత్సరాలుగా సరిహద్దు వెంబడి మౌలిక సదుపాయాల అభివృద్ధి పై చైనా దృష్టి సారించిన నేపథ్యంలో భారత్ సైతం ఈ విషయంలో దూకుడు కనబరుస్తోంది. సరిహద్దుల వద్ద మౌలిక సదుపాయాల పరంగా వచ్చే రెండు, మూడేళ్ల లో చైనాతో పోలిస్తే భారత్ ముందంజ లో ఉంటుందని సరిహద్దు రహదారుల సంస్థ (బీఆర్‌వో) డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ చౌధరీ వెల్లడించారు. బీఆర్‌వో అధ్వర్యంలో లద్దాఖ్, అరుణాచల్‌ప్రదేశ్‌లలో



కొనసాగుతోన్న అభివృద్ధి ప్రాజెక్టుల గురించి ఆయన ఓ వార్తాసంస్థతో మాట్లాడారు. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జమ్మూ పర్యటనలో భాగంగా సెప్టెంబరు 12న... దేశ సరిహద్దు ప్రాంతాల్లోని 90 ప్రాజెక్టులను ప్రారంభించి, జాతికి అంకితం చేయనున్నారు. వాటిలో 22 రోడ్లు, 63 వంతెనలు, అరుణాచల్‌లో ఒక సొరంగం, రెండు వ్యూహాత్మక ఎయిర్‌ఫీల్డ్‌లు (బాగ్‌డోగ్రా, బరాక్‌పుర్), రెండు హెలిప్యాడ్‌లు ఉన్నాయి. వీటిలో 26 లద్దాఖ్‌లో, 36 అరుణాచల్‌లో ఉన్నాయి. మా దృష్టి ప్రధానంగా ఈ రెండు రాష్ట్రాలపైనే ఉంది. ఇక్కడ మరో రెండు మూడేళ్లలో చైనాను దాటేస్తాం' అని బీఆర్‌వో డీజీ చెప్పారు. డిసెంబర్ నాటికి మరో 60 ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. సరిహద్దుల వెంబడి చేపడుతోన్న 150 నుంచి 180 ప్రాజెక్టుల వ్యయం దాదాపు రూ.6 వేల కోట్లుగా ఉందని తెలిపారు. సరిహద్దు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి... మన సైన్యం భద్రతా ప్రమాణాలను పటిష్టం చేస్తుంది. క్లిష్ట పరిస్థితుల్లో వేగంగా బలగాల మోహరింపునకు, అవసరమైన చర్యలు తీసుకునేందుకు అవకాశం లభిస్తుంది అని డీజీ రాజీవ్ చౌధరి చెప్పారు.

మరోవైపు, జమ్మూ పర్యటనలో భాగంగా రాజ్‌నాథ్ సింగ్... తూర్పు లద్దాఖ్‌లోని న్యోమాలో ఎయిర్‌ఫీల్డ్‌కు వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. రూ.218 కోట్లతో బీఆర్‌వో ఈ పనులు చేపట్టనుంది. సముద్ర మట్టానికి 18,400 అడుగుల ఎత్తులో ఉన్న న్యోమా... చైనాతో వాస్తవాధీన రేఖకు 46 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇదిలా ఉండగా, రక్షణశాఖకు చెందిన 'బీఆర్‌వో'... దేశ సరిహద్దు ప్రాంతాల్లో రహదారి నెట్‌వర్క్‌లను అభివృద్ధి చేయడంతోపాటు వాటి నిర్వహణ బాధ్యతలు చూస్తుంది.

# ఇండోనేషియాలో ప్రధాని మోదీకి ఘనస్వాగతం

## ప్రవాస భారతీయులతో ముచ్చటించిన మోదీ - ఆసియా శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్న భారత ప్రధాని





ఆసియాన్-భారత్, 18వ తూర్పు ఆసియా శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొనేందుకు గురువారం ఇండోనేషియా వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి ప్రవాస భారతీయులు ఘన స్వాగతం పలికారు. జకార్తా నగరంలోని రిట్జ్ కార్లటన్ హోటల్ వద్ద ప్రవాస భారతీయులు మోదీ, మోదీ, వందేమాతరం అంటూ నినాదాలు చేశారు. ఆసియాన్-భారత్, 18వ తూర్పు ఆసియా శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొనేందుకు గురువారం ఇండోనేషియా వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి ప్రవాస భారతీయులు ఘన స్వాగతం పలికారు. జకార్తా నగరంలోని రిట్జ్ కార్లటన్ హోటల్ వద్ద ప్రవాస భారతీయులు మోదీ, మోదీ, వందేమాతరం అంటూ నినాదాలు చేశారు. మువ్వెన్నెల జెండాలు చేతపట్టుకొని మోదీకి బ్రహ్మరథం పట్టారు. హర్ హర్ మోదీ హర్ ఘర్ మోదీ అంటూ నినదించారు. చిన్నారులు, మహిళలు సైతం పెద్ద సంఖ్యలో వచ్చి ప్రధానికి స్వాగతం పలికారు. మోదీ పిల్లలను అప్యాయంగా పలకరించారు. ప్రవాసభారతీయులతో ప్రధాని సెల్ఫీలు దిగారు. మహిళలు కూడా మోదీకి కరచాలనం చేశారు. జకార్తా అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగిన మోదీకి ఇండోనేషియా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుస్టీ ఆయు బింటాంగ్ ధర్మావతి స్వాగతం పలికారు. ఇండోనేషియా సంప్రదాయ నృత్యంతో మహిళలు మోదీకి ఘనస్వాగతం పలికారు. ఆసియాన్-భారత్ ,తూర్పు ఆసియా శిఖరాగ్ర సమావేశాల్లో ప్రధాని నరేంద్ర మోదీ వివిధ దేశాలతో భారతదేశ భాగస్వామ్యం, భవిష్యత్తు రూపురేఖలపై చర్చించారు. "జకార్తాలో అడుగు పెట్టాను, వివిధ దేశాల అధినేతలతో కలిసి మాట్లాడేందుకు ఎదురుచూస్తున్నాను" అని ప్రధాని మోదీ ఎక్స్ లో ట్వీట్ చేశారు. "ప్రధానమంత్రి మోదీ జకార్తా చేరుకున్నారు. ముఖ్యమైన ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపై ఆసియా నాయకులతో పరస్పర చర్చ జరిగే అవకాశం ఉంది" అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి అరిందమ్ బాగ్చి ఎక్స్ లో పోస్ట్ చేసారు. ప్రధాని మోదీ ఆసియాన్-ఇండియా సమ్మిట్‌లో పాల్గొంటారు. తూర్పు ఆసియా సదస్సుకు హాజరవుతారు. సమావేశాలు ముగిసిన వెంటనే మోదీ సెప్టెంబర్ 9, 10 తేదీల్లో భారతదేశం జీ20 సమ్మిట్‌కు ఆతిథ్యం ఇస్తున్న ఢిల్లీకి తిరిగి వస్తారు.

## ఉక్రెయిన్‌పై రష్యా దాడి

### 17 మంది మృతి

తూర్పు ఉక్రెయిన్‌పై కోస్టియాంటినివ్కా నగర మార్కెట్‌పై రష్యా బాలిస్టిక్ క్షిపణులతో దాడులకు పాల్పడింది. ఈ ఘటన 17 మంది మరణించారు. మరో 32 మంది తీవ్రంగా గాయపడ్డారు. అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ బుధవారం కీవ్ నగరాన్ని సందర్శించారు. ఆ సమయంలోనే రష్యా ఈ దాడులకు పాల్పడింది. కాగా, ఈ దాడిని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఖండించారు. పౌర ప్రాంతాలపై ఉద్దేశపూర్వకంగానే రష్యా దాడి చేసి ప్రాణనష్టం కలిగించిందని ఆరోపించారు.

మరోవైపు రష్యా దాడిలో అతలాకుతలమవుతున్న ఉక్రెయిన్‌కు అమెరికా బాసటగా నిలుస్తోంది. ఇప్పటికే యుద్ధానికి అవసరమైన ఆయుధాలను సరఫరా చేసింది. తాజాగా 120ఎంఎం యురేనియం ట్యాంక్ రౌండ్లను సరఫరా చేసేందుకు అంగీకరించింది. వీటిని ఎం1 అబ్రామ్స్ ట్యాంకుల్లో వాడనున్నారు. అయితే ఈ ఏడాది చివరకు వరకు ఈ ఆయుధాలను ఉక్రెయిన్‌కు చేరవేయనున్నారు. ఆంటోనీ బ్లింకెన్ ఉక్రెయిన్‌లో పర్యటన సందర్భంగా ఈ ఒప్పందం కుదిరింది.

## పాకిస్థాన్ ఆర్మీపై ఉగ్రవాదులు దాడి

పాకిస్థాన్‌లోని చిత్రాల్ ప్రాంతంలో తాలిబన్ ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దుకు సమీపంలోని రెండు చెక్‌పోస్టులపై ఉగ్రవాదుల దాడిలో 16 మంది మరణించారు. రెండు ఆర్మీ పోస్టులపై ఇవాళ ఉదయం 4 గంటలకు పాకిస్థాన్ ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారని పాక్ సైన్యం తెలిపింది. ఆఫ్ఘాన్ తాలిబన్ మద్దతుగల ఇస్లామిస్ట్ ఫైటర్లతో జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు సైనికులను ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిలో 12 మంది ఉగ్రవాదులు మరణించారని పాక్ సైన్యం తెలిపింది. మరో 40 మంది గాయపడ్డారని తెలిసింది.

## కరోనా ట్రీట్‌మెంట్‌తో నీలిరంగులోకి మారిన చిన్నారి కళ్లు



కోవిడ్ చికిత్స పొందిన ఓ పసిపాప కళ్లు నీలం రంగులోకి మారిపోయిన ఘటన థాయ్ లాండ్‌లో చోటుచేసుకుంది. మెడికల్ జర్నల్ ఫ్రాంటియర్స్ ఇన్ పీడియాట్రిక్స్ ప్రకారం..థాయ్ లాండ్ కు చెందిన ఆరు నెలల పసిబిడ్డ కు జ్వరం వచ్చింది. జ్వరంతోపాటు దగ్గుకూడా వచ్చేది. దీంతో తల్లిదండ్రులు డాక్టర్ వద్దకు తీసుకెళ్లగా చిన్నారికి కొవిడ్ టెస్ట్ చేశారు. రిపోర్ట్స్ లో పాజిటివ్ గా నిర్ధారణ అయింది. దీంతో చిన్నారికి మూడు రోజుల పాటు ఫెవిపిరావిర్‌తో చికిత్స అందించారు. చిన్నారి అరోగ్యం మెరుగుపడింది. దీంతో తల్లిదండ్రులు సంతోషపడ్డారు. కానీ అ తరువాత కొన్ని గంటలకే చిన్నారి కళ్ల రంగులో మార్పు కనిపించింది. 18 గంటల వ్యవధిలో చిన్నారి కళ్లు ముదురు గోధుమ రంగు నుంచి నీలి రంగులోకి మారాయి. దీంతో ఆ చిన్నారి తల్లిదండ్రులు ఆందోళనతో మళ్లీ డాక్టర్ల వద్దకు తీసుకెళ్లారు. చిన్నారిని పరీక్షించిన డాక్టరు ఫెవిపిరావిర్ మెడిసిన్ వాడటం వెంటనే ఆపేయాలని సూచించారు. ఆ తర్వాత ఐదు రోజులకు పసికందు కళ్లు సాధారణ స్థితికి చేరుకున్నాయి. అ మెడిసిన్ వాడకం నిలిపివేసిన ఐదో రోజుకు కళ్లు మళ్లీ సాధారణ స్థితికి వచ్చాయని తెలిపారు. కాగా, చిన్నారులకు కొవిడ్ ట్రీట్‌మెంట్‌గా ఫెవిపిరావిర్‌ను థాయ్‌ల్యాండ్ ప్రభుత్వం 2022లో అనుమతించింది. ఓ మోస్తరు వ్యాధి లక్షణాలు ఉన్న వారికి ఈ మందు వాడాలని సూచించింది.

## భారత్ పేరు మార్పుపై చైనా రియాక్షన్..



బీజింగ్: ఇండియాను భారత్‌గా మార్చాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. చైనా మరోసారి తన వక్రబుద్ధి బయటపెట్టింది. దీనిపై దేశంలో తీవ్ర చర్చ జరుగుతుండగా.. అటు చైనా ఈ అంశంపై తన అక్కసును వెళ్లగక్కింది. అంతర్జాతీయ ప్రభావాన్ని పెంచుకునేందుకు జీ20 వేదికను అవకాశంగా మార్చుకోవాలని భారత్ కోరుకుంటోందని పేర్కొంటూ చైనా తన అక్కసు వెళ్లగక్కింది. పేరు కంటే ఇతర ముఖ్య విషయాలపై దృష్టి సారించాలని చైనా ప్రభుత్వ అధికారిక పత్రిక 'గ్లోబల్ టైమ్స్' తాజా కథనంలో వెల్లడించింది. స్వాతంత్ర్యానికి ముందు నుంచి ఉన్న భారత ఆర్థిక వ్యవస్థను భారత్ సంస్కరణల మార్గంలో నడిపించగలదా అన్నదే ముఖ్య విషయని చైనా వ్యాఖ్యానించింది. 'జీ20 సదస్సులో ప్రపంచానికి ఢిల్లీ ఏం చెప్పాలనుకుంటోంది..? కేవలం వలసవాదంగా భావిస్తున్న పేరును తొలగించే ప్రయత్నంగా కనిపిస్తోంది' అని గ్లోబల్ టైమ్స్ తన కథనంలో పేర్కొంది.

## 2030 నాటికి వాణిజ్యాన్ని రెట్టింపు చేసే మార్గంలో భారత్, బ్రిటన్



2030 నాటికి వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలనే భాగస్వామ్య ఆశయానికి భారతదేశం మరియు బ్రిటన్‌లను దృఢంగా మార్గంలో ఉంచడానికి ఒక ఆధునిక, ముందుచూపుతో కూడిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం సాధ్యమవుతుందని బ్రిటీష్ ప్రధాన మంత్రి రిషి సునక్ ఈరోజు అన్నారు. ఒక వార్తా సంస్థకు ప్రత్యేక ఇంటర్వ్యూలో, మొదటి భారతీయుడు- మూలం బ్రిటీష్ ప్రధాన మంత్రి మాట్లాడుతూ, వాణిజ్య ఒప్పందం భారతదేశ ఎగుమతిదారులకు బ్రిటీష్ మార్కెట్‌లోకి ప్రవేశించడంలో సహాయపడుతుందని, ఇందులో భారతదేశంలోని 48 మిలియన్ల చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు ఉన్నాయి. బ్రిటన్‌లో ఖలిస్థానీ అనుకూల అంశాల కార్యకలాపాలపై భారతదేశం యొక్క ఆందోళనలను నివృత్తి చేస్తూ, బ్రిటీష్ ప్రధాన మంత్రి రిషి సునక్ బుధవారం ఏ విధమైన తీవ్రవాదం ఆమోదయోగ్యం కాదని నొక్కి చెప్పారు. చట్టబద్ధంగా నిరసన తెలిపే హక్కు హింసాత్మక లేదా బెదిరింపు ప్రవర్తనకు విస్తరించదని ఆయన అన్నారు. మిస్టర్. సునక్ మాట్లాడుతూ, హింసాత్మక, విభజన భావజాలాలు ఏమైనా ఉన్నా వాటిని భంగపరచడం మరియు ఎదుర్కోవడం ప్రభుత్వ బాధ్యతను చాలా తీవ్రంగా పరిగణిస్తానని చెప్పారు. ఖలిస్థాన్ అనుకూల తీవ్రవాదం నుండి వచ్చే ముప్పును పరిష్కరించడానికి బ్రిటన్ భారత ప్రభుత్వంలోని దాని భాగస్వాములతో కలిసి పనిచేస్తోందని ఆయన అన్నారు.

## స్లిమ్ మూన్ ల్యాండర్‌ను ప్రారంభించిన జపాన్



2023 సెప్టెంబర్ 7న జపాన్ చంద్రుని ల్యాండర్‌ను ప్రారంభించింది, గత నెలలో ఇదే విధమైన మిషన్‌లో భారతదేశం విజయవంతం కావడంతో చంద్రుని ఉపరితలంపై సాఫ్ట్ ల్యాండింగ్ సాధించిన ఐదవ దేశంగా అవతరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. స్మార్ట్ ల్యాండర్ ఫర్ ఇన్వెస్టిగేటింగ్ మూన్ (స్లిమ్)ని H-IIA రాకెట్‌లో అంతరిక్షంలోకి పంపారు. వాస్తవానికి ఈ ప్రయోగం ఆగస్టు 26న జరగాల్సిందని, ప్రతికూల వాతావరణం కారణంగా వాయిదా పడింది. స్లిమ్ చంద్రునికి చాలా దూరం వెళుతోంది, నాలుగు నుండి ఐదు నెలల్లో ల్యాండింగ్ చేయడానికి షెడ్యూల్ చేయబడింది. జపాన్ ఏరోస్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీ ప్రకారం, స్లిమ్ మూడు నుండి నాలుగు నెలల వ్యవధిలో వరుస కక్ష్య విన్యాసాల ద్వారా చంద్రునిపైకి వెళ్లే ముందు భూమి యొక్క కక్ష్యలో మొదటి నెలను గడుపుతుంది. స్లిమ్ వచ్చే ఏడాది జనవరి, ఫిబ్రవరి మధ్య కొంత సమయం వరకు అవరోహణ చేయడానికి ముందు చంద్రుని చుట్టూ తిరుగుతూ ల్యాండింగ్‌కు సిద్ధమవుతుంది. స్లిమ్ అనేది మిత్సుబిషి ఎలక్ట్రిక్ అభివృద్ధి చేసిన తేలికపాటి మరియు చిన్న అంతరిక్ష నౌక. మిషన్ యొక్క లక్ష్యాలలో ఒకటి ఖచ్చితమైన ల్యాండింగ్ సాంకేతికతను ప్రదర్శించడం. అంతరిక్ష నౌక లక్ష్య ప్రదేశానికి 100 మీటర్ల దూరంలో ల్యాండ్ అవుతుందని భావిస్తున్నారు. ల్యాండర్ ల్యాండింగ్ స్పాట్‌ను గుర్తించడానికి, ఉపరితలంపై అడ్డంకులను నివారించడానికి దృష్టి-ఆధారిత నావిగేషన్‌ను ఉపయోగిస్తుంది.

# దళితుల ప్రాణాలకు రక్షణ లేదు



## దళిత అధికారి అచ్చెన్నది హత్యే!

- కిడ్నాప్ చేసి అంతమొందించిన నిందితులు
- సీఎం సొంత జిల్లాలో దారుణం

### ఫిర్యాదిస్తే.. సస్పెన్షన్ అంటూ ఉత్తర్వులు

# తిరుమలలో గంజాయి దొరికితే రక్షణ లేదు



## కొండపైకి గంజాయి.. తితిదే ఉద్యోగి అరెస్టు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలకు గంజాయిని తరలిస్తున్న తితిదే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని తిరుమల ఎస్‌ఈబీ పోలీస్ స్టేషన్ అధికారులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. తిరుపతికి చెందిన గంగాద్రి తిరుమలలోని వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లోని లగేజీ కౌంటర్‌లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పని చేస్తున్నాడు. ఉదయం తిరుపతిలోని అలిపిరి సప్తగిరి

# కానీ, బెట్టింగ్ ఎమ్మెల్యే కటౌట్‌కి మాత్రం పోలీస్ రక్షణ

